ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, అక్టోబర్ 5, 2025 | సంపుటి - 22 | సంచిక 15 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఆత్మనిర్భర భారత్‌కు ఐటిఐలు కీలకం

- శ్రమేవ జయతే.. శ్రమేవ పూజ్యతే.. సాకారం
- కౌశల్ దీక్షాంత్ సమరోప్‌లో ప్రధాని మోడీ
- బీహార్‌లో ప్రారంభించిన సిఎం నితీశ్ కుమార్




న్యూఢిల్లీ,అక్టోబర్4(నినాదం):

ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ లు (ఐటీఐ) ఆత్మనిర్భర్ భారత్‌కు కీలకమైన వర్క్‌షాప్‌లు అని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఐటీఐలు పారి శ్రామిక విద్యా సంస్థలు మాత్రమే కాదు, ఆత్మనిర్భర్ భారత్‌కు వర్క్‌షా ప్‌లు అని ఆయన చెప్పారు. యువత సాధికారతకు మెగా ప్రోగ్రామ్‌గా ఈ ఈవెంట్‌ను ప్రధాని వర్ణించారు. 'శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' అని ఉటంకిస్తూ, స్కిల్డ్ వ్యక్తులను గౌరవించాలని ప్రధాని సూచించారు. ఈ సందర్భంగా రూ. 62,000 కోట్లకు పైగా విలువైన యువత` కేంద్రీకృత కార్యక్రమాలను ప్రధాని శనివారం ఢిల్లీలో ప్రారంభించారు.

▸▸తరువాయి 2లో..



## అమెరికాలో దుండగుడి కాల్పులు

- హైదరాబాద్ విద్యార్థి చంద్రశేఖర్ మృతి
- సిఎం రేవంత్ దిగ్భ్రాంతి.. హరీష్ రావు పరామర్శ

2

హైదరాబాద్, నినాదం:

అమెరికాలో దారుణం చోటుచేసుకుంది. టెక్సాస్ రాష్ట్రం డల్లాస్‌లో జరిగిన కాల్పుల్లో తెలుగు వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. గురువారం రాత్రి ఈ సంఘటన చోటుచేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. హైదరాబాద్, మీర్‌పేట్ టీచర్స్ కాలనీకి చెందిన 35 ఏళ్ల పోలె చంద్రశేఖర్ కొన్నేళ్ల క్రితం అమెరికా వెళ్లాడు. డల్లాస్‌లోని ఓ గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం రాత్రి అతడు డ్యూటీలో ఉండగా ఊహించని దారుణం జరిగింది.

## నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు

- వారు ఆయుధాలు వదిలి లొంగిపోవాల్సిందే
- ప్రభుత్వ పునరావాస ప్యాకేజీ అందుకుంటే మంచిది
- అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకోం
- జగదల్‌పూర్ పర్యటనలో కేంద్రహోంమంత్రి అమిత్ షా
- వచ్చే మార్చి నాటికి రెడ్ టెర్రర్‌కు ముగింపు పలుకుతాం

నక్సల్స్‌తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి స్పష్టం చేశారు. వారంతా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ లోని జగదల్పూర్‌లో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపో వాలని, కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపు చ్చుకోవాలని సూచించారు.



## ఆరునెలల్లో టిమ్స్ ఆస్పత్రులు పూర్తి చేయాలి

- ఆరోగ్యశ్రీ బకాయిలు వెంటనే చెల్లించాలి
- లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హరీస్ రావు హెచ్చరిక
- పార్టీ నేతలతో కలిసి కొత్తపేట టిమ్స్ నిర్మాణాల పరిశీలన

2

బిఆర్ఎస్ హయాంలో గతంలో టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాన్ని కేసీఆర్ తలపెట్టారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. నిర్మాణ పనులను రేవంత్‌రెడ్డి సర్కార్ నత్తన డకన చేస్తోందని విమర్శించారు. కొత్తపేటలో టిమ్స్ భవనాలను పార్టీ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సుధీర్‌రెడ్డి, వివేకానంద, కాలేరు వెంకటేశ్‌తో కలిసి పరిశీలించారు. పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.



## రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు టెండర్ ప్రక్రియ

- రైతులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగదు
- భూసేకరణలో నాటి బిఆర్ఎస్ నిర్లక్ష్యంలో ఆలస్యం
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

నల్లగొండ,అక్టోబర్4(నినాదం):

రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం టెండర్ ప్రక్రియ ప్రారంభం కానుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్ లోపు టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించేలా చేస్తామని చెప్పారు. శనివారం మంత్రి చిట్యాల లో మీడియాతో మాట్లాడుతూ.. 2017` 18 లో ప్రధాని మోదీ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డుకు అంగీకరిస్తే..బిఆర్ఎస్ ప్రభుత్వం భూసేకరణ చేయకుండా నిర్లక్ష్యం వహించిందని మంత్రి కోమటి రెడ్డి నాటి కేసీఆర్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. తాను ఎంపీగా ఉన్నపుడు రైతులకు అన్యాయం జరగకుండా ధర్నాలో పాల్గొని,ప్రజా ప్రభుత్వం వచ్చి మంత్రి అయిన తర్వాత మార్కెట్ రేట్ ఇప్పించి రైతులను ఒప్పించానని అన్నారు. తాను మంత్రిగా అయిన కొత్తలో 6శాతం భూసేకరణ మాత్రమే అయితే

▸▸తరువాయి 2లో..





## మరోమారు హైడ్రా దూకుడు

### కొండాపూర్‌లో 36 ఎకరాల్లో ఆక్రమణల కూల్చివేత

### హైకోర్టు తీర్పుతో తాత్కాలిక షెడ్లను కూల్చిన హైడ్రా


### దాదాపు 3600 కోట్ల విలువైన భూమిగా వెల్లడి

*భాగ్యనగరంలో హైడ్రా అధికారుల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. వరుసగా అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. శనివారం కొండాపూర్‌లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. కొండాపూర్‌లోని బిక్షపతి నగర్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసారు. ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నారు హైడ్రా సిబ్బంది. భారీ పోలీస్ బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. రెండు కిలోమీటర్ల దూరంలోనే మీడియాను, స్థానికులను పోలీసులు అడ్డుకుంటున్నారు. కోర్టు ఆదేశాలతో హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో హైడ్రా భారీగా కూల్చివేతలు చేపట్టింది.*

హైదరాబాద్,అక్టోబర్4(నినాదం):

ఆర్టీఏ కార్యాలయం పక్కన భిక్షపతి నగర్‌లో ఉన్న 36 ఎకరాల ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా సిబ్బంది తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు ఎవరినీ అనుమతించలేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే బారికేడ్లను ఏర్పాటు చేసి స్థానికులను అడ్డుకున్నారు. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారు. ఈ విషయమై హైకోర్టు తీర్పు మేరకు హైడ్రా ఆక్రమణల తొలగింపును చేపట్టింది. తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. చుట్టూ కంచె వేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది. సర్వే నంబర్ 59లోని ఈ భూముల విలువ రూ.3,600 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు.

▸▸తరువాయి 2లో..








## స్థానిక ఎన్నికలపై బిజెపి దృష్టి

- జూబ్లీహిల్స్ అభ్యర్థి కోసం త్రీమెన్ కమిటీ

2

హైదరాబాద్, నినాదం:

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైంది. ఎన్నికలకు ముహూర్తం దగ్గర పడుతుండటంతో అన్ని పార్టీలు తమతమ కార్యాచరణను రూపొందించుకుంటున్నాయి. ఈ నేపథ్యం లో స్థానిక ఎన్నికలపై బీజేపీ ఫోకస్ పెట్టింది. ఈనెల 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుండగా.. అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలు పెట్టింది. ఈనెల 5లోగా ప్రతీ స్థానానికి ముగ్గు రు పేర్లను ఇవ్వాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు.. పార్టీ నాయకులను ఆదేశించారు.

## సాగర్‌కు భారీగా వరద.. 26గేట్లు ఎత్తివేత

నల్లగొండ,అక్టోబర్4(నినాదం):



నాగార్జునసాగర్ జలాశయానికి వర ద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువ నుంచి భారీగా వరదనీరు చేరు తోంది. దీంతో అధికారులు 26 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుద ల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయానికి 2.70 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చి చేరుతుండగా.. ఔట్ ఫ్లో కూడా అంతే మొత్తంలో విడుదల చేస్తున్నారు. సాగర్ కుడి కాల్వకు 10,040 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 8,193 క్యూసెక్కులు, పవర్ హౌస్‌కు 33,291 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. స్పిల్ వే ద్వారా 2.16 లక్షల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు.. కాగా ప్రస్తుతం 587.30 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 305.68 టీఎంసీలుగా నమోదైంది. మరోవైపు జూరాల ప్రాజెక్టుకు 2,63,370 క్యూసెక్కుల వరద వస్తుండగా, 2,70,754 క్యూసెక్కుల నీటిని దిగువకు



## బిసి రిజర్వేషన్లపై సుప్రీంలో సవాల్

- స్థానిక ఎన్నికల్లో 50శాతం మించి రిజర్వేషన్లు
- సుప్రీంలో పిటిషన్ వేసిన వంగా గోపాల్ రెడ్డి

2

న్యూఢిల్లీ, నినాదం:

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వంగ గోపాల్‌రెడ్డి సెప్టెంబరు 29న సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈనెల 6న పిటిషన్‌పై విచారణ జరపనుంది. తెలంగాణలో స్థానిక ఎన్నికలకు ఇటీవల నగారా మోగింది.

## జంట జలాశయాలకు భారీగా వరదనీరు

- మరోమారు గేట్లు ఎత్తి మూసీలోకి నీటి విడుదల
- అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరిక

2

## నగరంలో మరోమారు వర్షం

### వచ్చేనాలుగు రోజులు రాష్ట్రంలో వర్షాలు

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

వివరాలు 2

## దగ్గు సిరప్‌ల దారుణం

### కేసన్స్ ఔషధాలపై నిషేధం

### దర్యాప్తునకు ఆదేశించిన రాజస్థాన్ ప్రభుత్వం

6



## ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా

- ఒక్కో డ్రైవర్ ఖాతాలో 15వేలు జమ
- గత ప్రభుత్వ హయాంలో ఆటోడ్రైవర్ల వెతలు చూశాం
- అందుకే ఆర్థికంగా ఆదుకోవాలని నిర్ణయించాం
- ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్న సిఎం బాబు
- గుంతలను పూడ్చడంతో ప్రమాదాలు నివారించాం : పవన్

5




## జపాన్ తొలి మహిళా ప్రధానిగా తకైచి

### ఆమె ఎన్నికల లాంఛనమే అంటున్న పరిశీలకులు

6

జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు. తాజా రాజకీయ పరిస్తితుల్లో ఆమె ఎన్నిక లాంఛనమే కానుంది. పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

## ట్రంప్ చర్యలతో అప్రమత్తంగా ఉండాల్సిందే

### ప్రత్యమ్నాయ రంగాలపై దృష్టి సారించాలి

### చైనాకు విమాన సర్వీసుల ప్రారంభం శుభసూచకం




న్యూఢిల్లీ, నినాదం:

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పుణ్యమా అని అనేక అనూహ్య ఘటనలు జరుగుతున్నాయి. ముఖ్యంగా భారత్ అనేక పాఠాలు నేర్చుకోవాల్సి ఉంది. ట్రంప్ ఏ రోజు ఎలాంటి ఆంక్షలు తెస్తారో తెలియకుండా ఉంది. మేకిన్ ఇండియా అంటున్న భారత్ ప్రధాని అందుకు తగ్గట్లుగా కార్యాచరణకు దిగాలి.




## ఆత్మనిర్భర భారత్‌కు ఐటిఐలు కీలకం

ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమరోలో ప్రధాని మాట్లాడారు. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ నైపుణ్యాల్ని పెంచేందుకు ప్రధాన మంత్రి సేతు పథకాన్ని రూ. 60,000 కోట్లతో ప్రవేశపెట్టారు. దేశంలో 2014 వరకు 10,000 ఐటీఐలు ఉండగా, గత దశాబ్దంలో 5,000 కొత్తగా ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేశారని, ఈ 11 సంవత్సరాల్లో 1.5 కోట్ల మంది యువకులకు స్థానిక భాషల్లో స్కిల్స్ శిక్షణ ఇచ్చారని ప్రధాని తెలిపారు. అటు, బిహార్‌లోనూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ యువత సాధికారతను ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్నారు. నిశ్చయ్ స్వయం సహాయతా భత్తా యోజనాను ఆధునీకరించి, ప్రతి ఏటా 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లకు రూ. 1,000 నెలవారీ స్కాలర్ షిప్, రెండు సంవత్సరాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో యువతకు ఫ్రీ స్కిల్ ట్రైనింగ్ అందిస్తున్నారు. అంతేకాదు, బిహార్ స్టూడెంట్ క్రెడిట్ కార్డ్ స్కీమ్‌ను రీడిజైన్ చేసి, యువతకు రూ. 4 లక్షల వరకు ఇంటరెస్ట్ ఫ్రీ లోన్‌లు ఇస్తున్నారు. ఇప్పటికే ఈ పథకం ద్వారా 3.92 లక్షల మంది విద్యార్థులు రూ. 7,880 కోట్ల లోన్‌లు పొందారు. గత రెండేళ్లలో బిహార్ ప్రభుత్వం 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యువత సామర్థ్యాన్ని మరింత పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పని చేస్తోందన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలన తో పోలిస్తే నితీశ్ ప్రభుత్వం బిహార్ విద్యా బడ్జెట్‌ను అనేక రెట్లు పెంచిందన్నారు. అందువల్లే నేడు బిహార్‌లోని మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 19 జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలను ఆమోదించిందని తెలిపారు. □ాష్ట్ర ప్రభుత్వం 'స్టూడెంట్ క్రెడిట్ కార్డ్' ద్వారా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి మద్దతిస్తోందన్నారు. దేశంలోనే బిహార్‌లో అత్యధిక యువ జనాభా ఉందని.. బిహార్ యువత సామర్థ్యం పెరిగినప్పుడు సహజంగానే దేశ బలం కూడా పెరుగుతుందని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నో ఏళ్లు యువత ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. దాంతో దేశంలో అభివృద్ధి కుంటుపడిరదని మోదీ మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం భారత్ మూడో ఆర్థికశక్తిగా రూపుదిద్దుకునేందుకు సిద్ధమవుతోందన్నారు. బిహార్‌లో విద్యార్థుల కోసం పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. దిల్లీ విజ్ఞాన్ భవన్‌లో పీఎం`సేతు పథకాన్ని ప్రారంభించారు. ఇది విద్యార్థుల విద్యా, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

## అమెరికాలో దుండగుడి కాల్పులు

ఓ వ్యక్తి అకస్మాత్తుగా చంద్రశేఖర్‌పై కాల్పులకు తెగబడ్డాడు. బుల్లెట్ గాయాల కారణంగా చంద్రశేఖర్ చనిపోయాడు. నల్లజాతీయుడు వచ్చి విచక్షణారహితంగా కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చంద్రశేఖర్ మృతితో ఎల్బీనగర్ పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్`లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటన తెలుసుకున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఎల్బీనగర్ పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్‌కు చెందిన పోలే చంద్రశేఖర్ 2023లో బీడీఎస్ పూర్తి చేసి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు.బీఎన్‌రెడ్డి నగర్‌లో ఉన్న బాధిత కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలిసి మాజీమంత్రి హరీశ్‌రావు పరామర్శించారు. ఉన్నత స్థానంలో ఉంటాడనుకున్న కుమారుడు ఇక లేడన్న విషయం తెలిసి తల్లిదండ్రులు పడుతున్న ఆవేదన చూసి గుండె తరుక్కుపోతోందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చంద్రశేఖర్ మృతిపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అతడి మరణం ఆవేదన కలిగించిందన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. చంద్రశేఖర్ భౌతికకాయాన్ని స్వస్థలానికి తీసుకొచ్చేందుకు అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు.

## స్థానిక ఎన్నికలపై బిజెపి దృష్టి

జడ్పీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత రాష్ట్ర కమిటీకే ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత జిల్లా పార్టీ కోర్ కమిటీలకు అప్పగించనున్నారు. అలాగే జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కూడా సమయం దగ్గర పడుతుండటంతో.. అభ్యర్థి ఎంపికపై బీజేపీ కసరత్తు చేస్తోంది. దీని కోసం ముగ్గురు సభ్యులతో కమిటీని బీజేపీ ఏర్పాటు చేసింది. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లో అభిప్రాయ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కమిటీకి ఆదేశాలు జారీ చేశారు. ఈ కమిటీలో మాజీ ఎమ్మెల్యే ధర్మరావు, మాజీ ఎంపీ రాములు, అడ్వకేట్ కోమల ఆంజనేయులుకు చోటు దక్కింది. ఈనెల 9వ తేదీన స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపై అన్ని పార్టీలు ఫోకస్ పెట్టాయి. మరోవైపు జిల్లాల్లో పార్టీ అభ్యర్థుల నుంచి వివరాలు సేకరిస్తోంది. గ్రామస్థాయి నుంచి గెలుపు గుర్రాలపై దృష్టి సారించింది.

## బిసి రిజర్వేషన్లపై సుప్రీంలో సవాల్



ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ ను రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెలిపింది. దీంతో ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలోని బీసీ రిజర్వేషన్ల అంశం రోజుకో మలుపు తీసుకుంటుంది. ఇప్పుడు తాజాగా రిజర్వేషన్ల అంశం సుప్రీకోర్టుకు చేరింది. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు అయ్యింది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టులో వేశారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారంటూ.. పిటిషన్‌లో చెప్పుకొచ్చారు. గతంలో సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్ మించరదంటూ ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా.. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉన్నాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో గోపాల్ రెడ్డి వేసిన పిటిషన్ సోమవారం విచారణకు రానుంది. జస్టిస్ విక్రమ్ నాథ్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగనున్నట్లు సమాచారం. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు గత ప్రభుత్వం తీసుకొచ్చిన రిజర్వేషన్లను ఎత్తివేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలిపింది. దీనికి అన్ని పార్టీల నేతలు అంగీకారం తెలిపారు. ఆ తర్వాత వీటిని గవర్నర్ ఆమోదం కోసం రాజ్ భవన్‌కు పంపారు. అయితే ఈ బిల్లుకు గవర్నర్ ఇంకా ఆమోదం తెలుపలేదు. రిజర్వేషన్ల బిల్లుపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని.. తమ వద్దనే పెండిరగ్‌లోనే ఉన్నాయని ఇటివల రాజ్ భవన్ వర్గాలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీసీ బిల్లుపై సుప్రీంకోర్టులో పిటిషన్ పడటం రాష్ట్ర ప్రభుత్వానికి షాక్ అని చెప్పవచ్చు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఏ తీర్పు ఇస్తోంది అనే దానిపై సర్వాత్ర ఉత్కంఠ నెలకొంది.

# నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు

**రాయ్‌పూర్,అక్టోబర్4(నినాదం):**

నక్సల్స్‌తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి స్పష్టం చేశారు. వారంతా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్పూర్‌లో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని, కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలని సూచించారు. బస్తర్ ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకైనా మావోయిస్టులు పాల్పడితే భద్రతా బలగాలు గట్టి జవాబిస్తాయని ఆయన హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 'రెడ్ టెర్రర్'కు ముగింపు పలికేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు. మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎటువంటి చర్చలు జరపదని..ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు. ఆ విధంగా లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామని..పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బస్తర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన హోంమంత్రి 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుందని పునరుద్ఘాటించారు. మావోయిస్టులు తమతో చర్చలు జరపాలనీ ప్రభుత్వాన్ని కోరుతున్నారని.. ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని ప్రశ్నించారు. బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తాయని మావోయిస్టులను హెచ్చరించారు. గ్రామాల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి కోసం రూ.4లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని..భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కొందరు వ్యక్తులు వాళ్లతో (నక్సల్స్) చర్చలు జరపాలంటూ మాట్లాడుతున్నారు. మళ్లీ చాలా స్పష్టంగా చెబుతున్నా. ఇటు ఛత్తీస్‌గఢ్‌లోనూ, అటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న మా రెండు ప్రభుత్వాలు బస్తర్‌తోపాటు నక్సల్ ప్రభావిత ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాం' అని అమిత్‌షా అన్నారు. తాము ఎంతో ఆకర్షణీయమైన లొంగుబాటు పాలసీని తెచ్చామని, నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని కోరారు. అలా కాకుండా బస్తర్ ప్రాంతంలో శాంతికి భగం కలిగిస్తే సాయుధ బలగాలు, సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర పోలీసులు తీవ్రంగా ప్రతిఘటిస్తాయని హెచ్చరించారు. బస్తర్ ప్రాంత అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అమిత్‌షా ప్రశంసించారు. గత పదేళ్లలో ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి రూ.4 లక్షల కోట్లకు పైగా కేంద్రం కేటాయించిందని, రాష్ట్రంలోని గిరిజనుల కోసం పలు పథకాలను బీజేపీ ప్రారంభించిందని చెప్పారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు 'స్వదేశీ'కి కట్టుబడితే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా నిలుస్తుందని, దీనిని ఎవరూ అడ్డుకోలేరని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఇటీవల జీఎస్‌టీ రేట్లు తగ్గించడం ద్వారా ఎంతో ఉపశమనం కలిగించారని,



స్వదేశీ సంస్కృతికి మనమంతా కట్టుబడితే దేశ ఆర్థిక వ్యవస్థ అత్యున్నత శిఖరాలకు చేరుకుంటుందని తెలిపారు.



## మరోమారు హైడ్రా దూకుడు

మరోవైపు 60 ఏళ్లుగా తమ అధీనంలో భూములున్నాయని రైతులు చెబుతున్నారు. హైదరాబాద్ నగరంలోని కొండపూర్ లో ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించడం ద్వారా . దాదాపు 3600 కోట్ల రూపాయల విలవ చేసే 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడిరది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయానికి సమీపంలోని సర్వే నంబర్ 59లో 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంత మంది కబ్జా చేశారని హైడ్రా తెలిపింది. దీనిపై గతంలో రైతులకు అనుకూలంగా రంగారెడ్డి జిల్లా సివిల్ కోర్టు తీర్పు ఇచ్చింది. రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పును హైకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాల్ చేసింది. దీంతో ఉన్నత న్యాయస్థానం సర్కార్ కి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆ 36 ఎకరాల భూమి ప్రభుత్వానిదే అని తేల్చి చెప్పింది. హైకోర్టు తీర్పు మేరకు శనివారం ఉదయం నుంచి కొండాపూర్ లోని బిక్షపతి నగర్ ప్రభుత్వ భూమిలో ఉన్న ఆక్రమణల తొలగింపును భారీ పోలీస్ బందోబస్తు మధ్య హైడ్రా సిబ్బంది చేపట్టింది. తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారని హైడ్రా అధికారులు తెలిపారు. అయితే, గతంలో రైతులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది రంగారెడ్డి కోర్టు. రంగారెడ్డి కోర్టు తీర్పును తెలంగాణ హైకోర్టులో సవాల్ చేసింది ప్రభుత్వం. ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది హైకోర్టు. 36 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని తేల్చింది హైకోర్టు. హై కోర్టు తీర్పు మేరకు శనివారం ఆక్రమణల తొలగింపును చేపట్టామని హైడ్రా అధికారులు చెప్పుకొచ్చారు. తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించామని హైడ్రా అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో గత కొన్నేళ్లుగా అక్రమ నిర్మాణాలు భారీ స్థాయిలో వెలిశాయి. కొంతమంది అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. యథేచ్ఛగా అక్రమార్కులు నిబంధనలని ఉల్లంఘిస్తున్నారు. అక్రమ నిర్మాణాలతో పలు ప్రాంతాలు వర్షాకాలంలో వరదలకు గురవుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యపై హైడ్రా అధికారులకు ఫిర్యాదులు వస్తోండటంతో చర్యలు చేపట్టారు.

# ఆరునెలల్లో టిమ్స్ ఆస్పత్రులు పూర్తి చేయాలి

**హైదరాబాద్,అక్టోబర్4(నినాదం):**



బిఆర్ఎస్ హయాంలో గతంలో టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాన్ని కేసీఆర్ తలపెట్టారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. నిర్మాణ పనులను రేవంత్‌రెడ్డి సర్కార్ నత్తనడకన చేస్తోందని విమర్శించారు. కొత్తపేటలో టిమ్స్ భవనాలను పార్టీ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సుధీర్‌రెడ్డి, వివేకానంద, కాలేరు వెంకటేశ్‌తో కలిసి పరిశీలించారు. పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఉండి ఉంటే.. ఇప్పటికే టిమ్స్ పూర్తయ్యేదని చెప్పారు. రాజకీయాలను పక్కనపెట్టి కంటి వెలుగు కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. రేవంత్‌రెడ్డి సర్కారులో ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు బకాయిలు పెట్టారని విమర్శించారు. కేసీఆర్ తీసుకొచ్చిన మంచి పనులు ఆపాలనే ఆలోచనలో సీఎం ఉన్నారని దుయ్యబట్టారు. ఆరు నెలల్లోపు టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాలు పూర్తి చేయాలని.. లేదంటే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ నగరానికి నలు దిక్కులా నిర్మాణంలో ఉన్న టిమ్స్ ఆస్పత్రి భవనాలను ఆరు నెలల్లోపు పూర్తి చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆరు నెలల్లోపు ఆస్పత్రులు పూర్తి చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మాణం మొదలుపెట్టిన కొత్తపేట టిమ్స్ ఆస్పత్రిని మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సుధీర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు పరిశీలించారు. నిర్మాణ పనుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఎందుకు రెండు సంవత్సరాల నుండి టిమ్స్ ఆసుపత్రి ప్రారంభం కాలేదు. ఆనాడు మేము భూసేకరణ చేసి, టెండర్లు పిలిచి, డిజైన్లు పూర్తి చేసి, 6 అంతస్తుల భవన నిర్మాణం పూర్తి చేసాము.. కానీ ఈ ప్రభుత్వం రెండేళ్లలో 5 ఎ`లోర్లు మాత్రమే వేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉండి ఉంటే ఈ ఆసుపత్రి గత ఏడాదే ప్రారంభమయ్యి ప్రజలకు సేవలు అందించేది. ఎక్కడ కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి పేరు వస్తుందో అని కావాలనే ఈ ఆసుపత్రి నిర్మాణాన్ని స్లో చేస్తున్నారు. ముందు చూపు లేని మంద బుద్ధి కలిగిన నాయకులు కాంగ్రెస్ నాయకులు అని హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్ హయాంలో మహేశ్వరం నియోజకవర్గంలో రూ.176 కోట్లతో మెడికల్ కాలేజీ, 500 పడకల ఆసుపత్రిని కట్టడానికి జీవో ఇచ్చాం. 27`09`2023 నాడు నేను, సబితక్క కలిసి వెళ్ళి ఆ మెడికల్ కాలేజీకి, 500 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన కూడా చేశాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మెడికల్ కాలేజీని, 500 పడకల ఆసుపత్రిని రద్దు చేసి ఎల్బీ నగర్ టిమ్స్‌లో విలీనం చేశారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవరంలో రూ.182 కోట్లతో ఇంకో మెడికల్ కాలేజీని కట్టాలని కేసీఆర్ జీవో ఇస్తే, ఈ ప్రభుత్వం అది రద్దు చేసి అల్వాల్ టిమ్స్‌లో కలిపారు. మేడ్చల్ జిల్లాలో ఒక్క మెడికల్ కాలేజీ లేకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసింది అని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీని రూ. 10 లక్షలకు పెంచాను అంటావు.. ఇవాళ ఆసుపత్రుల వాళ్ళు మేము ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయము బంద్ చేస్తాము అని చెప్తున్నారు. నీ పాలన ఎలా ఉంది అంటే.. కాలేజీలు బంద్ చేస్తామని ప్రైవేట్ కాలేజీలు, ఆసుపత్రులు బంద్ చేస్తామని ప్రైవేట్ ఆసుపత్రులు చెప్తున్నాయి. ఆరోగ్యశ్రీకి కేసీఆర్ ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు నిధులు ఇచ్చి మంచి వైద్యం అందించాము.. కానీ నువ్వు వచ్చి రూ.1400 కోట్లు ఆరోగ్యశ్రీ కింద బకాయి పెట్టావు. ఇప్పటికైనా ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేసి.. పేదలకు వైద్యం అందేలాగా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## నగరంలో మరోమారు వర్షం

### వచ్చేనాలుగు రోజులు రాష్ట్రంలో వర్షాలు
### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

హైదరాబాద్ :

హైదరాబాద్‌లో పలుప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వర్షం కురిసింది. తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడిరచింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. దక్షిణ ఇంటీరియర్ కర్నాటక నుంచి కొమోరిన్ ప్రాంతం వరకు తమిళనాడు అంతరభాగంగా సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. తమిళనాడు తీరం వెంబడి నైరుతి బంగాళాఖాతంలో సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని చెప్పింది. ఈ క్రమంలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపింది.ఆదివారం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురుస్తాయని అంచనా వేసింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, పెద్దపల్లి, ములుగు, భప్తప్రాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. బుధశారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు టెండర్ పక్రియ

రైతులను ఒప్పించి ఇప్పుడు 98శాతం పైగా పూర్తి చేసామని చెప్పారు.4లేన్ల ట్రిపుల్ ఆర్ 2035 నాటికి ట్రాఫిక్ రద్దీ పెరుగుతుందని, భవిష్యత్ అవసరాల దృష్ట్యా 6లేన్లుగా మార్చుకున్నామని తెలిపారు.రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదనీ,రైతులు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అలైన్మెంట్ విషయంలో పెద్ద వాళ్ళకు ఒక న్యాయం,పేద వాళ్లకు ఒక న్యాయం ఉండదని అందులో ఎలాంటి అనుమానం అవసరం లేదని తేల్చి చెప్పారు. నల్లగొండ బిడ్డగా..ఈ గడ్డకు అన్యాయం జరిగితే ఊరుకోనని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పునరుద్ఘాటించారు. సంగారెడ్డి నుండి నర్సాపూర్,తూప్రాన్, గజ్వేల్,జగదేవపూర్ వయా భువనగిరి,చౌటుప్పల్ వరకు 161.518కిలో మీటర్ల నార్త్ పార్ట్ ఉండనుందని అన్నారు. భూసేకరణ కోసం 6వేల కోట్లు ఖర్చు అవుతున్నాయని కేంద్రం,రాష్ట్రం చెరిసగం వాటా ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా 3వేల కోట్లు హడ్కో రుణం తెచ్చామని అన్నారు. ఇప్పటికే పలు మార్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశామని,ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తాను కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమావేశం అయ్యామని పనులు వేగం చేసేలా మాట్లాడామని చెప్పారు. ఉత్తర భాగం అలైన్మెంట్ లో ఎలాంటి మార్పు ఉండదని,జనవరిలో పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. అందుకు కేంద్రం సహకరించాలని కోరారు. దక్షిణ భాగం విషయంలో రైతుల అనవసర ఆందోళన చెందొద్దని మంత్రి భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆర్ అండ్ బి మినిస్టర్ అయిన తాను రైతుల అంగీకారం తోనే ముందుకు పోతామని తేల్చిచెప్పారు. నేను రైతు బిడ్డను..రైతుకు అన్యాయం జరిగితే ఊరుకుంటానా అంటూ త్వరలోనే ముఖ్యమంత్రితో మాట్లాడి మంత్రుల కమిటీ వేస్తామని తనను కలిసిన రైతులకు హామీ ఇచ్చారు. అయితే ఇటీవల పత్రికల్లో,సోషల్ మీడియాలో రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో అసత్య ప్రచారం చేస్తున్నారని రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ, నిర్మాణం కోసం 45వేల కోట్ల వరకు ఖర్చు అవుతుంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కట్టిన,ఇప్పుడు లక్షన్నర కోట్ల విలువ గల క్షఖీఖీ ను 7వేల కోట్లకు అమ్ముకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నదని,చరిత్రలో రోడ్లను అమ్ముకున్న పాపం బిఆర్ఎస్ ది మాత్రమేనని దుయ్యబట్టారు. రోడ్లు అమ్ముకున్న వాళ్లే..అబద్ధపు ప్రచారాలతో రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారనీ, వాళ్ల ట్రాప్ లో పడొద్దని రైతులను కోరారు. వాళ్ళు ఒక్క ఇల్లు కట్టలే,రేషన్ కార్డు ఇయ్యలే,సన్న బియ్యం ఇయ్యలే,ఇంటికి ఉచిత కరెంట్ ఇయ్యలే కానీ లక్షల కోట్లు అప్పులు మాత్రం చేసారని ఎద్దేవా చేశారు. నితిన్ గడ్కరీ వ్యక్తిగతంగా తనను ఇష్టపడే వ్యక్తని తన పేరు చెప్పి గౌరెల్లి భద్రాచలం హైవే,ఎల్బీనగర్, మల్కాపురం రోడ్డు జీవో ఇచ్చారని గుర్తు చేశారు. హైదరాబాద్`విజయవాడ హైవే 8లేన్ల నిర్మాణ పనులు వచ్చే ఫిబ్రవరిలో ప్రారంభం అవుతాయని మరోమారు స్పష్టం చేశారు.

## చెల్లని బిసి జివోతో కాంగ్రెస్ ఎన్నికల ప్రకటన

**<u>ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు</u>**

**<u>మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపణ</u>**

జనగామ : చట్టపరంగా చెల్లని జీఓ తెచ్చి స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయాలని చూస్తోందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలంలోని హరిపిరాల, వెలికట్టే గ్రామాల్లో శనివారం నిర్వహించిన ఎంపీటీసీ క్లస్టర్ సమావేశాలకు ఎర్రబెల్లి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే కాంగ్రెస్ బాకీ కార్డులను విడుదల చేసి, ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వానికి నిజంగా ధైర్యం ఉంటే ఎన్నికల పక్రియను వేగవంతం చేయాలని సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డి తన శిష్యుడేనని, కానీ బ్రోకర్ రాజకీయాలు ఆడుతున్నట్లు దుయ్యబట్టారు. మూడుసార్లు గెలవకపోయినా బ్రోకర్ పనులు చేస్తూ ముఖ్యమంత్రి అయ్యాడన్నారు.రెండు సంవత్సరాల క్రితం జరగాల్సిన స్థానిక సంస్థల ఎన్నికలను తరచూ వాయిదా వేస్తూ గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసినట్లు తెలిపారు. హైకోర్టు గడువు ఒత్తిడిలోనే ప్రభుత్వం బీసీలపై మొసలి కన్నీరు కారుస్తూ రాజ్యాంగబద్ధం కానీ జీఓను తెచ్చిందన్నారు. బీసీ సంఘాలు, రాజ్యాంగ నిపుణులు కూడా ఈ జీఓ చెల్లదని చెబుతున్నా, ప్రభుత్వం నోరు మెదపకపోవడం వెనుక దాగివున్న మతలబు ఏంటని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ప్రకటన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తప్పా మరే ఒక్క మంత్రి, ఎమ్మెల్యే ఎన్నికలపై మాట్లాడకపోవడం కాంగ్రెస్ లోపాలను బయట పెడుతోందన్నారు. ఎన్ని సర్వేలు చేయించినా తీవ్ర ప్రజా వ్యతిరేకత కాంగ్రెస్‌పై ఉందని తెలుసుకున్న రేవంత్ రెడ్డి ఇప్పుడు మోసపూరిత పద్ధతులు అవలంబిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత 22 నెలల్లో ప్రజలకు ఎంత బాకీ పడిరదో స్పష్టంగా చూపించేందుకు బీఆర్ఎస్ పార్టీ రూపొందించిన 'కాంగ్రెస్ బాకీ కార్డులను' ఇంటింటికి పంపిణీ చేయాలని పార్టీ శ్రేణులను సూచించారు. ప్రజల అవగాహన పెరిగింది, పాలకుర్తి నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## జంట జలాశయాలకు భారీగా వరదనీరు

హైదరాబాద్ : ఎగువనుంచి వరద రావడంతో జంటజలాశయాలకు మరోమారు భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో జలమండలి అధికారులు జంట జలాశయాల నుంచి భారీ మొత్తంలో నీటిని విడుదల చేస్తున్నారు. ఇటీవల వర్షాల కారణంగా వాతావరణ శాఖ మరోసారి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. దీంతో అప్రమత్తమైన జలమండలి అధికారులు జంట జలాశయాలను పరిశీలించి, అవసరమైతే ముందస్తుగా నీటిని విడుదల చేయమని ఆదేశాలు స్వీకరించారు. ఎగువ నుండి ఉస్మాన్ సాగర్‌కు 300 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నప్పటికీ, 3 గేట్లను తెరిచి 2028 క్యూసెక్కుల నీటిని మూసిలోకి వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. హిమాయత్ నగర్ ప్రాంతానికి 400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 2 గేట్లను మూడు ఫీట్లు తెరిచి 2000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జంట జలాశయాల నుంచి కలిపి 5000 క్యూసెక్కుల నీటిని జాగ్రత్తగా విడుదల చేయాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి నిర్ణయించారు. అధికారులు ఎప్పటికప్పుడు వరద పరిస్థితులను అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. వర్షాల కారణంగా జలాశయాల్లో నీటి స్థాయి పెరుగుతున్న సమయంలో, ముందస్తు జాగ్రత్తల ద్వారా వరదల దెబ్బలు తగ్గించవచ్చని జలమండలి అధికారులు చెబుతున్నారు. పలు ప్రాంతాల ప్రజల భద్రత కోసం నిరంతరం గేట్ల నియంత్రణ, నీటి విడుదలలను సమీకరించడం జరుగుతుంది.



### పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్

# వెంటనే విడుదల చేయాలి

**స్కాలర్‌షిప్ ప్రభుత్వ బిక్ష కాదు విద్యార్థుల హక్కు: యూఎస్ఎఫ్ఐ**




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 4 (నినాదం) :** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 8,700 కోట్లస్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా యుఎస్ ఎఫ్ ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎం చంద్రకాంత్ షాపూర్ నగర్ లో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ స్కాలర్‌షిప్స్ అనేది ప్రభుత్వ భిక్ష కాదు, విద్యార్థుల హక్కు అని అన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ. 8,700 కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తుండగా విద్యార్థులకు మొండిచేయి చూపించిందన్నారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో చాలా ప్రైవేటు కళాశాలలు మూసివేస్తున్న పరిస్థితి నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయకపోవడంతో పేద మధ్యతరగతి విద్యార్థులు నష్టపోతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పరోక్షంగా కార్పొరేట్ వ్యవస్థకు కొమ్ముకాస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం మొండి వైఖరి వీడి బకాయిలను వెంటనే విడుదల చేయాలని సూచించారు. విద్యారంగం పట్ల ప్రభుత్వం మరింత కేంద్రీకరణ పెట్టాలని అన్నారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులు లక్షల రూపాయల పెంచుతున్నారని వాటిని ప్రభుత్వం నియంత్రించేందుకు చట్టం చేయాలని యుఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. పెండింగ్స్ స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయని పక్షంలో విద్యార్థుల అందరిని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కూకట్పల్లి జూనియర్, డిగ్రీ కళాశాలలకు సొంత భవనాలు నిర్మించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని ప్రకటన ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఖుషి, గణేష్, సాయి స్వప్న తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గూడూరు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మహేశ్వరం, అక్టోబర్ 4 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం డిసిసి అధికార ప్రతినిధి ఎంపీటీసీ సభ్యులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మైసిగండి మైసమ్మ ఆలయం అమ్మవారి అమ్మవారి ఆశీర్వాదంతో దినదిన అభివృద్ధి చెందాలని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన టిపీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు నాయకులతో కలిసి ఆయనతో ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమెతో కేక్ కట్ చేయించి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. పెద్దలకు అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భీచ్య నాయక్, పి ఎ సి ఎస్ డైరెక్టర్ వెంకటేష్, సత్యం యాదవ్, తెలంగాణ రాష్ట్ర గిరిజన నాయకుడు కార్గేషన్ ఆర్గనైజేషన్ సెక్రటరీ జవహర్ లాల్ నాయక్, హీరా సింగ్ నాయక్, తులసి రామ్ నాయక్, మల్లేష్ గౌడ్, రమేష్ నాయక్, కుటుంబ సభ్యులు పెద్దలు స్నేహితులు బంధువులు స్థానిక నాయకులు అభిమానులు నాయకులు చిన్నలు పెద్దలు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ రైతు సమ్మేళనంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి



**దమ్మపేట, అక్టోబర్ 4(నినాదం):** మండల కేంద్రంలోని లింగాలపల్లి గ్రామంలో తెలంగాణ ఆయిల్ ఫీడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్ ఫామ్ రైతుల సమావేశం లో మాజీ ఎమ్మెల్యే, ట్రైకార్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పట్టా పాస్ పుస్తకాలు లేక అనేకమంది రైతులు పామాయిల్ పంటను సాగు చేయలేకపోతున్నారని, ఈ క్రమంలో సన్న చిన్నకారు రైతులకు పట్టా పాస్ పుస్తకాలు లేకుండా మొక్కల అందించే విధంగా చూడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావును కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కూనంనేని సాంబశివరావు, ఆయిల్ ఫీడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, మద్దినేని వెంకట్ లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మాజీ జెడ్పిటిసి అంకిత మల్లికార్జున రావు, వినాయకపురం మాజీ సర్పంచ్ పొట్ట రాజుల, కన్నమ్మ పాల్గొన్నారు.

### అనారోగ్యంతో బాధపడుతున్న బిజెపి నాయకుడిని

# పరామర్శించిన బీజేపీ అధ్యక్షుడు

**అల్వాల్, అక్టోబర్ 4 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు మచ్చ బొల్లారం డివిజన్ వైస్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి అనారోగ్య కారణంగా హాస్పిటల్ లో గత 15 రోజుల చికిత్స అనంతరం రాజిరెడ్డి ఇంటికి చేరుకున్న సమాచారం తెలుసుకున్న ఎన్ రామచంద్రరావు బొల్లారం లోని విషయం తెలుసుకొని హుటాహుటిగా కలచ్చుగారి రాజిరెడ్డి ఇంటికి వచ్చి పరామర్శించి ఆరోగ్యం గురించి బాగోగులు తెలుసుకొని కొన్ని రోజులు రెస్ట్ తీసుకోవాలని నీకు అండగా ఉంటానని బిజెపి అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు రాజిరెడ్డికి ధైర్యం చెప్పారు. కే అజయ్ రెడ్డి , మాచర్ల శ్రీనివాస్ , శ్రీనివాస్ వర్మ, మల్లికార్జున గౌడ్, గోపి, లక్ష్మణ్, మంద విజయ, వినయ్, కరుణా శ్రీ,, మోయ సుజాత, అనురాధ, ఉషా, గణేష్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, ప్రదీప్, సాయి సూర్య కాలనీ, వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు, రాజేందర్ సాయి సూర్య కాలనీవాసులు గణేష్ నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు



# ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు మహర్దశ : మంత్రి తుమ్మల

**తెలంగాణలో 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ కు ప్రణాళిక**
**సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతాంగం సంక్షేమం కోసం లక్షన్నర కోట్లు ఖర్చు**
**పామాయిల్ రైతుల రాష్ట్ర స్థాయి సమ్మేళనంలో మంత్రి తుమ్మల**
**తుమ్మల కృషి ని కొనియాడిన ఎమ్మెల్యే జారె**





**దమ్మపేట, అక్టోబర్ 4(నినాదం):** రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు మహర్దశ పట్టనుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. శనివారం మండల కేంద్రంలోని లింగాలపల్లి లో జరిగిన ఆయిల్ ఫామ్ రైతుల రాష్ట్ర స్థాయి సమ్మేళనంలో ముఖ్య అతిధిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పామాయిల్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం తరపున మరింత ప్రోత్సాహం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తీర్ణం పెంచడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. రైతులు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో 1983 లోనే ఎన్టీఆర్ చేతుల మీదుగా ఆనాడు పామాయిల్ మొక్క నాటి ప్రారంభించామని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. ఈ క్రమంలో రైతులు పామ్ ఆయిల్ సాగుపై దృష్టి సారించాలని సూచించారు. 31 జిల్లాల్లో ఆయిల్ ఫామ్ సాగుకు అవకాశాలు ఉన్నాయన్నారు. తాము ఏ ప్రభుత్వంలో ఉన్నా ఆయిల్ ఫామ్ సాగు విస్తరణకు కృషి చేశామన్నారు. అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ ఓఈఆర్ ఆధారంగానే పామాయిల్ గెలలు ధర నిర్ణయం జరుగుతుందని తెలిపారు. 15 వేలు ఎకరాలు పైగా ఆయిల్ ఫామ్ ఉన్నచోట త్వరలోనే పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపడతామని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ అత్యాధునిక టెక్నాలజీతో నిర్మాణం జరిగిందని త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం చేస్తామని మంత్రి తుమ్మల తెలిపారు.

**ఆయిల్ ఫామ్ లో అంతర పంటలతో అధిక లాభాలు..**

ఆయిల్ ఫామ్ లో అంతర పంటల సాగుతో రైతులకు అదనపు లాభాలు ఉంటాయని కోకో, జాజి, వక్క అవకాడో అంతర పంటల సాగు కు అవకాశాలు ఉన్నాయని వీటి ద్వారా అదనపు లాభాలు పొందవచ్చు అని సూచించారు. లక్షన్నర కోట్ల రూపాయలు విలువ చేసే వంట నూనెలు దిగుమతి చేసుకుంటున్నమని, పామాయిల్ రైతులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా కార్బన్ క్రెడిట్ పథకంలో నిధులు అందే విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తామని తెలిపారు. ఎలక్షన్ కోడ్ అనంతరం ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ కోసం అన్ని మండలాల్లో రైతు సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. పామాయిల్ గెలలు ధర టన్ను 25000 వేలు మద్దతు ధర వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తెస్తున్నామని ఆయన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రైతు సంక్షేమం కోసం లక్షన్నర కోట్లు ఖర్చు చేసామన్నారు. ఏడాదికి రెండు లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ టార్గెట్ గా ప్రభుత్వం పామాయిల్ సాగును ప్రోత్సహిస్తుందని మంత్రి తుమ్మల తెలిపారు.

**తుమ్మలకు బంగారు ఉంగరం గిఫ్ట్ ఇచ్చిన పామాయిల్ రైతు నేతలు..**

ఆయిల్ ఫామ్ సాగుపై మంత్రి తుమ్మల చేస్తున్న కృషి కి పామాయిల్ రైతులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఘనంగా సన్మానించిన బంగారు ఉంగరాన్ని బహుమతి గా అందించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ఎమ్మెల్యే లు కూనంనేని, స్థానిక జారె ఆదినారాయణ, ఆయిల్ ఫామ్ రైతు అసోసియేషన్ అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ వాసం రాణి, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం, సొసైటీ చైర్మన్ ఏలిన రాఘవరావు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, కొయ్యల అచ్యుతరావు, కేవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి, త్యాగం, మానవతా విలువల పండుగ గ్యార్మీ

**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 4 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 130 - సుభాష్ నగర్ డివిజన్ గంప బస్తీలోని హజ్రత్ సయ్యద్న షేక్ అబ్దుల్ ఖాదర్ జిలానీ రహమతుల్లా అహ్లె, చిల్లా షరీఫ్ దర్గా నందు మైనారిటీ నాయకులు షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్మీ ఉత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తి, త్యాగం, మానవతా విలువల పండుగ గ్యార్మీ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలతా సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, అడప శేషు, సిద్దిక్, సాజిద్, శౌతం రాయ్, నదీమ్, రషీద్, రఫీక్, అంజద్, ఇస్మాయిల్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కే.హెచ్ మురళిని సన్మానించిన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్, శ్రీనివాస్ గౌడ్

**విద్య మనిషి జీవితానికి బంగారు బాట ఉన్నత భవిష్యత్ కు నాంది**
**టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్**



**మహేశ్వరం, అక్టోబర్ 4 (నినాదం) :** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం మైసిగండి గ్రామానికి చెందిన డాక్టర్ కె. హెచ్. మురళీ నాయక్ ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రానిక్స్‌లో పి. హెచ్. డి.ని విజయవంతంగా పూర్తి చేశారు. నిరాడంబరమైన వ్యవసాయ కుటుంబంలో మూలాలు కలిగిన డాక్టర్ కె. హెచ్. మురళీ ఎల్లప్పుడూ విద్య పట్ల మక్కువ కలిగి ఉంటారు ఆయన అంకితభావం మరియు పట్టుదల ఆయనను ఈ అద్భుతమైన విజయానికి నడిపించాయి. ప్రస్తుతం, ఆయన తెలంగాణలోని ప్రముఖ కళాశాలలలో ఒకటిగా గుర్తింపు పొందిన షహాబాద్‌లోని వర్ధమాన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. విద్యా నైపుణ్యం పట్ల తన నిబద్ధత మరియు పరిశోధనలకు ఆయన చేసిన కృషి ద్వారా ఆయన విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్య లేనిదే విలువ లేదని ఏది సాదించాలన్న విద్య కచ్చితంగా కావాలని ఉన్నత శిఖరాలకు చేరాలంటే విద్య కావాలని భావి భారత పౌరులు ఎదగడానికి, ఉద్యోగ, వ్యాపార, రాజకీయా, సామాజిక సేవ ఇలా అన్ని రంగాల్లో విజయం సాదించాలంటే విద్య ప్రముఖ్యత ఎంతో ఉందన్నారు మైసిగండి గ్రామం నుండి మొదటి పీహెచ్ డి సాధించిన వ్యక్తి మురళి నాయక్ అని గ్రామానికి గర్వకారణం అని మురళి నాయక్ గారిని అందరూ ఆదర్శంగా తీసుకొని ఉన్నత విద్య లో ప్రగతి సాధించాలని శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జవహర్ లాల్ నాయక్, హీరాసింగ్ నాయక్, అమ్మ నాయక్, పాండు నాయక్, తుల్సి రాం నాయక్, తారాసింగ్ నాయక్, రాము నాయక్, శేఖర్, శివ శంకర్ గౌడ్, అశోక్ నాయక్, గుండు, తదితరులు పాల్గొన్నారు

# తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు వచ్చే పంట పామాయిల్



**పామాయిల్ సాగు పై తుమ్మల కృషి ఎనలేనిది..**
**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**దమ్మపేట, అక్టోబర్ 4(నినాదం):** మండల పరిధిలోని లింగాలపల్లి గ్రామ సమీపంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ రైతులను ఉద్దేశించి మాట్లాడారు పామాయిల్ సాగు రైతులకు బంగారు బాటగా నిలుస్తుందన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు వచ్చే పంటగా పామాయిల్ ప్రసిద్ధి చెందిందన్నారు. ఆయిల్ ఫామ్ సాగులో రైతులు కొత్త పద్ధతులు నేర్చుకుంటే మరింత అధిక దిగుబడులు పొందగలరని సూచించారు. రైతులకు అవసరమైన సహాయం ప్రభుత్వం నుంచి అందించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై రైతులతో కలిసి పామాయిల్ సాగు ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వ్యవసాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో ఆకట్టుకున్న అమృతా చేబియం భరతనాట్య ప్రదర్శన





**హైదరాబాద్ /మాధాపూర్, అక్టోబర్ 4 (నినాదం) :** నవరాత్రి, బతుకమ్మ, దసరా ఉత్సవాల భాగంగా మాధాపూర్ శిల్పారామంలో శనివారం సాయంత్రం ఆహ్లాకరమైన భరతనాట్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. గురువులు రాగిణి అయ్యర్, రక్షితా రఘునాథన్ శిష్యులు ఈ సుందర నృత్య సమర్పణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీమతి సీతా ఆనంద్, స్థాపకురాలు ట్రస్టీ, ఆనందా శ్రీ వి.పి. ఆనంద్, ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్, సాపీ రియాల్టీ ఆర్థిక్ ఇన్ఫ్రా, అధ్యక్షత వహించారు. వీరు కళాకారుల ప్రతిభను, గురువల నిబద్ధతను ప్రశంసిస్తూ భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడడంలో యువత పాత్రను కొనియాడారు. వారిలో అమృత చేబియం, హైదరాబాద్లోని ప్రసిద్ధ పాఠశాల ఐబి విద్యార్థిని, తన భావప్రదర్శన, లయనైపుణ్యం, నృత్యభావాలతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఐదేళ్ల వయసులోనే అమృతా తన నృత్యప్రయాణాన్ని పద్మశ్రీ డా. దీపికా రెడ్డి శిష్యత్వంలో కూచిపూడితో ప్రారంభించింది. తరువాత ఆమెకు భరతనాట్యంపై ఆసక్తి పెరిగి, 2021 నుంచి వజహూరు బాణి శైలిలో గురు రాగిణి అయ్యర్ గారి వద్ద శిక్షణ పొందుతోంది. అమృతా డా. సరోజా వైద్యనాథన్ వద్ద అభినయానికి శిక్షణ పొందింది. గత ఐదు నెలలుగా ఆమె గురువల మార్గదర్శకత్వంలో కఠిన సాధన, ఆన్లైన్ శిక్షణ కొత్త నృత్యక్రమాలతో ఈ సాయంత్రం ఆ సాధన ఫలితాన్ని అందంగా ప్రదర్శించింది. ఈ కార్యక్రమానికి రాజేష్ చెబియం, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్-నాట్కో క్రాప్ హెల్త్ సైన్సెస్ హాజరై తన కుమార్తె అమృత కళాప్రయాణంపై ఆనందాన్ని వ్యక్తం చేశారు. అమృత మరియు ఆమె బృందం ప్రదర్శించిన నృత్యాలు పెద్దలతోపాటు ప్రేక్షకుల మెప్పు పొందాయి. భారతీయ కళా సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించాలనే ఆమె ఉద్దేశం అందరినీ ఆకట్టుకుంది. మొదలైనవారు అమృత చెబియం, అనన్య యెనమాండ్ర, అనన్య అనూప్, వైశిష్ట్య మంజునాథ్ , శతాక్షి త్యాగశంకర్, అనివర్థి విజైభరత్, నక్షత్ర సురోషి ఈ నృత్య ప్రదర్శన లో పాల్గొని అలరించారు

# రెండు బైకులు డి ఒకరి మృతి

### ముగ్గురికి తీవ్ర గాయాలు



**మునుగోడు నవంబర్ 4 (నినాదం) :** రెండు బైకులు ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన మునుగోడు నియోజకవర్గం, నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై కె. లింగారెడ్డి. తెలిపిన వివరాల ప్రకారం, నాంపల్లి మండలం తుంగపాడు గౌరారానికి చెందిన, జిల్లా సాయిలు (65) మండల కేంద్రానికి వెళ్తుండగా, మార్గ మధ్యలో, గ్రామానికి చెందిన. గుణగోని సాయిలు పల్సర్ బైక్ లిఫ్ట్ అడిగి వెళ్లగా మార్గమధ్యంలో ,వడ్డేపల్లి మూలమలుపు దగ్గర నాంపల్లి నుండి ఎదురుగా వస్తున్న మరో బైక్ బలంగా ఢీకొట్టడంతో బైక్ పై వెనుక భాగాన కూర్చున్న జిల్లా సాయిలు ఎగిరి కింద పడి అక్కడికక్కడే మరణించడం జరిగింది. మరో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా వారిని స్థానికులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు. మరణించిన సాయిల్ కు నలుగురు కొడుకులు భార్య ఉన్నారు. కుటుంబ సభ్యులకు ఫిర్యాదు మేరకు ఎస్ఐ లింగారెడ్డి కేసు నమోదు చేసుకుని పోస్ట్ మార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్ తరలించడం జరిగింది.

# ఇక అరచేతిలో అమ్మకాల వివరాలు..

**పత్తి రైతులకు మరింత పారదర్శకంగా సేవలు**
**కపాస్ కిసాన్ యాప్ తో అరచేతిలో కొనుగోళ్ల వివరాలు**
**మారుతున్న కాలానికి అనుగుణంగా చేరువగా డిజిటల్ సేవలు..**
**మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం విజయవంతం**




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్4(నినాదం) :** మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం కపాస్ కిసాన్ యాప్ వినియోగంపై సమగ్ర శిక్షణా కార్యక్రమం సాఫ్ట్‌వేర్ టెక్నికల్ బృందం సహకారంతో నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం పత్తి రైతులకు మరింత సులభతరమైన, పారదర్శకమైన, డిజిటల్ విధానంలో కొనుగోలు సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ప్రాంతీయ మార్కెటింగ్ ఉప సంచాలకురాలు వి. పద్మావతి, సిపిఓ సంజీవరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్, వ్యవసాయ అధికారి బాబురావుతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కపాస్ కిసాన్ యాప్ రైతులకు ఒక సమగ్ర సమాచార వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ పత్తి అమ్మకాల వివరాలు, రోజువారీ మార్కెట్ ధరలు, పంట తూకం వివరాలు, చెల్లింపు సమాచారాన్ని సులభంగా తెలుసుకోవచ్చని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు మాట్లాడుతూ.. డిజిటల్ టెక్నాలజీ వినియోగం ద్వారా రైతులు మధ్యవర్తుల దుర్వినియోగం నుండి రక్షించబడతారని, మార్కెట్ లావాదేవీలపై స్పష్టమైన సమాచారం అందుకోవచ్చని అన్నారు. కపాస్ కిసాన్ యాప్ రైతుల చేతుల్లో సమాచార శక్తిని అందిస్తున్నదని, దీనిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్ మాట్లాడుతూ.. ఈ యాప్ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాల పనితీరులో సమయపాలన, సామర్థ్యం పెరుగుతుందని, రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా డిజిటల్ పద్ధతిలో జరగడం వలన నమ్మకం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులు యాప్ వినియోగంపై ప్రాక్టికల్ ప్రదర్శన ఇచ్చి, ఏఈఓలు, ఎంఏవోలు, ఏడిఏలు, మార్కెటింగ్ సిబ్బందికి దశలవారీగా యాప్ ఉపయోగించే విధానం వివరించారు. జిల్లాలోని అన్ని వ్యవసాయ విస్తరణాధికారులు (ఏఈఓలు), మండల వ్యవసా యాధికారులు (ఎంఏవోలు), అసిస్టెంట్ డైరెక్టర్లు (ఏడిఏలు), మార్కెటింగ్ శాఖ సిబ్బంది ఈ శిక్షణలో పాల్గొని యాప్ సాంకేతిక అంశాలను ప్రత్యక్షంగా నేర్చుకున్నారు. పాల్గొన్న అధికారులు యాప్ పై తమ సందేహాలను వ్యక్తపరచగా, టెక్నికల్ బృందం వాటికి సమాధానాలు ఇచ్చారు.

# రెండు కిడ్నీలు చెడిపోయాయి

**తన భర్త ప్రాణాలు కాపాడాలని భార్య వేడుకోలు**



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 4 (నినాదం):** రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆర్మూర్ పట్టణంకు చెందిన కళ్యాణి తన ఆవేదన వెళ్ళబోసుకుంది. శనివారం ఆమె తన భర్త తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ తన భర్త దేదావత్ శాంతి లాల్ రెండు కిడ్నీలు చెడిపోయినాయని, గత రెండు సంవత్సరాల నుండి హాస్పిటల్ వెళున్నట్టు, హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చూపించినట్టు తెలిపారు. దాదాపుగా ఇప్పటివరకు ఐదు లక్షల వరకు ఖర్చు అయినట్టు తెలిపారు. కేవలం 15 వేల జీతంతో పట్టణ హెడ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో కాంట్రాక్టు బేసిక్ గా పనిచేస్తున్నానని, ఆర్థిక పరిస్థితి బాగాలేదని ఆవేదన వ్యక్తం చేసింది. తనకు అమ్మ, అన్న చనిపోయినట్టు, ఆరు సంవత్సరాల బాబు ఉన్నట్టు, ఎటువంటి ఆధారం లేదని, ప్రస్తుతం పట్టణ ఏరియా ఆసుపత్రి యందు ఒకరోజు తప్పించి ఒకరోజు డయాలసిస్ చేస్తున్నారని, దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహకరించాలని వేడుకున్నారు. ఎవరైనా సహాయం చేయు వారు 9121744642 ఫోన్ పే నంబర్ కు సహాయం అందించి ఆదుకోవాలని కోరారు.

# రైతులకు మద్దతు ధర లభించేలా పటిష్ట కార్యాచరణ

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**పత్తి కొనుగోలు సేవలకు టోల్ ఫ్రీ: 1800 599 5779, వాట్సాప్: 88972 81111**





**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 4 (నినాదం):** జిల్లాలో రైతులకు మద్దతు ధర లభించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయనున్నామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. వానాకాలం ధాన్యం కొనుగోలు, కపాస్ కిసాన్ యాప్ పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం సంబంధితఅధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వానాకాలంలో జిల్లాకు సంబంధించి 2.60 లక్షల మెట్రిక్ టన్నుల సన్నధాన్యం 40 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం కలిపి మొత్తం 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం గా నిర్ణయించామని తెలిపారు. సన్న ధాన్యం కొనుగోలు అనంతరం మూడు నుండి నాలుగు నెలల్లో మిల్లింగ్ పూర్తి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన యంత్రాలు, గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. తూర్పారా చేసిన తరువాత మాత్రమే నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, రైతులు క్రమపద్ధతిలో కొనుగోలు కేంద్రాలకు రాగలిగేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి క్లస్టర్ పరిధిలో ఏఈఓల ద్వారా ధాన్యం సర్టిఫికేషన్ చేయాలని, హార్వెస్టర్ల పనితీరును కూడా ఏఈఓలు పర్యవేక్షించాలన్నారు. గన్ని బ్యాగులు రైతులకు ముందుగానే ఇవ్వకుండా, వారికి కేటాయించిన మిల్లుల ద్వారా కేంద్రాలకు తెప్పించుకోవాలని స్పష్టం చేశారు. అలాగే కొనుగోలు కేంద్రాల వద్ద మిల్లర్లకు అనుమతి ఇవ్వవద్దని ఖచ్చితంగా ఆదేశించారు. పత్తి కొనుగోలు సులభతరం చేసేందుకు కపాస్ కిసాన్ యాప్ ఉపయోగం గురించి రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి మాట్లాడుతూ, బహిరంగ మార్కెట్లో పత్తి ధరలు పడిపోతున్న దృష్ట్యా సిసిఐ ద్వారా కనీస మద్దతు ధర చెల్లించి పత్తి కొనుగోలు చేసే ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. నాణ్యమైన పత్తి పంట (8 శాతం తేమ)కు క్వింటాల్‌కు రూ.8110 మద్దతు ధర చెల్లిస్తామని చెప్పారు. తేమ శాతం తగ్గుతూ ఉంటే మద్దతు ధర కూడా తగ్గుతుందని, దీనిపై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. రైతులు మార్కెట్ కు రాకుండానే ఇంటి వద్ద నుంచి స్లాట్ బుక్ చేసుకునే సౌకర్యం కపాస్ కిసాన్ యాప్‌లో కల్పించామని తెలిపారు.

అనంతరం మండలాల వారీగా కొనుగోలు కేంద్రాల్లో ఉన్న సమస్యలపై సమీక్ష జరిపి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచనలు చేశారు. అనంతరం పత్తి కొనుగోలు విధానం, కపాస్ కిసాన్ యాప్ వినియోగంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారి డిఎం. శ్రీలత, ఏడిఏలు, ఏఓలు, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## ధన్ బాద్‌లో ఫ్రీ మెడికల్ క్యాంప్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్4 (నినాదం):** సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం షాలెం రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా పరిధిలోని వెంకటేష్ ఖని కోల్ మైన్ పర్యావరణ అనుమతులలో బాగంగా ధన్బాద్ గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు శనివారం ఉదయం 10.00 గంటలకు నుండి సాయంత్రం 1.00 గంటల వరకు ధన్బాద్ పంచాయతీ కార్యాలయం నందు చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి, ఊబకాయమునకు, కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన అవగాహన కల్పించి, వివిద ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ ఉచిత మెడికల్ క్యాంప్ లో సింగరేణి మెయిన్ హాస్పిటల్ హెల్త్ డాక్టర్ డి. లలిత, స్టాఫ్ నర్స్ మరియు వారి బృందం వారిచే మెడికల్ కాంప్ కు హాజరుయిన వారికి చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి, ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన ఆరోగ్య సమస్యలను తెలుసుకొని నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధుల నుండి ఎలా కాపాడుకోవాలో మరియు పాటించవలసిన పద్ధతులు, సూచనలు, సలహాలు తెలియజేసి వారికి మందులను అందిచారు. ఈ ఉచిత వైద్య శిబిరాలు తేదీ. 26.08.2025 నుండి 04.10.2025 వరకు వికే కోల్ మైన్స్ ప్రభావిత 10 గ్రామాలకు నిర్వహించారు. 750 మందికి పైగా పాల్గొని ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగపరుచుకున్నారు. ఈ కార్యక్రమానికి వెంకటేష్ ఖని కోల్ మైన్ సంక్షేమ అధికారి ఎండి.ఖలీల్ అహ్మద్, ఫిట్ సెక్రటరీ ఏఐటియూసి యూనియన్ ఎం ఆర్ కే ప్రసాద్, ఫిట్ సెక్రటరీ ఐఎన్‌టియూసి యూనియన్ గోపు కుమార్, ధన్బాద్ గ్రామ సెక్రెటరీ ఉపేందర్ మరియు గ్రామస్తులు, మెడికల్ సిబ్బంధి పాల్గొన్నారు.

## మా ఓటు మాకే..

**ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం**



**గుండాల, అక్టోబర్ 4 (నినాదం):** గుండాల మండల కేంద్రంలో శనివారం యాపలగడ్డ పగిడిద్దరాజు గద్దెల ఆవరణంలో జరిగిన ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షులు పూనెం రమణబాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర, తుడుందెబ్బ దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ,గుండాల జడ్పిటీసీ స్థానం గుండాలలో 95 శాతం ఆదివాసి జనాభా ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో ప్రధాన పార్టీలు స్థానికేతర సభ్యులను కేటాయిస్తే ఆదివాసీల ఆగ్రహన్ని చెవిచూడాల్సిందేనని,ఆదివాసి సంఘాల ఐక్యమత్యంతో గిరిజనేతర రాజకీయ పార్టీలకు అతీతంగా స్థానిక జడ్పిటిసి ఎన్నికల్లో బరిలోకి రావడం జరుగుతుందని స్పష్టం చేశారు, ఐదో షెడ్యూల్డ్ ప్రాంతమైనటువంటి గుండాల ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన నేతలరలకు ప్రధాన పార్టీలు పట్టం కట్టి గుండాలలో ఉన్న నిధులు నిక్షేపాలు దోచుకునే వైపే ప్రయాణం చేస్తున్నాయన్నారు,1976లో దొడ్డిదారిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసులకు చేసిన ద్రోహం ఎన్నటికీ ఆదివాసి సమాజం మర్చిపోలేదని ఆ ద్రోహాన్ని ఆదివాసులు 50 సంవత్సరాలుగా అనుభవిస్తూనే ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. గత ప్రభుత్వంలో భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పరిపాలనలో ఉన్నప్పుడు ఏజెన్సీ ప్రాంతంలో హరితహారం పేరుతో ఆదివాసుల పోడు భూముల్ని స్వాధీన పరుచుకొని ఆదివాసి ప్రజల్ని మోసం చేసిందని ఏజెన్సీ డీఎస్సీ లేకుంట నిరుద్యోగులను మోసం చేసిందని, జీవో నెంబర్ 3 సుప్రీంకోర్టు రద్దు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపలేదని, ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా జీవో నెంబర్ 3 అంశంపై మాట్లాడలేదని,1/70 చట్ట సవరణ అని గతంలో బిఆర్ఎస్ నాయకులు అసెంబ్లీలో మాట్లాడితే గిరిజన శాసనసభ సభ్యులు పక్కనుండి బల్ల గుద్దేరే తప్ప దాని విమర్శించలేరు, ఇదంతా ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. ఈ సమావేశంలో, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు గోవింద నరసింహారావు, ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు పెండకట్ల మహేందర్, తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి ఊకే రామకృష్ణ,మోకాళ్ళ కన్నయ్య, వజ్జ ఎర్రయ్య, జేఏసీ కన్వీనర్ పెండకట్ల నాగరాజు, అరెం సందీప్,జబ్బ సుదర్శన్, గొగ్గేల సుధాకర్,పూనేం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## 40 ఏళ్లుగా పార్టీనే నమ్ముకుని ఉన్నా..

**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో శ్రమించా..**

**నా కష్టాన్ని గుర్తించి చుంచుపల్లి మండల జడ్పీటీసీకి పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలి..**

**డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్యకు దరఖాస్తు అందజేత**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్04(నినాదం):** 40 ఏళ్లుగా పార్టీనే నమ్ముకోని ఉన్నానని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో శ్రమించామని, నిరంకుశ బిఆర్ఎస్ హయాంలో నాపై 10 కేసులు పెట్టారని, ఇప్పటికీ కోర్టు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నానని, కొత్తగూడెం నియోజకవర్గంలో 45వేల సభ్యతాలు చేశామని, నా కష్టాన్ని గుర్తించి చుంచుపల్లి మండల జడ్పీటీసీకి పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయల శాంతయ్య కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలో డిసిసి అధ్యక్షులు పొడెం వీరయ్య అధ్యక్షతన ముఖ్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం నియోజకవర్గంలో గల మండలాల వారిగా జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డ్ మెంబర్స్ గా పోటీ చేసే వారి అప్లికేషన్స్ సేకరించారు. దీనిలో భాగంగా చుంచుపల్లి మండల జెడ్పీటిసి స్థానానికి పోటీ చేసే అవకాశం కల్పించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కొత్తగూడెం నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్య దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాయల శాంతయ్య మాట్లాడుతూ.. 1989 నుండి కూడా కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, ఆ నాటి నుండి కూడా ఇప్పటి వరకు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశానని, ఇప్పటి వరకు కూడా ఒక సామాన్య నిబద్ధత కలిగిన కార్యకర్తగానే పార్టీలో కొనసాగుతున్నా కానీ ఏనాడు కూడా ప్రజా ప్రతినిధిగా పోటీలో పాల్గొన లేదన్నారు. 1998 ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ గా పని చేశానని, 2018 నుండి 2024 వరకు కొత్తగూడెం నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులుగా కొనసాగానని, 2022లో పిసిసి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ గా, ఏ బ్లాక్ ఎస్సీ అసెంబ్లీ ఇంచార్జ్‌గా కూడా సేవలందించానని తెలిపారు. పిసిసి పిలుపు మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమములో 45వేల సభ్యత్వాలు కొత్తగూడెం నియోజకవర్గంలో చేయడానికి రేయింబవళ్ళు కష్టపడి పనిచేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అత్యధికంగా సభ్యత్వాలు చేయడంలో భాగస్వాముడి నైనానని గుర్తు చేశారు. 2014 నుండి 2023 ఎన్నికల వరకు కూడా వీరోచితంగా పోరాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కీలకపాత్ర పోషించానని, అనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను చేస్తున్న మోసాలు, మాయమాటలు అరాచకాలను ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్క కార్యక్రమంలో పాల్గొంటూ కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చానని, అనేకమైన ధర్నాలు, రాస్తారోకోలు చేయడం జరిగిందన్నారు. అనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన కేసులు ఇప్పటికీ నా మీద పది కేసులు ఉన్నాయని, ఇప్పటికీ కూడా కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నానని, ఇన్ని జరిగిన కానీ కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉంటూ పార్టీకి కట్టుబడి ఉన్నామని, అధిష్టానం తాను పార్టీ కోసం చేసిన కష్టాన్ని గుర్తించి చుంచుపల్లి మండల జెడ్పీటీసీ టికెట్ నాకు అవకాశం కల్పించి ఇస్తే అత్యధిక మెజార్టీతో గెలుపొందుతానని రాయల శాంతయ్య తెలిపారు. ఈ కార్యక్రమములో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, కొప్పుల రమేష్, సిరంగి శ్రీనివాస్, పక్రోద్దీన్, ఫయజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మరుగునపడ్డ ప్రజా మరుగుదొడ్లు

**ఎందుకు ప్రారంభించారు..? ఎందుకు తాళం వేసారు..?**

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్4 (నినాదం):** కొత్తగూడెం పట్టణ పరిధిలో నిర్మించిన ప్రజా మరుగుదొడ్లు మరుగున పడిపోయాయని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు పబ్లిక్ ప్లేసులో మరుగుదొడ్లు నిర్మించాలని అనేక పోరాటాలు చేయగా గత ప్రభుత్వ హయాంలో లక్షల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట, హెడ్ ఆఫీస్ సంత వద్ద అదేవిధంగా బస్టాండ్ సెంటర్‌లో నవభారత్ వారి ద్వారా నిర్మించిన ప్రజా మరుగుదొడ్లు నేటి పాలకుల అసమర్ధత వల్ల కొన్ని నెలలుగా తాళాలు వేసి దర్శనమిస్తున్నాయని, అధికారులు మరుగుదొడ్లను అందుబాటులోకి తీసుకురాకపోవడం చాలా దౌర్భాగ్యమన్నారు. ప్రజల అవసరార్థం నిర్మించిన ప్రజా మరుగుదొడ్లు ఎందుకు ప్రారంభించారు..ఇప్పుడు తీయకుండా ఎందుకు తాళలు వేశారని ప్రశ్నించారు. అధికారులు వెంటనే స్పందించి పట్టణంలో నిరుపయోగంగా ఉన్న ప్రజా మరుగుదొడ్లను ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే భూపతి రెడ్డికి పరామర్శ



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్4 (నినాదం):** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శనివారం నగరంలోని బైపాస్ రోడ్డులో గల ఎమ్మెల్యే భూపతి రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట రూరల్ బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

**బలమైన అభ్యర్థులను ఎంపిక చేయండి**

**నేడు ఖమ్మంలో జరిగే ఆహ్వాన సంఘం సమావేశాన్ని జయప్రదం చేయండి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్4(నినాదం):** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని, గ్రామ కమిటీలు, వార్డు కమిటీలను అప్రమత్తం చేసి పోటీ చేసిన ప్రతి స్థానంలో సిపిఐ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త తనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో జరిగిన లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, మండలాల ముఖ్య నాయకుల సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గంతోపాటు, జిల్లాలో సిపిఐని ఆదరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రజలు, కార్మికుల పక్షాన సిపిఐ, అనుబంధ ప్రజా, కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న పోరాటాలే సిపిఐ అభ్యర్థుల గెలుపుకు బాటలు వేస్తాయని పేర్కొన్నారు. ఎన్నికల సమన్వయంతో వచ్చే పార్టీలు, రాజకీయ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, నిత్యం ప్రజల్లో మమేకమయ్యే పార్టీ సిపిఐ ఒక్కటేనని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కూనంనేని చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, చట్టసభల్లో అన్నివర్గాల ప్రజల సమస్యలను ప్రస్తావిస్తూ వాటి పరిస్కారంకోసం కూనంనేని చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సర్పంచి, ఎంపిటిసి, ఏడిపిటిసి అభ్యర్థుల ఎంపిక బాధ్యత మండల, గ్రామకమిటీలదేనని, ఈ ఎంపికలో ఎలాంటి వత్తిళ్లకు తావివ్వొద్దని సూచించారు. బలమైన అభ్యర్థులను, ప్రజల్లో ఉండే వారిని ఎంపిక చేసి పోటీలో నిలబెట్టి గెలిపించుకోవడం ద్వారా ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని గుర్తించాలన్నారు. డిసెంబర్ నెల 26న ఖమ్మం నగరంలో సిపిఐ శత వసంతాల ముగింపు బహిరంగ సభ, ఉత్సావాలు నిర్వహిస్తున్నామని, బహిరంగ సభ విజయవంతంకోసం ఆదివారం ఖమ్మంలో ఆహ్వానసంఘం సమావేశం నిర్వహిస్తున్నామన్నారు, ఈ సమావేశానికి జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని, ఆహ్వానసంఘం సమావేశాన్ని పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలనీ సూచించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, భూక్య దస్రు, మండలాల కార్యదర్శులు ధీటి లక్ష్మీపతి, కోమారి హన్మంతరావు, జిల్లా సమితి సభ్యులు గుత్తుల సత్యనారాయణ, ధనలక్ష్మి, జక్కుల రాములు, రత్నకుమారి, తాళ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టమైన ఎన్నికల నిర్వహణ

**మండలాల్లో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు**

**మండల అధికారులతో వీసి ద్వారా సమీక్షించిన అదనపు కలెక్టర్ శ్రీజ**



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 04 (నినాదం):** నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి శనివారం సాయంత్రం స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నామినేషన్ స్వీకరణ, పోస్టల్ బ్యాలెట్, టీమ్‌ల ఏర్పాటు తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీలు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశారు. అదనపు కలెక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, నామినేషన్ స్వీకరణకు మండల కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో కౌంటర్లు ఏర్పాటు చేసి సంబంధిత ఎంపిటిసి స్థానాలకు నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు ఎన్నికల నిర్వహణలో సంపూర్ణ మద్దతు అందించాలని, ప్రతి మండలంలో ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. అధికారులందరికీ ఎన్నికల విధుల పట్ల సంపూర్ణ అవగాహన కల్పించేందుకు పటిష్ట శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ, పోటీ అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు తదితర అంశాలపై శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ అధికారులకు శిక్షణ అందించడం, మండలాల్లో అవసరమైన సామాగ్రి అందించడం జరుగుతుందని, అక్టోబర్ 6న మొదటి దశ ర్యాండమైజేషన్ తర్వాత డ్యూటీ అలాట్ చేయనున్నట్లు చెప్పారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పించడం, సర్వీస్ ఓటర్లు, పీడి యాక్ట్ క్రింద అరెస్టైనవారు, ఎన్నికలఅధికారులు తదితరులకు బ్యాలెట్ జారీ చేయడం జరుగుతుందని అన్నారు. నామినేషన్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ర్యాలీలు, ప్రచారాలు జరగరాదు, అభ్యర్థి సహా ముగ్గురికి మాత్రమే అనుమతించాలని అన్నారు ఎన్నికల ప్రచారం, ర్యాలీలు, సమావేశాలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, సౌండ్ సెట్, వాహనాల కోసం ప్రత్యేక అనుమతి తీసుకోవాలని, ఒక్క రూట్‌లో ఒకేసారి సమావేశాలు, ర్యాలీలు జరగకూడదని చెప్పారు. అక్రమంగా నగదు, మద్యం తరలిస్తే పట్టుకుని సీజ్ చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, అదనపు డిఆర్డిఓ జయశ్రీ, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్ప్ టు అదర్స్ ఆధ్వర్యంలో నిత్యావసరాల సరుకులు పంపిణీ



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 4 (నినాదం):** అమెరికాకు చెందిన శ్రీలత కోరాడ స్థాపించిన హెల్ప్ టు అదర్స్ ఆధ్వర్యంలో మామిడిపల్లి- ఆర్మూర్ లో గల తపస్వి స్వచంద సేవ సమస్త చిల్డ్రన్ హెూమ్ లో శ్రీలత సమకూర్చిన సుమారు 25 వేల నిత్యవసర సరుకులను ఇండియా ప్రతినిధులు జిలకర లావణ్య తపస్వి సంరక్షకులు శ్రీనివాస్, కవిత లకు అందచేశారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూపిల్లల కొరకు H2O వ్యవస్థాపకురాలు కోరాడ శ్రీలత మామిడిపల్లి తపస్వి స్వచంద సేవ సమస్త కు నిత్యం వివిధ రకాల సహాయం తో పాటు వారికి తెలిసిన స్నేహితుల, బంధువుల పుట్టినరోజు, పెళ్లిరోజు సందర్భంగా కూడా బోజన సదుపాయం అందిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో విజయానంద్, గుండు నరేష్ పాల్గొన్నారు.

## రితన్య వాలంటరీ బ్లడ్ సెంటర్‌ను ప్రారంభించిన డీఎంఅండ్‌హెచ్ఓ



**ఖమ్మం, అక్టోబర్04(నినాదం):** నగరంలోని వైరా రోడ్డులో రితన్య ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రితన్య వాలంటరీ బ్లడ్ సెంటర్‌ను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి బి.కళావతి బాయ్ శనివారం ప్రారంభించారు. బ్లడ్ సెంటర్‌లో మిషనరీలు, ఇతర పరికరాలను పరిశీలించిన ఆమె నిర్వాహకులతో మాట్లాడారు. గతంలో ప్రమాదాల బారిన పడిన వారికి రక్తం అత్యవసరమైనదని, ఇప్పుడు వారితో పాటు తలసేమియా చిన్నారులకు రక్తం నిరంతరం అందించాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. రక్తదానం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని, రాక్తదాన ప్రాముఖ్యతపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. వలీవ్ క్రిఫ్టో సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ జి.భారవి, జి.సుజాత, ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రెహాన బేగం, డాక్టర్ కోటేశ్వరరావు, ప్రముఖవైద్యులు గొంగూర వెంకటేశ్వరరావులు పలు విభాగాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నారాయణమూర్తి, డాక్టర్ లక్ష్మీదీప, సంకల్ప సంస్థ సంయుక్త కార్యదర్శి కస్తూరి, ఉపాధ్యక్షురాలు పి.పావని, కోశాదికారి పి.రవిచందర్, పి.ఉదయ్‌భాస్కర్, అనిత, గోవర్ధన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మహాలక్ష్మీ అమ్మవారి ఊరేగింపు



**గుండాల,అక్టోబర్ 4 (నినాదం ):** మండల కేంద్రంలోని రామాలయం సమీపంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ జీవధ్వజ శిఖర ప్రతిష్టా మహోత్సవ వేడుకలలో భాగంగా శనివారం మహాలక్ష్మి అమ్మవారి ఆలయ పునర్ ప్రతిష్టా ధర్మకర్తలు పోలు కనకయ్య - రాజేశ్వరి, పోలు రమేష్ - రేణుక దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాన్ని మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి ఆలయ జీవధ్వజ శిఖర ప్రతిష్టా మహోత్సవాలను శనివారం నుండి సోమవారం వరకూ నిర్వహిస్తున్నట్లు రామాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం ఉదయం పలు పూజా కార్యక్రమాల అనంతరం గ్రామంలోని మహిళలతో సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సోమవారం ఉదయం 9.36 నిముషాలకు యంత్ర ప్రతిష్ఠ, శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ జీవధ్వజ శిఖర ప్రతిష్ఠ, తదితర కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలలో మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కుటుంబసభ్యులకు అండగా ఉంటా..

**జిల్లా కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్**



**ఖమ్మం, అక్టోబర్ 04(నినాదం):** కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటారని ఎవరు అధర్య పడద్దని జిల్లా కాంగ్రెస్ నాయకుడు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ అన్నారు. శనివారం రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము నాయక్ కుమారుడికి యాక్సిడెంట్ జరిగి కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు విషయం తెలుసుకున్న తుమ్మల యుగంధర్ పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి వైద్యం బాగా అందించేలా కృషి చేయాలని చెప్పినారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు, రఘునాధపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాంకుడోత్ దీపక్ నాయక్, వేపకుంట్ల మాజీ సర్పంచ్ బండి నాగేశ్వరరావు ,బోయినపల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డికి ఘన నివాళి

**నివాళులర్పించిన మల్లిబాబు యాదవ్, మాలీదు**



**ఖమ్మం, అక్టోబర్04(నినాదం):** మాజీ మంత్రి, సీనియర్ శాసనసభ్యులు జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాంరెడ్డి దామోదర రెడ్డి పార్థివ దేహానికి మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ శనివారం నాడు ఘనంగా నివాళులర్పించారు. ఈనెల 1న మాజీ మంత్రి రాం రెడ్డి దామోదర్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురై హైదరాబాద్ హాస్పిటల్‌లో తుదిశ్వాస విడిచిన విషయం విధితమే. శనివారం నాడు తుంగతుర్తిలో అంత్యక్రియలు జరుగుతున్న నేపథ్యంలో కామేపల్లి మండలం నుండి భారీగా వాహనాలతో అభిమానులు కార్యకర్తలు తరలివెళ్లి దివంగత నేత ను కడసారి చూసి కన్నీటి పర్యంతమయ్యారు. ఘనంగా అశ్రునివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారు లేకపోవడం కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యంగా మా మండల ప్రజలందరకు, వ్యక్తిగతంగా నాకు తీవ్ర వేదన మిగిల్చిందని, మా తోడబుట్టిన సోదరుడు విడిచిపెట్టి వెళ్ళినంతగా బాధాకరంగా ఉందని విచారం వ్యక్తం చేశారు. కామేపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ప్రతి శ్వాస ఊపిరి రాం రెడ్డి కుటుంబానికి అంకితం అని, వారి నుండి చాలా నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, వారి ధైర్యం తెగువ మంచితనం ప్రతి ఒక్కరికి ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేట్ మలీదు వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, తోటకూరి శివయ్య బానోతు నరసింహ నాయక్, మేకల మల్లికార్జునరావు శీలం పుల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, నాగండ్ల జగ్గయ్య చల్ల మల్లయ్య, దొడ్డ శ్రీను, భూక్య నాగేంద్రబాబు, రాంబాబు ప్రసాదు నాగేంద్రబాబు ప్రతాప్, జలగం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా

**ఒక్కో డ్రైవర్ ఖాతాలో 15వేలు జమ**

**గత ప్రభుత్వ హయాంలో ఆటోడ్రైవర్ల వెతలు చూశాం**

**అందుకే ఆర్థికంగా ఆదుకోవాలని నిర్ణయించాం**

**ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్న సిఎం బాబు**

**రోడ్ల గుంతలను పూడ్చడంతో ప్రమాదాలు నివారించామన్న పవన్**





**విజయవాడ, అక్టోబర్4(నినాదం):** ఆటో డ్రైవర్లకు రూ.15వేలు ఆర్థిక సాయాన్ని ఏపి సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ శనివారం ప్రారంభించారు. విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉండవల్లి నుంచి ఆటోలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ చేరుకున్నారు. అనంతరం రూ.15వేలు ఆర్థిక సాయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లకు ఎన్నో కష్టాలు ఉన్నాయన్నరు. ఆటో డ్రైవర్లందరికీ రూ. 15 వేలు ఖాతాల్లో జమ చేశాంమని ఆటో డ్రైవర్లకు ఇది నిజమైన పండగని అన్నారు. ఎవరూ ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఆన్‌లైన్‌లోనే డబ్బులు జమ అవుతాయని తెలిపారు. చెప్పినట్లు చేసే ప్రభుత్వం టిడిపి ప్రభుత్వమన్నారు. గతంలో రోడ్ల పరిస్థితుల కారణంగా ఆటో డ్రైవర్ల ఆదాయం అంతా వాహనాల మరమ్మతులకే ఖర్చయ్యేదని.. టిడిపి రోడ్లను బాగుచేయించామన్నారు. చెప్పిన రోజు చెప్పినట్లు పనిచేసే ప్రభుత్వం తమదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. విజయవాడలో 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని చంద్రబాబు ప్రారంభించారు. లబ్దిదారులకు రూ.436 కోట్లను అందించారు. విజయవాడ ఉత్సవ్ బ్రహ్మాండంగా జరిగింది. ఓజీ సినిమా చూశారు.. దసరా పండగ చేసుకున్నారు. ఇవాళ ఆటో డ్రైవర్ల పండగలో ఉన్నాం. ఏ కార్యాలయానికి తిరగకుండా ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. చెల్లింపులన్నీ ఆన్‌లైన్‌లోనే జరుగుతున్న సందర్భమిది. గత ప్రభుత్వం ఎవరినీ పట్టించుకోలేదు. 2024 ఎన్నికలు నా చరిత్రలో ఎప్పుడూ చూడనిది. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో గెలిపించారు. ఇప్పుడు మంచి ప్రభుత్వం మంచి పనులు చేస్తోంది. 15 నెలల మా పాలనలో ఎన్నో పథకాలు తీసుకొచ్చాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. పింఛన్ల మొత్తాన్ని భారీగా పెంచి ఆదుకుంటున్నాం. పింఛన్ల కోసం రూ. 33 వేల కోట్లు ఖర్చు పెడుతున్న ఏకైక ప్రభుత్వమిది. ఇప్పుడు రోడ్లు బాగుపడ్డాయి. ప్రయాణాలకు ఇబ్బంది లేదు. ఉచిత ప్రయాణ సౌకర్యంతో మహిళలు సంతోషంగా ఉన్నారు. ఈ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి. ఆటో డ్రైవర్లలో చాలా మంది పేద వాళ్లే ఉంటారు. ఏడాదికి రూ. 15 వేలు ఇస్తే.. వారికి కొంత ఊరటగా ఉంటుంది. రోడ్లన్నీ అధ్వానంగా తయారైనా అదే ధోరణి. గతుకుల రోడ్లతో డ్రైవర్లు చాలా ఇబ్బంది పడ్డారు. ఈ సందర్భంగా ఒకటే హామీ ఇస్తున్నా. గత ప్రభుత్వంలో రోడ్లన్నీ గతుకులే గతుకులు.. మన ప్రభుత్వంలో ఎప్పుడూ ఆ పరిస్థితి రానివ్వం. మీకు ఎక్కడా వేధింపులు ఉండవు. జరిమానాల జీవోలను రద్దు చేస్తాం. కానీ, ఒక్కటే గుర్తు పెట్టుకోవాలి. తిరిగేటప్పుడు మీ కదలికలన్నీ సీసీ కెమెరాల్లో రికార్డు అవుతాయి. ఎలాంటి ఇబ్బందులు సృష్టించొద్దని కోరుతున్నా. అప్పుడు లా అండ్ ఆర్డర్ బాగుంటుంది. మీ జీవితాలే కాకుండా.. పర్యాటకం కూడా అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు తెలిపారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. మంచి చేయడమే మా పని. దేశంలోనే తొలిసారిగా వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. సుమారుగా 750 సేవలను నేరుగా అందిస్తున్నాం. సాంకేతికతను ప్రజల కోసం ఉపయోగిస్తున్నాం. సంపద సృష్టిస్తున్నాం. అందరికీ అందిస్తున్నాం. సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం సాగుతోంది. జీఎస్టీ సంస్కరణలతో సూపర్ సేవింగ్స్. దసరా, దీపావళి, సూపర్ సిక్స్, సూపర్ జీఎస్టీ. గత ఐదేళ్ల విధ్వంసం నా జీవితంలో చూడలేదు. దుర్మార్గులు రాజకీయాల్లో ఉంటే అభివృద్ధి శూన్యం. దుష్ట శక్తులు రాకుండా ప్రజలు కాపాడుకోవాల్సిన అవసరం ఉంది' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రోడ్లను పూడ్చలేకపోయిందని విమర్శించారు. ఉచిత బస్సు పథకం తెచ్చినప్పుడు ఆటో డ్రైవర్ల భవిష్యత్ గురించి ఆలోచించామని.. ఆటో డ్రైవర్లను నిర్లక్ష్యం చేయొద్దని భావించి.. ఆర్థికంగా ఇబ్బందులున్నప్పటికీ, అర్హులైన ప్రతి ఒక్కరికి రూ. 15 వేలు అందజేస్తున్నామన్నారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఆటో కార్మికులను ఆదుకునేందుకు ఈ పథకాన్ని తీసుకొచ్చామన్నారు. ఒక్కో డ్రైవర్‌కు రూ. 15 వేలు అందజేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలన్నారు. గ్రామస్థాయి నుంచి దేశ రాజకీయాలన్నీ ఆటో డ్రైవర్లే చర్చిస్తుంటారని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారంభ కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడారు. ఆనాడు ఎన్టీఆర్ ఖాకీ డ్రెస్సు వేసుకుని చైతన్యరథంపై పర్యటించారు. ఇంట్లో ఎన్ని ఇబ్బందులున్నా నవ్వుతూ పలకరిస్తారు ఆటో డ్రైవర్లు. నేను కూడా ఆటో వెనుక కొటేషన్లు చదువుతూ ఉంటా. అవి చదువుతూ ఉంటే వారి మనస్సు ఏంటో అర్థమవుతుంది. ఆటోలో ఏ వస్తువు మరిచిపోయినా పోలీసులకు ఇస్తారు. యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చినట్లుగా ఆటో డ్రైవర్లను ఆదుకొనేందుకు ముందుకొచ్చాం. కూటమి ప్రభుత్వం రాగానే గ్రీన్ ట్యాక్స్‌ను తగ్గించాం. రూ. 2 వేల కోట్లు ఖర్చు పెట్టి గుంతలకు మరమ్మతులు చేశాం అని లోకేశ్ వెల్లడించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తుకూరులో ఆటోలతో ర్యాలీ

**డ్రైవర్లకు చెక్కులు అందజేసిన సోమిరెడ్డి**





**నెల్లూరు, అక్టోబర్4(నినాదం):** నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు మండలం ఏపీ జెన్కో రోడ్డు సెంటర్ నుంచి ముత్తుకూరు వరకు ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఆపై ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్లకు చెక్కును అందజేశారు ఎమ్మెల్యే. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సూపర్ సక్సెస్ చేసిందని అన్నారు. ఆటో డ్రైవర్ల కొరకు ప్రత్యేకంగా ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 2,651 లబ్దిదారులకు 3.97 కోట్లు అందించడం జరిగిందన్నారు. వైసీపీ హయాంతో పోలిస్తే పెరిగిన లబ్దిదారులు జిల్లాలో 18902 మందికి రూ.28.35 కోట్ల లబ్ది చేకూరిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో కొంత ఆదాయం కోల్పోయిన ఆటోడ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని తెలిపారు. వైసీపీ పాలనలో కేవలం రూ.10 వేలు చొప్పున 16596 మందికి వాహనమిత్ర పథకం అమలు చేశారన్నారు. అప్పట్లో కేవలం రూ.16.51 కోట్లు అందించగా, ఇప్పుడు రూ.28.35 కోట్లు అందించడం జరిగిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మరోవైపు జిల్లాలోని ఎస్‌బీఎస్ కళ్యాణమండపంలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రారంభించారు. జిల్లాలో 17,406 మంది ఆటోలు, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు రూ.26.10 కోట్లు పంపిణీ జరిగిందని మంత్రి ఆనం వెల్లడించారు.

## అన్నదాన కార్యక్రమం వద్ద ప్రమాదం

**మరుగుతున్న గంజి పడి చిన్నారులకు గాయాలు**

**హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు**

**విశాఖపట్టణం, అక్టోబర్4(నినాదం):** అన్నదాన కార్యక్రమంలో విషాదం చోటుచేసుకుంది. మరుగుతున్న గంజి మీద పడి 16 మంది చిన్నారులతో సహా మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన విశాఖలోని జాలరిపేట పిల్లా అప్పమ్మయ్య సంఘం వద్ద చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలావున్నాయి. శనివారం దుర్గాదేవి మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమానికి పెద్ద ఎత్తున చిన్నారులు, మహిళలు వచ్చారు. ఈ నేపథ్యంలోనే వంట చేస్తున్న ప్రాంతంలో ప్రమాదం చోటుచేసుకుంది. మరుగుతున్న గంజి 16 మంది చిన్నారులు, మహిళలపై పడింది. ఆ నొప్పి తట్టుకోలేక వారంతా విలవిల్లాడారు. గట్టిగా కేకలు పెట్టారు. అక్కడ ఉన్న వారు వెంటనే గాయపడ్డ వారిని విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్పందించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ వాణితో ఫోన్‌లో మాట్లాడారు. ఇక, గాయపడ్డ వారిలో ఆరుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని ఆస్పత్రిలో అడ్మిట్ చేసుకున్నారు. మిగిలిన వారికి ప్రాథమిక చికిత్స అందించి ఇంటికి పంపించాలని వైద్యులు నిర్ణయించారు. ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర గాయపడ్డ చిన్నారులను విశాఖ కేజీహెచ్‌కు వెళ్లి పరామర్శించారు.

## గురుకుల విద్యార్థులకు పచ్చకామెర్లు

**ఇప్పటికే ఇద్దరి మృతితో ఆందోళన**

**పార్వతీపురం, అక్టోబర్4(నినాదం):** పచ్చకామెర్లు, విష జ్వరాలతో పార్వతీపురం మన్యం జిల్లాలో విద్యార్థినులు హడలిపోతున్నారు. కురుపాం బాలికల గురుకుల పాఠశాలలో 60 మంది పచ్చకామెర్లతో బాధపడుతున్నారు. వారం రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థినులు మృతి చెందారని, మరో 19 మందిని మెరుగైన వైద్య పరీక్షల కోసం కేజీహెచ్‌కు తరలించామని సూపరింటెండెంట్ వాణి తెలిపారు. దసరా సెలవులకు బాలికలు ఇళ్లకు వెళ్లారని, అక్కడి నుంచి వచ్చాక వారి ఆరోగ్య పరిస్థితి క్షీణించిందన్నారు. కురుపాం గురుకుల పాఠశాలలో 38 మందికి పచ్చకామెర్లు తీవ్రంగా ఉన్నాయని చెప్పారు. వైద్య బృందం కురుపాం గ్రామంలో నీటి నమూనాలను సేకరించిందని, పీడియాట్రిక్ వైద్యులు బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు.


# ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో పిడుగులతో వర్షం

**హెచ్చరిక జారీ చేసిన విపత్తు నిర్వహణ సంస్థ**

**పలు జిల్లాల్లో వర్షంతో ఏరులైన వరద**

**తిరుమలలో భారీ వర్షం.. తడిసి ముద్దయిన భక్తులు**

**పీలేరులో అత్యధిక వర్షపాతం నమోదు**



**అమరావతి, అక్టోబర్4(నినాదం):** ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. విజయనగరం, విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో పాటు భారీ వర్షాలు పడే అవకాశముందని రెడ్ అలర్ట్, అల్లూరి జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. గంటకు 50 నుంచి 60 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నాగావళి నది ఉధృతి వల్ల పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ డివిజన్, జియ్యమ్మవలస మండలం బాసంగి నిర్వాసిత గ్రామం ముంపునకు గురైంది. దీంతో ఇళ్లు, పాఠశాల తరగతి గదుల్లో నీరు చేరి గ్రామస్థులు నానా అవస్థలు పడుతున్నారు. ఏటా వర్షాకాలంలో ఇదే పరిస్థితియ నెలకొంటోంది అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరి సమస్యలు తెలుసుకోడానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, అధికారులు నిర్వాసిత గ్రామాలను పరిశీలించారు. శ్రీకాకుళం జిల్లాలో భారీ వర్షాలకు నాగావళి నది ఉప్పొంగింది. సిగడం మండలంలోని బొడ్డేపల్లి రైల్వే అండర్‌పాస్‌లోకి భారీగా వరద నీరు చేరింది. దీంతో శ్రీకాకుళం–తాడివలస వెళుతున్న ఓ ఆర్టీసీ బస్సు వరద నీటిలో చిక్కుకుంది. బస్సు ఇంజిన్ ఎంతకీ స్టార్ట్ అవకపోవడంతో జేసీబీ సాయంతో బస్సును వరద నీటి నుంచి బయటకు తీశారు. బస్సులోని ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఏటా వర్షాకాలంలో రైల్వే అండర్‌పాస్ లోకి వరద నీరు చేరుతోందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైల్వే అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వరద ప్రవాహం ఊరును చుట్టుముట్టడంతో రాకపోకలు సాగించేందుకు ఆ గ్రామస్థులకు తాడే దిక్కైంది. తీవ్ర వాయుగుండం ప్రభావంతో శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలంలో కురిసిన భారీ వర్షాలతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వరద ప్రవాహంతో శివరాంపురం గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకుంది. రోడ్డుపై భారీగా వరద నీరు చేరడంతో.. స్థానికులు తాడు సాయంతో వరదలో ఈదుకుంటూ ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు. తిరుపతి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పలుచోట్ల రహదారులు జలమయం అయ్యాయి. మధురానగర్, సత్యనారాయణపురం, అశోక్ నగర్, ఎమ్మార్ పల్లి, వైకుంఠపురం, వెస్ట్ చర్చి, ఎన్టీఆర్ కూడలి, కొర్లగుంట, లీలామహల్ కూడలితో పాటు పలు ప్రాంతాల్లో వర్షపు నీరు రోడ్లపైకి చేరింది. పలుచోట్ల మ్యాన్‌హోల్స్ పొంగడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షానికి కాలువలు పొంగి పొర్లుతున్నాయి. తిరుమలలో శనివారం వేకువజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. దీంతో భక్తులు ఇక్కట్లు పడుతున్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన వాన రావటంతో దర్శనానంతరం గదులు, లడ్డూ విక్రయాశాలకు వెళ్లేందుకు భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. వర్ష ప్రభావంతో తిరుమల కొండపై చలి తీవ్రత పెరిగింది. అన్నమయ్య జిల్లా పీలేరులో శనివారం భారీ వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని లోతట్టుప్రాంతాలు జలమయం అయ్యాయి. ఆర్టీసీ బస్టాండ్‌లోకి భారీగా వరద నీరు చేరింది. బస్టాండ్ ఆవరణలో మోకాళ్ల లోతు వరకు వాన నీరు చేరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్లాట్‌ఫారాల్లోకి సైతం వాన నీరు చేరింది. దీంతో ప్రయాణికులు కుర్చీల్లో కూర్చోలేకపోతున్నారు. శనివారం ఉదయం పీలేరు పట్టణంలో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## భారీగా నకిలీ మద్యం తయారీ గుట్టురట్టు

**దాడులుచేసి తయారీ కేంద్రం గుర్తింపు**

**రూ.1.75 కోట్ల విలువైన నకిలీ మద్యం స్వాధీనం**

**నిర్వాహకులపై కేసులు నమోదు**



**మదనపల్లి, అక్టోబర్4(నినాదం):** అన్నమయ్య జిల్లా ములకల చెరువులో నకిలీ మద్యం తయారు చేస్తున్న ముఠాను పోలీసులు గుర్తించారు. భారీ ఎత్తున మద్యం తయారు చేస్తున్న యూనిట్‌ను పట్టుకున్నారు. నకిలీ మద్యంతో రెడీగా ఉన్న వాహనాన్ని సీజ్ చేశారు. సీసాల మీద ఉన్న లేబుళ్లను స్కాన్ చేయడంతో.. అక్రమ మద్యం తయారీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అధికారులు గత నాలుగు రోజులుగా నిఘా ఉంచి దాడులు నిర్వహించారు. ఈ క్రమంలోనే దాడులు నిర్వహించి.. రూ.1.75 కోట్ల విలువైన నకిలీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కడప ప్రొహిబిషన్, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన జనార్దన్‌రావు, అతని అనుచరుడు రాజు కలిసి ములకలచెరువు కనుగొండ ఆర్చి ప్రాంతంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని నకిలీ మద్యం తయారు చేస్తున్నారు. పలు ప్రభుత్వ మద్యం దుకాణాలు సహా.. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వ ధర కంటే తక్కువకే ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పెద్దతిప్ప సముద్రం మండలంలో ఇటీవల జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా నకిలీ మద్యం తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకున్నారు. 15 వేల నకిలీ మద్యం సీసాలు, 1,050 లీటర్ల స్పిరిట్ క్యాన్లు, 1,500 లీటర్ల ÷–లబెండ్(తయారైన నకిలీ మద్యం), 10 వేల ఖాళీ మద్యం బాటిళ్లు, మూతలు, స్టిక్కర్లు, తయారీ పరికరాలు, ఇతర సామగ్రితోపాటు సరఫరాకు వినియోగిస్తున్న వాహనాన్ని సీజ్ చేశారు. తమిళనాడులోని కృష్ణగిరికి చెందిన మరిమారన్, తిరుపత్తూరుకు చెందిన సురేశ్, సూర్య, ఆనందన్, ఒడిశా బ్రహ్మపుర్‌కు చెందిన ఆనంద్ దాస్, మిథున్, విశాఖపట్నానికి చెందిన సయ్యద్ అలీ, వాహన డ్రైవర్ బాలరాజును అదుపులోకి తీసుకున్నారు. నకిలీ మద్యం కలిగి ఉన్న బెల్ట్ షాపు నిర్వాహకుడు, రంగసముద్రానికి చెందిన నాగరాజు, పెద్దతిప్ప సముద్రంలోని మద్యం దుకాణ నిర్వాహకుడు కట్టా సురేంద్రనాయుడును అరెస్టు చేశారు. జనార్దన్‌రావు, రాజు, ములకల చెరువులోని రాక్ స్టార్ మద్యం దుకాణ నిర్వాహకుడు రాజేశ్ తదితరులపైనా కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

## కదిరిలో 'దృశ్యం' తరహా కేసు.. వీడిన మిస్టరీ



**కదిరి, అక్టోబర్4(నినాదం):** తన కూతురితో పాటు తనపైనా కన్నేసిన ఓ మృగాన్ని భార్య కడతేరిస్తే.. ఆ మృతదేహం ఆనవాలు కూడా దొరక్కుండా మాయం చేస్తాడు ఓ భర్త. అటుపై ఈ కేసులో కుటుంబాన్ని రక్షించుకునేందుకు అతగాడు చేసే ప్రయత్నాల ఆధారంగా అటు మలయాళం, ఇటు తెలుగు, మిగతా భాషల్లోనూ సస్పెన్స్ థ్రిల్లర్‌గా 'దృశ్యం' సిరీస్ అలరిస్తూ వస్తోంది. తాజాగా ఒరిజినల్ లాంగ్వేజ్‌లో మూడో పార్ట్ షూటింగ్ కూడా మొదలైంది. అయితే.. ఈ సినిమా స్ఫూర్తితో చాలా నేరాలు జరగడమూ చూశాం. తాజాగా శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలోనూ ఈ తరహాలో జరిగిన ఓ నేరాన్ని పోలీసులు ఎట్టకేలకు ఛేధించగలిగారు. తన భార్య పట్ల అనుచితంగా ప్రవర్తించాడని ఓ వ్యక్తిని హత్య చేసి ఆ శవాన్ని కనపడకుండా చేశారు ఇక్కడ. వివరాల్లోకి వెళ్తే.. అల్లుగుండుకు చెందిన అమర్నాథ్ మిస్సింగ్ కేసు రెండేళ్ల తర్వాత సాల్వ్ అయ్యింది. తన భర్త, అతని ఇద్దరు స్నేహితుల సాయంతో ఓ మహిళ అతన్ని హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. అమర్నాథ్ తనను అసభ్యంగా ఫొటోలు తీసి బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడనే ఆమె రగిలిపోయింది. విషయాన్ని తన భర్త దాదా పీర్‌కు చెప్పి వాపోయింది. దీంతో.. అమర్నాథ్‌పై కోపంతో రగిలిపోయిన దాదా పీర్.. స్నేహితులు సాధిక్, యాసిన్‌లతో కలిసి అమర్నాథ్‌ను హతమార్చాడు. ఆపై మృతదేహాన్ని చెర్లోపల్లి రిజర్వాయర్‌లో పడేశాడు. తాజాగా కేసు మిస్టరీని ఛేధించిన పోలీసులు.. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించిన అదనపు సమాచారం అందాల్సి ఉంది.

## టీటీడీ అధ్వర్యంలో పవిత్రోత్సవాలు.. ఘనంగా అంకురార్పణ

**తిరుమల, అక్టోబర్4(నినాదం):** రేపటి నుంచి అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం పట్టాభిరామ స్వామి ఆలయంలో వార్షిక పవిత్రోత్సవాలు వైభంగా జరగనున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈ ఉత్సవాలకు శుక్రవారం అంకురార్పణ చేపట్టారు. ఆదివారం పవిత్ర ప్రతిష్ఠ, స్నపన తిరుమంజనం, సోమవారం పవిత్ర సమర్పణ, మంగళవారం మహా పూర్ణాహుతి, చక్రస్నానం నిర్వహించనున్నారు. అనంతరం తిరుచ్చి వీధి ఉత్సవం చేపట్టనున్నారు. ఈ పవిత్రోత్సవాల్లో పాల్గొనే భక్తులు ఒక టిక్కెట్టుకు రూ.300 చెల్లించాల్సి ఉంటుందని, ఇద్దరికి అనుమతి జారీ చేయనున్నారు.



## మెగా చెక్కులో కనిపించని పవన్ ఫొటో..

**టీడీపీ, జనసేన నేతల ఘర్షణ**

**అంబేద్కర్ కోనసీమ జిల్లా, అక్టోబర్4(నినాదం):** అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. టీడీపీ, జనసేన నేతల మధ్య ఘర్షణ చెలరేగింది. ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని కూటమి నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ హాజరయ్యారు. అయితే ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ నేతలు ఘర్షణకు దిగారు. రవాణా శాఖ అధికారులు ముద్రించిన కరపత్రం, మెగా చెక్కులో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫొటో జనసేన నాయకులు ఆందోళకు దిగారు. ఎమ్మెల్యే ఎదుటే గొడవకు దిగారు. పోలీసులు రంగంలోకి దిగి ఇరువర్గాలకు సర్దిచెప్పారు. అయితే పవన్ ఫొటో లేకపోవడాన్ని జనసేన నాయకులు జీర్ణించుకోలేకపోయారు. పవన్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు.




## ఆటో మీద చలాన్లు ఉంటే డబ్బులు వేయరా?

**మాజీ మంత్రి పేర్ని నాని**




**కృష్ణా జిల్లా, అక్టోబర్4(నినాదం):** ఎన్నికల్లో ఇచ్చిన సూపర్–6 హామీలకు తూట్లు పొడిచారంటూ చంద్రబాబు, పవన్, లోకేష్‌లపై మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. శనివారం ఆయన మచిలిపట్నంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఆర్టీసీ డ్రైవర్లకు ఎన్నో హామీలిచ్చారు.. ఇప్పుడు చేతులెత్తేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలప్పుడు రాష్ట్రవాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అన్నారు.. ఇప్పుడు జిల్లా సరిహద్దులు దాటడానికి వీల్లేదంటున్నారు" అంటూ చంద్రబాబు సర్కార్‌పై నిప్పులు చెరిగారు. మహిళలకు ఫ్రీ బస్సు అని చెప్పి చంద్రబాబు మోసం చేశాడంటూ పేర్ని నాని నిలదీశారు. చంద్రబాబు ఆటో డ్రైవర్లకు సాధికారిత సంస్థ ఏర్పాటు చేస్తామన్నారు? ఏమైంది?. ఆటో డ్రైవర్లకు రూ. 10 లక్షల ప్రమాద బీమా చేస్తామన్నారు, చేశారా?. ఆటో డ్రైవర్ల పిల్లల చదువులకు రుణాలు ఇప్పిస్తావన్నారు, ఇచ్చారా?. ఆటో మీద చలాన్లు ఉంటే డబ్బులు వేయరా?" అంటూ పేర్ని నాని ప్రశ్నలు గుప్పించారు. చంద్రబాబు, పవన్, లోకేష్ ముగ్గురూ కలిసి మూడు ఖాకీ చొక్కాలేశారు. ఆటో డ్రైవర్ సేవలో పేరుతో డ్రైవర్లకు డబ్బులేశామని చెబుతున్నారు. ఎన్నికల్లో రాష్ట్రమంతా మహిళలకు బస్సు ప్రయాణం ఫ్రీ అన్నారు. ఎవరైనా అడిగితే నా పేరు చెప్పండని చంద్రబాబు చెప్పాడు. ఎవరైనా ప్రశ్నిస్తే తోలు తీస్తామన్నారు. ఏడాదైనా ఫ్రీ బస్సు ఇవ్వకపోవడంతో విమర్శల పాలయ్యారు. వైఎస్ జగన్, ప్రజలు, ప్రతిపక్షాల దెబ్బకు చంద్రబాబు ప్రభుత్వం దిగొచ్చింది. ఫ్రీ బస్సులో జిల్లాల సరిహద్దులు దాటడానికి వీల్లేదని సాక్షాత్తూ మంత్రులే చెప్పారు. తీవ్ర వ్యతిరేకత రావడంతో పల్లె వెలుగులో రాష్ట్రమంతా తిరగొచ్చని ప్రకటించారు. బస్సులను తగ్గించేశారు. చంద్రబాబు దెబ్బకు ఆటోవాళ్లంతా రోడ్డెక్కారు. ఎన్నికల్లో ఊకదంపుడు ప్రసంగం చేసిన చంద్రబాబు, పవన్‌ను నిలదీశారు. 2,90,669 మంది ఆటో డ్రైవర్లకు 436 కోట్లు వేశామని చంద్రబాబు చెబుతున్నాడు. భూ ప్రపంచం మీద తనే ఆటో డ్రైవర్లను ఆదుకున్నానని బిల్డప్ ఇచ్చాడు. చంద్రబాబు స్పీచ్ దెబ్బకు ఆటో డ్రైవర్లకు చెవుల వెంట రక్తం ఒక్కటే తక్కువ. ఆటో వాళ్ల కోసం యాప్ పెడతా.. కంట్రోల్ రూమ్ పెడతానంటున్నాడు. ఆటో, క్యాబ్, మ్యాక్సి క్యాబ్ డ్రైవర్లకు పండగే పండగ అని చంద్రబాబు చెబుతున్నాడు. చంద్రబాబు తీరు సినిమాలో బ్రహ్మానందం క్యామెడీ సీన్‌లా ఉంది. ..వాహనమిత్ర పథకం ప్రారంభించింది వైఎస్ జగన్. పాదయాత్రలో వైఎస్ జగన్ ఆటో డ్రైవర్ల కష్టాలు తెలుసుకున్నారు. మచిలీపట్నంలో ఆటో డ్రైవర్ల సమస్యలు స్వయంగా విన్నారు. తమకు ఏడాదికి పది వేలైనా ఇవ్వమని ఆటో డ్రైవర్లు అడిగారు. సొంతంగా ఆటో కొనుక్కుని నడుపుకుంటున్న వారికి 10 వేలు ఇస్తామని ఏలూరు వేదికగా ప్రకటించారు. జగన్ సీఎం అయిన వెంటనే 2 లక్షల 36 వేల మందికి వాహనమిత్ర ఇచ్చారు. ఎన్నికల సంవత్సరం కూడా వైఎస్ జగన్ 2 లక్షల 75 వేల మందికి వాహన మిత్ర ఇచ్చారు. ఇప్పుడు జగన్ కంటే చంద్రబాబు కేవలం 14 వేల మందికి మాత్రమే అదనంగా ఇచ్చారు. చంద్రబాబు మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్ల కోసం చాలా చెప్పాడు..డ్రైవర్లను ఓనర్లు చేసేస్తామన్నాడు. బ్యాడ్జి కలిగిన ప్రతీ ఆటో, ట్యాక్సి డ్రైవర్లు, హెవీ లైసెన్స్ కలిగిన ప్రతి లారీ, టిప్పర్ డ్రైవర్లకు ఏటా 15 వేలు ఇస్తామని చెప్పారు. మీరు చెప్పినట్లు ప్రతి డ్రైవర్‌కి రూ.15 వేలు ఇచ్చారా?. ఏ ఒక్క ఆటో డ్రైవర్‌కైనా 4 లక్షల రుణం ఇప్పించారా? ఆటో డ్రైవర్లకు బీమా కల్పించారా?. ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు .. చేశారా?. చలాన్లు ఉంటే డబ్బులు వేయరా?. 15 వేలు ఇవ్వడానికి సవాలక్ష ఆంక్షలు పెడతారా?. 13 లక్షల మంది లైసెన్స్ ఉన్న ఆటో డ్రైవర్లు ఉన్నారని లోకేష్ యువగళంలో చెప్పారు. ఈ రెండేళ్లలో లైసెన్సులున్న వాళ్లు పెరగరా? బ్యాడ్జి కలిగిన ప్రతీ ఒక్కరికి ఇస్తామన్నారు.. ఇచ్చారా?. ఈ రోజు మోసం.. దగా చేసి పండుగ చేసుకోమంటున్నారు. వైఎస్ జగన్ ఒక్క షరతు కూడా పెట్టకుండా వాహనమిత్ర ఇచ్చారు. 2019 ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాటను జగన్ నిలబెట్టుకున్నారు. కానీ చంద్రబాబు, పవన్, లోకేష్ మీ మ్యానిఫెస్టోలో ఏం చెప్పారు?. ఇప్పుడు ఏం చేశారు?. ఈ రోజు జరిగింది ఆటో డ్రైవర్ల సేవ కాదు.. దగా. మీ మామ ఎన్టీఆర్‌కు ఏం చేశారో.. ఆటో డ్రైవర్లకు కూడా అదే చేశారు. ఒక సంవత్సరం ఎగ్గొట్టి.. ఇప్పుడు కబుర్లు చెబుతున్నారు. రోడ్లన్నీ వేసేశామంటున్న చంద్రబాబుకు ఇదే నా సవాల్. ఆటో ఎక్కి రండి.. బందరు వస్తారా..? అవనిగడ్డ వస్తారా?. కైకలూరు వస్తారా?. గుడివాడ వస్తారా?. ఆటోలో రండి గోతులున్న రోడ్లు మీకు చూపిస్తాం. ఆటోలో ప్రయాణించిన మీరు బందరు ఆసుపత్రిలో చేరడం ఖాయం. లోకేష్ సిగ్గు లేకుండా మహిళా ఆటోడ్రైవర్లతో బూతులు మాట్లాడుతున్నాడు. ఈ రోజు ఆటో డ్రైవర్లందరినీ వంచన చేశారు" అంటూ పేర్ని నాని దుయ్యబట్టారు.

## కరూర్ లాంటి ఘటనలు ఆపలేమా ?



సంపాదకీయం

దేశంలో రాజకీయ పార్టీల కార్యకలాపాలు నానాటికీ శృతి మించుతున్నాయి. ప్రజల ప్రాణాలంటే లెక్క లేకుండా పోయింది. ప్రజలను ఏమార్చడం, సెంటిమెంట్లను రెచ్చగొట్టడం, అధికారం సంపాదించడం అలవాటు చేసుకున్నారు. ఈ క్రమంలో రాజకీయ పార్టీల విన్యాసాలు ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నాయి. కరూర్ ఘటనపై మద్రాస్ హైకోర్టు సిట్‌ను వేసింది. దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలికి తీసినా అందుకు కారకులైన ఆ పార్టీ వారిమీద ఎలాంటి చర్యలు ఉంటాయన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. గతంలో ఇలాంటి ఘటనలు చూశాం. ఎపిలో చంద్రబాబు హయాంలో గోదావరి పుష్కరాల సందర్భంగా పదుల సంఖ్యలో చనిపోయారు. జగన్ మొన్నటికి మొన్నర్యాలీలో ఒకరిద్దరు చనిపోయారు. రాజకీయ నేతల హత్యలుగా వీటిని పరిగణించి చర్యలు తీసుకుని ఉంటే కరూర్ ఘటన జరిగివుండేది కాదు. భారీగా బహిరంగ సభలు నిర్వహించడం, ర్యాలీలు చేపట్టడం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయి. అయినా ఆయా పార్ఈల నేతల్లో కించిత్తు కూడా పశ్చాత్తాపం లేదు. తమిళనాడు కరూర్‌లో టివికె నాయకుడు, సినీ నటుడు విజయ్ సభలో చోటుచేసుకున్న మహా విషాదం మాటలకందనిది. నిర్వాహకుల భద్రతా లోపాలే తొక్కిసలాటగా మారి 41 మంది ప్రాణాలను బలిగొనడం ఏమాత్రం క్షంతవ్యం కాదు. ఇలాంటి ర్యాలీలు చేపట్టి ఏం ఉద్ధరిస్తారన్నది ప్రజలు కూడా ఆలోచించాలి. వీరంతా మన ఓట్లను కొల్లగొట్టే యంత్రాలని గుర్తించాలి. మనదగ్గర ఓటు ఆయుధం ఉందని గుర్తించి మసలుకోవాలి. నటుడు విజయ్‌ను చూడడానికి వచ్చిన 41మంది చనిపోతే ఆ కుటుంబాలు ఏం కావాలి. తీవ్రంగా గాయపడిన 80 మందిలో ఐదుగురి పరిస్థితి నేటికీ విషమంగానే ఉంది. ప్రాణాలు కోల్పోయిన, గాయపడిన వారంతా అణగారిన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారే. వారిని ఆదుకునేందుకు ఎలాంటి ప్రణాళిక ఉందో చెప్పడం లేదు. వారి కుటుంబాలకు భరోసా ఎవరు ఇస్తారో చెప్పడం లేదు. పోలీసులు ఇలాంటి ర్యాలీలకు అనుమతి ఇచ్చేముందు ఎందుకు ఆలోచించరన్నది కూడా ముఖ్యమే. హీరో విజయ్ వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల కోసం ఈ నెల 13 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వీకెండ్ రోడ్ షోలు ప్రారంభించారు. విజయ్ ను చూసేందుకు అత్యధిక సంఖ్యలో సభలకు తరలివస్తున్నారు. వారికి తగిన భద్రత కల్పించడం, వారు ఇళ్లకు క్షేమంగా చేరుకునేలా ఏర్పాట్లు చేయడం నిర్వాహకుల బాధ్యత. అలాంటి బాధ్యతలను గాలికి వదిలేయడంతో తొక్కిసలాట ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తమ పార్టీపై పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారంటూ టివికె పార్టీ చేస్తున్న వాదనలో నిజం లేదు. ఎందుకంటే ఇలాంటి ర్యాలీలు నిర్వహించి ఏం చేస్తారన్నది చెప్పాలి. తగిన భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని, ఆస్తుల విధ్వంసం చేస్తున్న వారిపై నిర్వాహకులకు నియంత్రణ ఉండటం లేదంటూ తమిళనాడు ప్రభుత్వం మద్రాసు హైకోర్టులో నాలుగు రోజుల క్రితమే వాదనలు వినిపించాయి. ఆస్తినష్టం జరగకుండా ముందస్తుగా సభల నిర్వాహకుల నుంచి డిపాజిట్లు వసూలు చేయాలంటూ హైకోర్టు ఆదేశించింది. బహిరంగ సభలు, ఊరేగింపులు తదితర సందర్భాల్లో మార్గదర్శకాలపై నివేదిక సమర్పించాలంటూ ధర్మాసనం ఆదేశించినా, సరైన జాగ్రత్తలు తీసుకోలేదనడానికి కరూర్ ఉదంతమే సాక్ష్యం. కరూరులో అభిమానులు రాత్రి 7.30 గంటలకు విజయ్ వచ్చేవరకూ ఎండలో, కనీసం తాగునీళ్లిచ్చే దిక్కులేక, ఆహారం లేక అలమటించాల్సి వచ్చింది. 10 వేల మంది సభకు వస్తారని నిర్వాహకులు అనుమతి తీసుకుని, 30 వేల మందికిపైనే మూడు జిల్లాల నుంచి సమీకరించారు. విజయ్ ను దగ్గర నుంచి చూడాలంటూ కొందరు అభిమానులు చెట్టు ఎక్కగా, ఆ చెట్టు కొమ్మ విరిగిపడటమే తొక్కిసలాటకు కారణమని చెబుతున్నారు. నీరసంగా ఉన్న అభిమానుల కోసం విజరు తన కాన్వాయ్ నుంచి నీళ్ల సీసాలు విసరడం, కొందరు అత్యుత్సాహంతో కాన్వాయ్ వద్దకు తోసుకెళ్లడమూ గందరగోళానికి కారణమైందంటున్నారు. భారీ సంఖ్యలో అభిమానులు చేరుకోవడం, నిర్వాహకులు, స్థానిక అధికారుల మధ్య గందరగోళం, నిర్వహణాలోపమే ఘటనకు ప్రధాన కారణం. వెనువెంటనే సంఘటనా స్థలానికి సిఎం వచ్చి, పరామర్శించడం, ప్రభుత్వ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించడం, మృతదేహాలకు వెంటనే పోస్టుమార్టం నిర్వహించి కుటుంబాలకు అందించడం, నష్టపరిహారం ప్రకటించడం ఉపశమనం కలిగించేవే! రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటిస్తోంది. పరిహారం ప్రకటించిన విజయ్ బాధిత కుటుంబాలను పరామర్శించ కుండా వెనుదిరగడమూ చర్చనీయాంశమైంది. దీనిని మద్రాస్ హైకోర్టు కూడా తప్పు పట్టింది. ఇక వారే సిబిఐ విచారణ కోరడం మరీ దారుణం. ఆయన కానీ, వారి పార్టీ నాయకులు గానీ క్షతగాత్రులకు వైద్యమందించిన ఆసుపత్రులకైనా వెళ్లకపోవడం శోచనీయం. రాజకీయ సభలైనా, మతపరమైనవైనా, ఏ కార్యక్రమమైనా? అక్కడికి వచ్చే ప్రజల ప్రాణాలను కాపాడి, క్షేమంగా ఇళ్లకు చేర్చాల్సిన బాధ్యత నిర్వాహకులదే. ఇరుకుగా ఉండే ప్రదేశాలను జనాకర్షణ కలిగిన నేతల భారీ సభల కోసం, రోడ్‌షోల కోసం వినియోగించకుండా, విశాల ప్రదేశాల్లోనే సభలు నిర్వహించేలా చూడటం అవసరం. పదుల సంఖ్యలో అమాయక ప్రజల మరణానికి కారణమైన ఇటువంటి తొక్కిసలాట ఘటనల సందర్భంగా జరిగిన నిర్వహణ వైఫల్యాలు, పాలనా యంత్రాంగం లోపాలు వంటివి సమీక్షించి, తగు చర్యలు తీసుకోవడం ద్వారా ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. మద్రాస్ హైకోర్టు సూచనల మేరకు ఇలాంటి ర్యాలీలపై నిషేధం విధించాలి. అప్పుడే కొంతవరకైనా మేలు కలుగుతుంది. జనాలు కూడా వేలం వెర్రిలాగా ర్యాలీలకు, సభలకు వెళ్లకుండా ఉండడం కూడా మంచిది.



# ట్రంప్ చర్యలతో అప్రమత్తంగా ఉండాల్సిందే

### ప్రత్యమ్నాయ రంగాలపై దృష్టి సారించాలి

### చైనాకు విమాన సర్వీసుల ప్రారంభం శుభసూచకం

**న్యూఢిల్లీ, అక్టోబర్4(నినాదం):** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పుణ్యమా అని అనేక అనూహ్య ఘటనలు జరుగుతున్నాయి. ముఖ్యంగా భారత్ అనేక పాఠాలు నేర్చుకోవాల్సి ఉంది. ట్రంప్ ఏ రోజు ఎలాంటి ఆంక్షలు తెస్తారో తెలియకుండా ఉంది. మేకిన్ ఇండియా అంటున్న భారత్ ప్రధాని అందుకు తగ్గట్లుగా కార్యాచరణకు దిగాలి. స్వయం సమృద్ధి సాధించేలా ప్రయత్నాలు ప్రారంభించాలి. ముఖ్యంగా యువత ఊనైపుణ్యాలకు పదను పెట్టాలి. ఇకపోతే దాదాపు ఐదేళ్ల తర్వాత అక్టోబర్ 26 నుండి భారత్– చైనాల మధ్య విమాన రాకపోకల పున:ప్రారంభానికి కేంద్రం గ్రీన్ సిగల్ ఇచ్చింది. ఈ విషయాన్ని తాజాగా ఓ సీనియర్ ప్రభుత్వాధికారి వెల్లడించారు. శీతాకాలం ప్రారంభమయ్యే కాలంలో భారత్– చైనాల మధ్య నేరుగా విమాన రాకపోకల్ని అక్టోబర్ 26 నుండి పున:ప్రారంభించడానికి అంగీకరించినట్లు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది. మరోవైపు అక్టోబర్ 26 నుండి కోల్‌కతా– గ్వాంగ్‌జౌ రోజువారీ సేవలను ప్రారంభించనున్నట్లు ఇండిగో విమానయాన సంస్థ తెలిపింది. ఇరు దేశాల మధ్య నియంత్రణ ఆమోదాలు అమల్లోకి వచ్చిన తర్వాత



న్యూఢిల్లీ నుండి చైనాకు రోజువారీ విమాన సేవలను అందుబాటులోకి తేనున్నట్లు ఇండిగో తెలిపింది. చైనా సదరన్ ఎయిర్‌లైన్స్, సిచువాన్ ఎయిర్‌లైన్స్‌లు కార్గో విమానాలకు అనుమతి కోరాయి. భారతీయ విమానయాన సంస్థలు ఇరు దేశాల మధ్య సేవల్ని కొనసాగించడానికి ఒప్పందానికి కట్టుబడి ఉన్నాయి. ప్రస్తుత ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం ఆరు గమ్యస్థానాలకు చేరుకోవడానికి వీలుకల్పిస్తుంది. అయితే వారంలో 42 విమానాల కంటే ఎక్కువ నడపకూడదని ఒప్పందంలో ఉంది. చైనా విమానాలు ప్రతివారం 42 విమానాలను నడుపుతున్నాయి. వాటిలో ఎయిర్ చైనా (బీజింగ్– ముంబై) వారానికి నాలుగుసార్లు, బీజింగ్ –ఢిల్లీకి ఐదుసార్లు సార్లు ప్రయాణీకుల రాకపోకల్ని కొనసాగిస్తున్నాయి. చైనా సదరన్ ఎయిర్‌లైన్స్ ఢిల్లీ–గ్వాంగ్‌జౌకు రోజుకు రెండుసార్లు సర్వీసుల్ని కొనసాగిస్తుంది. చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ వారానికి ఎనిమిది, వాటిలో రోజువారీ ఢిల్లీ– షాంఘై విమానాలను నడుపుతుంది. షాన్డాంగ్ ఎయిర్‌లైన్స్ కున్మింగ్ నుండి ఢిల్లీకి వారానికి నాలుగుసార్లు విమానాలను నడుపుతుంది. రువాండాకు చెందిన రువాండ్ ఎయిర్‌లైన్స్ కూడా వారానికి మూడుసార్లు గ్వాంగ్జౌ– ముంబైల మధ్య విమాన సర్వీసుల్ని కొనసాగిస్తుంది. భారతీయ విమానయాన సంస్థల్లో ఒకటైన ఎయిర్ ఇండియా న్యూఢిల్లీ నుండి వారానికి ఐదుసార్లు షాంఘైకి విమానాలను నడుపుతుంది. ఇండిగో కూడా చెంగ్డు– ఢిల్లీ, గ్వాంగ్జౌ– కోల్‌కతాల మధ్య రోజువారీ విమానలను నడిపింది. ఈ నేపథ్యంలో ప్రయాణీకుల, కార్గో విమానాల కోసం ఐదు చైనా ఎయిర్‌లైన్స్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ)ని సంప్రదించాయి. ఊగా, విమానాల రాకపోకలు పున:ప్రారంభించడానికి ఇక ఆలస్యం చేయకూడదని భారత్– చైనా నేతలు కోరుకుంటున్నారని ప్రభుత్వాధికారి పేర్కొన్నారు. ఇక ఇరు దేశాల మధ్య సంబంధాలు బలోపేతం చేసుకోవడానికి, ప్రభుత్వ వ్యూహంలో భాగంగా ఈ సంవత్సరం ప్రారంభం నుండి రెండు దేశాలు సాంకేతికస్థాయి చర్చలు జరుపుతున్నాయని, ఇందులో విమాన సేవా ఒప్పందం కూడా ఉందని భారత విదేశాంగశాఖ గురువారం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఇండిగోతోపాటు, ఎయిర్ ఇండియా కూడా ఈ ఏడాది చివరి నుంచి షాంఘైకి విమాన సర్వీసులను ప్రారంభించాలని యోచిస్తోంది. ఇక ఆకాశ విమానయాన సంస్థ కూడా అదే ఆలోచనలో ఉంది. చైనా నుంచి భారత్‌కు చేరే ప్రయాణీకుల కోసం చైనా కూడా షాంఘై –ఢిల్లీ (వారానికి ఐదు విమానాలు) విమాన సర్వీసులను ప్రారంభించింది. వీటికి డిజిసిఎ అనుమతినిచ్చింది. ప్రయాణీకుల విభాగంలో ఎయిర్ చైనా, షాన్డాంగ్‌లు దరఖాస్తు చేసుకున్నాయి. వీటితోపాటు ఇతర విమానయాన సంస్థలు కూడా దరఖాస్తు చేసుకున్నాయి.

# దగ్గు సిరప్‌ల దారుణం

### కేసన్స్ ఔషధాలపై నిషేధం

### దర్యాప్తునకు ఆదేశించిన రాజస్థాన్ ప్రభుత్వం

**జైపూర్, అక్టోబర్4(నినాదం):** కలుషితమైన దగ్గు సిరప్‌ల వల్ల మధ్యప్రదేశ్‌లో 9 మంది, రాజస్థాన్‌లో ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. దీంతో దేశవ్యాప్తంగా దగ్గుమందులపై ఆందోళన మొదలయ్యింది. అయితే తమ మందుల్లో విషకారకాలు లేవని సదరు ఫార్మా సంస్థ ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాజస్థాన్ ప్రభుత్వం నాణ్యతా ప్రమాణాలు పాటించని మందుల కంపెనీపై చర్యలు తీసుకుంది. జైపూర్‌కి చెందిన




కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసిన మందుల

పంపిణీని ప్రభుత్వం నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ స్పందించారు. చిన్నారుల మృతుల ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలని, తదనుగుణంగా వారిపై కఠినమైన చర్యల్ని తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఈ సమస్యపై విచారణకు ఆయన నిపుణుల కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ ఘటనపై ఆ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖా మంత్రి గజేంద్ర సింగ్ కూడా విచారణకు ఆదేశించారు. ఈ కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసే 19 మందుల సరఫరాను తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వైద్య–ఆరోగ్య శాఖ నిలిపివేసిందని అధికారులు తెలిపారు. దీంతోపాటు డెక్స్ట్రోమెథోర్ఫాన్ కలిగిన అన్ని ఇతర దగ్గు సిరప్‌ల పంపిణీని కూడా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిలిపివేశారు. అక్రమ పద్ధతిలో ఔషధ ప్రమాణాలను నిర్ణయించే పక్రియను ప్రభావితం చేశారనే ఆరోపణలపై ఆ కంపెనీ డ్రగ్ కంట్రోలర్ రాజారామ్ శర్మను వైద్య ఆరోగ్య శాఖ సస్పెండ్ చేసింది. నాలుగు సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లలకు డెక్స్ట్రోమెథోర్ఫాన్ సిరప్ ఇవ్వకూడదని కేంద్ర ప్రభుత్వం 2021లో అడ్వైజరీ జారీ చేసిందని తాజాగా వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గాయత్రి రాథోడ్ తెలిపారు. ఇదిలా ఉండగా.. కేసన్స్ ఫార్మా కంపెనీ నాణ్యతా ప్రమాణాలను పాటించదని రాజస్థాన్ మెడికల్ సర్వీసెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఆర్ఎంఎస్‌సిఎల్) గతంలోనే నిర్ధారించింది. 2012లో పదివేలకు పైగా కేసన్స్ ఫార్మా ఔషధాల నమూనాలను పరీక్షిస్తే.. వాటిలో 42 మందుల తయారీలో నాణ్యతా ప్రమాణాలను పాటించలేని ఆర్ఎంసిఎస్‌సిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ పుఖ్రాజ్ సేన్ తెలిపారు.

# భాగ్‌సవారితో ముగిసిన బ్రహ్మోత్సవ వేడుక

### ఏటా మరుసటి రోజు నిర్వహించడం ఆనవాయితీ

**తిరుమల, అక్టోబర్ 4(నినాదం):** వేంకటేశ్వర స్వామివారికి తిరుమలలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా పూర్తయ్యాయి. ఈ క్రమంలో నిర్వహించే అనేకానేక ఉత్సవాలలో ఒకటైన భాగ్ సవారి ఉత్సవం శుక్రవారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన మరుసటిరోజు 'భాగ్‌సవారి' ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. పురాణ ప్రాశస్త్యం నేపథ్యంలో స్వామివారి భక్తాగ్రేసరుడైన శ్రీఅనంతాళ్వారుల భక్తిని పరీక్షించ డానికి శ్రీదేవి సమేతంగా స్వామివారు అనంతాళ్వారు పూదోటకు మానవ రూపంలో విచ్చేస్తారు. తన పూదోటలో పూలు కోస్తున్న అమ్మవారిని అనంతాళ్వా రువారు అశ్వత్థ వృక్షానికి బంధిస్తాడు. అయితే స్వామి వారిని పట్టుకోబోగా అప్రదక్షణ దిశలో పారిపోయి ఆలయంలో ప్రవేశించి మాయమైపోతారు. అనంతరం అనంతాళ్వారులు తన భక్తిని పరీక్షించడానికి విచ్చేసినది సాక్షాత్తు స్వామివారేనని విషయం గ్రహించి పశ్చాత్తాపపడుతాడు. వెంటనే అమ్మవారిని బంధీనుండి విముక్తురాలుని చేసి, పూల బుట్టలో కూర్చోబెట్టి స్వయంగా స్వామివారి చెంతకు చేరవేస్తాడు. తన భక్తునియొక్క భక్తికి మెచ్చి స్వామివారు అతని కోరిక మేరకు బ్రహ్మోత్సవాల మరునాడు తాను అనంతాళ్వారుల తోటలోనికి అప్రదక్షణంగా విచ్చేసి తిరిగి ఆలయంలోనికి ప్రవేశిస్తానని అభయ మిచ్చాడు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఈ 'భాగ్‌సవారి' ఉత్సవం ఆద్యంతం ఆసక్తికరంగా



సాగింది. స్వామివారు సాయంత్రం 4 గంటలకు వైభవోత్సవ మండపం నుండి బయలుదేరి అప్రదక్షిణంగా అనంతాళ్వారు తోటకు చేరి అక్కడ ప్రత్యేక పూజలందుకొని తిరిగి ఆలయంలోనికి ప్రవేశించడంతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది. అంతకుముందు శ్రీవారి ఆలయానికి నైరుతి దిశగా ఉన్న పురుశైవారి తోటలో అనంతాళ్వారు వంశీకులు భాగ్‌సవారి ఉత్సవం సందర్భంగా నాళాయరా దివ్య ప్రబంధం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఇతర ఆలయ అధికారులు, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.

### జపాన్ తొలి మహిళా ప్రధానిగా తకైచి



**న్యూఢిల్లీ,అక్టోబర్4(నినాదం):** జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు. తాజా రాజకీయ పరిస్థితుల్లో ఆమె ఎన్నిక లాంఛనమే కానుంది. పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలిగా సనై తకైచి ఎన్నికయ్యారు. ఈక్రమంలో తదుపరి ప్రధానిగా తకైచి బాధ్యతలు తీసుకునేందుకు మార్గం సుగమమైంది. దీంతో జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు. ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంటు ఎగువ సభలో అధికార పార్టీ మెజార్టీని సాధించలేకపోయింది. దీనికి ముందు దిగువ సభలో కూడా మెజార్టీ కోల్పో యింది. దీంతో ఇషిబాపై ఒత్తిడి పెరగ్గా.. ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈక్రమంలోనే శనివారం పార్టీలో ఎన్నికలు జరగ్గా.. మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమితో పాటు మరో ముగ్గురు అభ్యర్థులను ఓడించి తకైచి విజయం సాధించారు. ఇక, దేశ తదుపరి ప్రధానిని ఎన్నుకునేందుకు జపాన్ పార్లమెంటు అక్టోబరు 15న ఓటింగ్ నిర్వహించను న్నట్లు ప్రముఖ వార్తా సంస్థ తెలిపింది.

# బోధన ఒక వృత్తి కాదు, జీవన విధానం

(అక్టోబర్ 5, ప్రపంచం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా)

అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రత గలది. ఈ వృత్తి లో వున్న గౌరవం,అంకిత భావం మరే వృత్తి లో లేదు. సమాజానికి స్ఫూర్తి మార్గ దర్శి ఉపాధ్యాయుడే. బోధన ఒక వృత్తి కాదని, జీవన ధర్మం లేదా ఒక జీవన విధానమని మన ప్రధాని నరేంద్ర మోడీజీ చాలా సందర్భాల్లో అంటుంటారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మార్పులకు అనుగుణంగా అర్థం చేసుకొని కొత్త తరాన్ని సిద్ధం చేయడం, మార్గనిర్దేశం చేయడం ఉపాధ్యాయులదే. దేశానికి సంబంధించిన విష యాలపై, సమస్యలపై విమర్శ నాత్మకంగా ఆలోచిం చేలా విద్యార్థులను ప్రోత్సహించేది ఉపాధ్యాయులే అందుకే సమాజంలో ఉపాధ్యాయ వర్గానికి అదిక గౌరవం ఉంటుంది. ఉపాధ్యాయుల సంకల్పం చిత్తశుద్ధి సమాజానికి పునాది. జ్ఞానం మరియు జ్ఞానం యొక్క నిజమైన చిహ్నం, ఉపాధ్యాయులు అయినందునే విద్యార్థులను వారి భవిష్యత్తు కోసం పోషించు కుంటారు, సిద్ధం చేస్తారు. అజ్ఞానం వల్ల చీకటి పడిన ప్రపంచానికి జ్ఞానమనే కాంతికి మూలం. విద్యార్థుల జీవితాల్లో మరియు సమాజ నిర్మాణంలో ఇంత కీలకమైన పాత్ర పోషిస్తారు కాబట్టే సంవత్సరానికి ఒక్కసారైనా కృతజ్ఞతలు చెప్పడం కర్తవ్యం. అందుకే ఉపాధ్యాయ దినోత్సవం ప్రతి సంవ త్సరం ప్రపంచానికి తెలిసేవిధంగా అక్టోబర్ 5వ తేదీన ప్ర పంచ ఉపాధ్యాయ దినోత్స వం నిర్వహిస్తున్నారు. అంతర్జా తీయ ఉపాధ్యాయ దినోత్సవం 1994 సంవత్సరం నుండి ప్రారంభిం చబడింది.



ఐక్యరాజ్యసమితి అనుబంధ విభాగమైన విద్య, శాస్త్రీయ, మరియు సాంస్కృతిక సంస్థ ,(యునెస్కో) 1966 లో ఉపాధ్యాయ దినోత్సవం గురించి సిఫార్సు చేసింది. ఉపాధ్యాయుల గురించి ప్రపంచంలో మంచి అవగాహన కల్పించుటకు, విద్యార్థులు సమాజాభి వృద్ధిలో వారి పాత్ర తెలియజేయుటకు ప్రతి సంవత్సరం వేరు వేరు ఇతివృత్తాల పై దృష్టి పెడుతూ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం ప్రపంచ విద్యా వేత్తలను అభినందించడం, అంచనా వేయడం మరియు మెరుగుపరచడం పై దృష్టి సారిస్తుంది. యునెస్కో సిఫార్సుల ప్రకారం హక్కులు మరియు బాధ్యతలు తదుపరి ఉపాధ్యాయుల నియామకం, ఉపాధి, బోధనాభ్యసన పరిస్థితుల ప్రమాణాలకు సంబంధించి నిర్దేశించి డం జరుగుతుంది. ప్రపంచ బోధకులను గుర్తించడం, మూల్యాంకనం చేయడం, మెరుగుపరచడం,కేంద్రీకరించడం మరియు అధ్యాపకులలో గుర్తించబడిన సమస్యలను, బోధన అభ్యసన ప్రక్రియ ను పరిగణలోకి తీసుకోవడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. అందుకే 19వ శతాబ్దంలో వివిధ దేశాల్లో వివిధ తేదీల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరుపుకుంటారు. ఉదాహరణకు భారతదేశంలో మాజీ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుం టారు. గురుపౌర్ణమి రోజున కూడా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరుపుకుంటు న్నారు. ఆస్ట్రేలి యాలో అక్టోబర్ చివరి శుక్రవారం. అర్జెంటీనాలో సెప్టెంబర్ 11 న జరుపుకుంటారు. అల్బేనియా లో మార్చి 7న, అల్జీరియాలో ఫిబ్రవరి 28 న అర్జెంటీనాలో సెప్టెంబర్ 11 న భూటాన్ లో మే 2వ తేదీన. బ్రెజిల్ లో అక్టోబర్ 15 న ఇలా ప్రపంచంలోని వివిధ దేశాలు ఆయా దేశాల ప్రత్యేక తలను బట్టి ఉపాధ్యా య దినోత్సవాన్ని జరుపుకుంతు న్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం జరుపుకునే ఈ వేడుకలు ఏదో ఒక ఇతివృత్తంగా జరుపుతారు. ఉదాహరణకు 1996 లో స్వేచ్ఛ లో బోధన యొక్క గుర్తు, 1996 లో ఉన్నత విద్యా బోధన, సిబ్బంది స్థితి. 2018లో విద్యా హక్కు–యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ , ఈ అంశం ద్వారా శిక్షణ పొందిన మరియు అర్హత గల ఉపాధ్యాయులు లేకుండా విద్యపై హక్కులను సాధించలేము అని చెప్పింది. 2019 సంవత్సరంలో ఎంగేజ్మెంట్ టీచర్స్ అనే థీమ్ తో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. 2025 లో సహకార వృత్తిగా భోదనను పునర్నిమియించడం థీమ్ గా జరుపుకుంటారు కరోనా సందర్భంగా 2020లో ప్రపంచవ్యాప్తంగా విద్యారంగం సంక్షోభానికి దారితీసింది... విద్య యొక్క భవిష్యత్తు మరియు బోధన వృత్తిని రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది. ఇలాంటి సవాళ్లను ఎదుర్కొంటూనే ప్రపంచవ్యాప్తంగా విద్యావంతులు సమాజాన్ని గౌరవించడానికి బోధకులను ప్రోత్సహించడానికి మరియు భవిష్యత్తు యుగాల అవసరాలు తీర్చేవిధంగా ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా ప్రజలు సహకారం అందించి నప్పుడే విద్యా రంగానికి పూర్వవైభవం వస్తుందని చెప్పవచ్చును.. ఆ దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ లో విద్యా రంగానికి అదిక నిధులు కేటాయించడం చేయాలి. ఉపాధ్యాయుల యొక్క గౌరవం ని మరింతగా పెంచాలి. వారు ఎదుర్కొం టున్న సమస్యలను తక్షణమే పరిష్కరించడం జరగాలి. సమాజానికి మార్గదర్శి ఉపాధ్యాయుడే అనే విశయం అక్షర సత్యం.

–కామిడి సతీష్ రెడ్డి జయశంకర్
భూపాలపల్లి జిల్లా
9848445134

## 'గురు'కులం



రేపటి యువతరం నిర్మాతలు
నేటి నవతరం దారి దీపాలు !
చిన్నారుల మనో వికారాలకు..
లేపనం అద్దే గురు వైద్యులు !


నైతికతకు పట్టం కట్టే పుణ్యాత్ములు..
మూర్తిమత్వాన్ని పండించే రైతులు !
వ్యక్తిత్వాన్ని నిర్మించే ఇంజనీర్లు..
న్యాయాన్ని స్థాపించే లాయర్లు !

బెత్తెం వాతలతో తప్పులను సవరించే..
సున్నితమైన మనసున్న మాస్టార్లు !
అపాయాలకు ఉపాయాలు చెప్పే..
మహోపాధ్యాయ మానవోత్తములు !

సద్బుద్ధి విలువల మొక్కల్ని..
చిన్నారుల మనో మడుల్లో నాటి..
అజ్ఞాన తెగులు పురుగుల నిర్మూలనకు..
జ్ఞానరసాన్ని పిచికారీ చేసే తోటమాలి !

- మధుపాళీ
9949700037

# అవన్నీ హార్ట్ఎటాక్ సంకేతాలే...!





**గత కొన్ని సంవత్సరాల నుంచి గుండెపోటు కేసులు భారీగా పెరుగుతున్నాయి.. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా.. అందరూ గుండెపోటుకు గురవుతుండటం ఆందోళన కలిగిస్తోంది..అంటు వ్యాధులతో పాటు, అత్యధిక మరణాలకు కారణమయ్యే వ్యాధులు క్యాన్సర్ - గుండెపోటు.. అయితే.. గుండెపోటుకు కొన్ని రోజులు లేదా నెలల ముందు మైనర్ గుండెపోటు సంభవిస్తుందని వైద్యులు చెబుతున్నారు.. అందరికీ దాని గురించి చాలా తక్కువగా తెలుసు.. అయితే, కొన్ని లక్షణాలను ముందుగానే గుర్తిస్తే, మైనర్ దాడి పెద్ద గుండెపోటుగా మారకుండా నిరోధించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. చిన్నపాటి గుండెపోటును నాన్-ఎస్టి ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్‌ఫార్క్షన్ అంటారు. ఇది గుండె కండరాలకు రక్త సరఫరా తగ్గినప్పుడు సంభవించే తీవ్రమైన గుండెపోటు.. అయినప్పటికీ తీవ్రత కొంచెం తక్కువగా ఉండవచ్చు.. . ఛాతీ నొప్పి, శ్వాసలో ఇబ్బంది, వికారం, చెమటలు పట్టడం, అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇది చిన్న పాటి గుండెపోటు అయినప్పటికీ, దీనిని తీవ్రమైనదిగా మారకముందే.. వెంటనే వైద్య సహాయం తీసుకోవడం చాలా ముఖ్యం.**

సామాన్యుల మనస్సులలో తలెత్తే ప్రశ్న ఏమిటంటే, మైనర్ గుండెపోటు అంటే ఏమిటి.. అది పెద్ద గుండెపోటుకు దారి తీస్తుందా..? ఇది అంత ప్రమాదకరమా? రాజీవ్ గాంధీ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అజిత్ జైన్ దీనిని సవివరంగా వివరించారు.డాక్టర్ జైన్ వివరిస్తూ, మైనర్ హార్ట్ ఎటాక్ ని వైద్యపరంగా చీూజువీ× (నాన్-ఎస్‌టి ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్) అని పిలుస్తారు. ఈ స్థితిలో, గుండె ధమనులు పూర్తిగా మూసుకుపోవు.. కానీ పాక్షికంగా మాత్రమే మూసుకుపోతాయి. దీని అర్థం గుండెకు రక్తం, ఆక్సిజన్ ప్రవాహం కొంతవరకు కొనసాగుతుంది.. కానీ తగినంతగా ఉండదు. అందుకే లక్షణాలు పెద్ద హార్ట్ ఎటాక్ లాగా తీవ్రంగా ఉండవు.. అయినప్పటికీ దానిని విస్మరించకూడదు.. అంటూ తెలిపారు.

ఎడమ చేయి-దవడలో నొప్పి

ప్రజలు తరచుగా దవడ నొప్పి గురించి ఫిర్యాదు చేస్తారు.. కానీ వారు దానిని దంత సమస్యగా భావించి తరచుగా విస్మరిస్తారు. అయితే, ఇది అలా ఉండకూడదు. మీ ఎడమ చేయి -దవడలో నొప్పిని అనుభవిస్తే, ఇవి చిన్న గుండెపోటుకు సంకేతాలు. నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఆసుపత్రికి వెళ్లి వైద్య సహాయం తీసుకోండి. ఇంకా, మైనర్ హార్ట్ ఎటాక్ (చిన్నపాటి గుండెపోటు) కు సంకేతంగా ఉండే కొన్ని లక్షణాలు ఈ కింది విధంగా ఉంటాయి..

**మైనర్ హార్ట్ ఎటాక్ లక్షణాలు**

మైనర్ గుండెపోటు లక్షణాలు తరచుగా తేలికపాటివి.. ప్రజలు వాటిని సాధారణ అలసట లేదా గ్యాస్ సమస్యలు అని భావించి విస్మరిస్తారు. శ్రద్ధ వహించాల్సిన కొన్ని సాధారణ లక్షణాలు ఏమిటో తెలుసుకుందాం..

ఛాతీలో నీరసంగా లేదా ఒత్తిడి లాంటి నొప్పి
శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది
అలసట - బలహీనత
చేతులు, భుజాలు, మెడ లేదా వీపులో తేలికపాటి నొప్పి
చెమటలు పట్టడం లేదా విశ్రాంతి లేకపోవడం

మైనర్ గుండెపోటు ఎంత ప్రమాదకరం?

మైనర్ గుండెపోటును ప్రమాదకరమైనదిగా పరిగణిస్తారు.. ఎందుకంటే ఇది రాబోయే గుండెపోటుకు హెచ్చరిక సంకేతంగా పనిచేస్తుంది. మైనర్ గుండెపోటులక్షణాలను గుర్తించడం వలన ప్రాణాలను కాపాడవచ్చు.. సకాలంలో చికిత్స, రోగ నిర్ధారణను అనుమతిస్తుంది. ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే, ఆకస్మిక గుండెపోటు సంభవించి.. మరణానికి కూడా దారితీయవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**ఈ చిట్కాలు పాటించండి..**

నూనె - ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తగ్గించండి.. ఎక్కువ పండ్లు - కూరగాయలు తినండి.

రోజూ తేలికపాటి వ్యాయామం లేదా నడక గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గుండె జబ్బులకు స్థిరమైన ఒత్తిడి ఒక ప్రధాన కారణం.. కాబట్టి యోగా - ధ్యానం అలవాటు చేసుకోండి.ధూమపానం - మద్యం మానుకోండి.. ఇవి గుండె ఆరోగ్యానికి అత్యంత హాని కలిగిస్తాయి. మీకు ఏమైనా ఆరోగ్య సమస్యలుంటే.. వెంటనే వైద్య నిపుణులు సంప్రదించి చికిత్స పొందడం ముఖ్యం..

# డయాబెటిస్ రోగులు కొబ్బరి నీళ్లు తాగొచ్చా..?



కొబ్బరి నీరు ప్రకృతి ప్రసాదించిన వరం.. దీనిని ఆయుర్వేదంలో సహజ ఔషధంగా పరిగణిస్తారు. ఇది ఆరోగ్యానికి మేలు చేసే అద్భుతమైన, రుచికరమైన సహజ పానీయం.కొబ్బరి నీరులో తక్కువ కేలరీలు, ఎలక్ట్రోలైట్లు (పొటాషియం, సోడియం, కాల్షియం, మెగ్నీషియం) పుష్కలంగా కలిగి ఉంటాయి.. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేయడంతోపాటు.. తక్షణ శక్తినిస్తుంది.. ఇంకా రిఫ్రెష్‌గా మారుస్తుంది.. కొబ్బరి నీటిలో యాంటీఆక్సిడెంట్లు సైతం పుష్కలంగా ఉంటాయి.. అందుకే.. ఇది ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తుం ది..కొబ్బరినీరు జీర్ణవ్యవస్థకు ప్రయోజనకరంగా ఉంటుంది.. అందుకే దీనిని రోగులకు ఒక వరంలా భావిస్తారు. జ్వరం, వాంతులు లేదా విరేచనాలు వంటి సమస్యలు వచ్చినప్పుడు, శరీరంలో నీరు - ఖనిజాలు తగ్గిపోతాయి. అలాంటి సమయాల్లో, కొబ్బరి నీరు శరీరానికి తక్షణమే శక్తినిస్తుంది.. ఇంకా నిర్జలీకర ణాన్ని తగ్గిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. శరీరాన్ని చల్లబరుస్తుంది.

**డయాబెటిస్ రోగులు కొబ్బరి నీళ్లు తాగొచ్చా..?**

మధుమేహ వ్యాధిగ్రస్తులు కొబ్బరినీరు సురక్షితంగా తీసుకోవచ్చు.. ఎందుకంటే ఇది చాలా తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది.. రక్తంలో చక్కెరలో ఆకస్మిక పెరుగుదలకు కారణం కాదని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు.. అయినప్పటికీ, కొబ్బరి నీటిలో సహజ చక్కెరలు ఉండటం వల్ల మధుమేహం ఉన్నవారు లేదా వృద్ధులు కొబ్బరి నీరు తాగే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది..

**గుండెకు మేలు..**

కొబ్బరి నీరు గుండె రోగులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.. ఎందుకంటే ఇది కొలెస్ట్రాల్ లేనిది - సమతుల్య హృదయ స్పందనను నిర్వహిస్తుంది. ఇందులో ఉండే పొటాషియం అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇంకా, ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది.. శక్తి ఉత్పత్తి ప్రక్రియను బలపరుస్తుంది.

**రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది..**

కొబ్బరి నీరు ఆమ్లత్వం, గ్యాస్ లేదా గుండెల్లో మంటతో బాధపడేవారికి గొప్ప ఉపశమనం కలిగిస్తుంది. ఇది కడుపును చల్లబరుస్తుంది.. ఆమ్లతను సమతుల్యం చేస్తుంది. ఇది చర్మ పరిస్థితులకు కూడా ప్రభావవంతంగా ఉంటుంది. కొబ్బరి నీళ్ళు తాగడం.. చర్మానికి పూయడం వల్ల మొటిమలు, దద్దుర్లు లేదా దురదలకు ప్రయోజనకరంగా ఉంటుంది. కొబ్బరి నీళ్లలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి.. ఇంకా రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. అందుకే దీనిని సహజ డీటాక్స్ వాటర్ అని కూడా పిలుస్తారు.

**రోజూ 1 నుండి 2 కప్పుల కొబ్బరి నీళ్ళు తాగండి ..**

రోజూ 1 నుండి 2 కప్పుల కొబ్బరి నీళ్ళు తాగితే సరిపోతుంది. ఉదయం ఖాళీ కడుపుతో దీన్ని తాగడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.. జ్వరం లేదా వాంతులు మరియు విరేచనాలు అయినప్పుడు, ప్రతి 3-4 గంటలకు ఒకసారి తీసుకోవడం మంచిది. వ్యాయామం తర్వాత ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుకోవడానికి కూడా ఇది అనువైనది.మూత్రపిండాలలో పొటాషియం ఎక్కువగా ఉన్న రోగులు పరిమిత పరిమాణంలో తీసుకోవాలి.. రక్తంలో చక్కెర స్థాయిలు చాలా అసమతుల్యంగా ఉన్నవారు.

## నినాదం మార్కెట్

### జస్ట్ రూ.50 వేల పెట్టుబడి..

# నెలకు లక్ష సంపాదన!



చిన్న పెట్టుబడితో చక్కటి వ్యాపారం ప్రారం భించాలి అనుకుంటున్నారా? ఓ మంచి బిజినెస్ గురించి ఇప్పుడు మనం తెలుసు కుందాం.. ఈ బిజినెస్ తక్కువ పెట్టుబడితో ప్రారంభించడం ద్వారా మంచి ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.

**ఇంతకీ ఆ బిజినెస్ ఏంటంటే..?** ప్రస్తుత కాలంలో యువతరం ఎక్కువగా కొత్త కొత్త రుచులను తినడానికి ఇష్టపడుతున్నారు. అలాంటి వారి కోసం ఓ మంచి ఫుడ్ బిజినెస్ గురించి ఇప్పుడు మనం తెలుసు కుందాం. అదే Waffle బిజినెస్. దీని గురించి చాలా తక్కువ మందికి తెలిసి ఉంటుంది. కానీ ఈ మధ్యకాలంలో యువతరం వీటిని తినేందుకు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. Waffle అనేది ఒక టేస్టీ డెసర్ట్ అని చెప్పవచ్చు. దీని రుచి చాలా తియ్యగా స్వీట్ లాగా ఉంటుంది. దీన్ని తయారు చేసే విధానం కూడా చాలా సింపుల్‌గా ఉంటుంది.

**పెట్టుబడి ఎంత అవుతుంది?**

ఈ బిజినెస్ కోసం మీరు కనీస పెట్టుబడిగా రూ.50,000 పెట్టాలి. దీన్ని మీరు స్ట్రీట్ ఫుడ్ తరహాలో తయారు చేసుకోవచ్చు. ఫుడ్ ట్రక్ ద్వారా కూడా ఈ బిజినెస్ చేయవచ్చు. అయితే మీరు ఎంపిక చేసుకున్న లోకేషన్ కాలేజీలు, ఐటీ కంపెనీలు, స్కూల్స్, షాపింగ్ మాల్స్, పార్కులు సమీపంలో ఉన్నట్లయితే చక్కగా సేల్ అవుతుంది.

**ఎలాంటి ఎక్విప్మెంట్ తీసుకోవాలి?**

వాఫెల్ మేకర్ మెషిన్, మిక్సర్, మిక్సింగ్ బౌల్స్, కూలింగ్ ర్యాక్, సర్వింగ్ ప్లేట్స్ అవసరం అవుతాయి. ఇక ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. మీరు పెద్ద మొత్తంలో ఈ బిజినెస్ ప్రారంబి స్తున్నట్లయితే, ఒక షాపును రెంట్ తీసుకో వడం ద్వారా ప్రారంభించవచ్చు.

**Waffle మెనూ ఎలా తయారు చేసుకోవాలి?**


చాక్లెట్ వాఫెల్, స్ట్రాబెర్రీ వాఫెల్, నూటెల్లా, ఐస్‌క్రీమ్ కాంబినేషన్స్, హనీ, సావరీ వాఫెల్స్ కు మంచి డిమాండ్ ఉంటుంది. వీలైతే మీరు Waffle ఎలా తయారు చేయాలో శిక్షణ పొందడం ద్వారా మంచి ప్రావీణ్యం లభిస్తుంది. Waffle తయారీ కోసం ఆన్ లైన్ ద్వారా కూడా నేర్చుకోవచ్చు.

**వాఫెల్ మీద ఎంత లాభం వస్తుంది....**

సాధారణంగా ఒక వాఫెల్ తయారీకి అయ్యే ఖర్చు సుమారు రూ.30 మాత్రమే. దీన్ని మీరు రూ.120 నుంచి రూ.150 వరకు విక్రయించుకునే అవకాశం ఉంది. అయితే ఇందులో వెరైటీని బట్టి మీ పెట్టుబడి ఖర్చు పెరుగుతుంది. మీరు రోజుకు కనీసం 50 వాఫెల్స్ అమ్మినట్లయితే రూ.5000 వరకు సంపాదించే అవకాశం ఉంది. ఈ లెక్కన చూస్తే నెలకు కనీసం ఒక లక్ష రూపాయల వరకూ సంపాదించే అవకాశం ఉంటుంది. ఆన్లైన్ ద్వారా కూడా ఆర్డర్లను పొందవచ్చు. లేదా క్యాటరింగ్ సర్వీసుల ద్వారా ఆర్డర్లను పొంది వివాహాది శుభకార్యాలలో వాఫెల్ కౌంటర్ పెట్టి చక్కటి ఆదాయం పొంద వచ్చు.

## పర్సనల్ లోన్‌పై ఏ బ్యాంక్‌లో

# వడ్డీ తక్కువంటే..?



డబ్బులు ఎవరికి వద్దు చెప్పండి..? ప్రతి ఒక్కరికి అవసరమే. ఎందుకంటే.. ఏదో ఒక అవసరం ఉండనే ఉంటుంది. పాపం చాలా మంది అత్యవసరమై అధిక వడ్డీలకు అప్పులు తీసుకుంటూ ఉంటారు.మరి ఈ నెలలో అవసరాలు తీర్చుకోవడానికి ఎవరైనా పర్సనల్ లోన్ కోసం చూస్తుంటే.. తొందరపడకండి. ఏ బ్యాంక్‌లో ఎంత వడ్డీ ఉంది? ఈఎంఐ ఎంత పడుతుంది? ప్రాసెస్ ఫీజులు ఏమైనా ఉన్నాయా? అని పూర్తిగా తెలుసుకొని అప్పుడు తీసుకోండి. అయితే ప్రస్తుతానికి కొన్ని ప్రముఖ బ్యాంక్‌లు పర్సనల్ లోన్స్‌పై ఎంత వడ్డీ ఛార్జ్ చేస్తున్నాయో తెలుసుకుందాం..

**ప్రభుత్వ బ్యాంకులు**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా : ఈ అతిపెద్ద ప్రభుత్వ బ్యాంక్ ఏడాది 10.05 నుండి 15.05 శాతం వరకు వడ్డీని వసూలు చేస్తోంది. ఈ రేట్లు 15 ఆగస్టు 2025 నుండి అమల్లోకి వచ్చాయి. పర్సనల్ లోన్ పై ప్రాసెసింగ్ ఛార్జీలు రూ.1,000 నుంచి రూ.15,000 వరకు ఉంటాయి. మనం తీసుకునే లోన్ మొత్తంపై అది ఆధారపడి ఉంటుంది.

**బ్యాంక్ ఆఫ్ బరోడా:** ఈ ప్రభుత్వ బ్యాంకు సంవత్సరానికి 10.40 శాతం నుండి 15.75 శాతం వరకు వడ్డీని వసూలు చేస్తుంది.

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా:** ఇది పర్సనల్ లోన్లపై సంవత్సరానికి 10.75 శాతం నుండి 14.45 శాతం వరకు వడ్డీని వసూలు చేస్తుంది.

**ప్రైవేట్ బ్యాంకులు**

**హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్:** ఈ ప్రైవేట్ రంగ బ్యాంకు సంవత్సరానికి 9.99 శాతం నుంచి 24 శాతం వరకు వడ్డీని వసూలు చేస్తోంది. అలాగే రూ.6,500 ప్రాసెసింగ్ ఛార్జీలతో పాటు దానిపై జీఎస్టీని వసూలు చేస్తుంది.

**ఐసీఐసీఐ బ్యాంక్:** అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంక్ అయిన ఐసీఐసీఐ సంవత్సరానికి 10.60 శాతం నుంచి 16.50 శాతం వడ్డీని వసూలు చేస్తోంది. ప్రాసెసింగ్ ఛార్జీలు రుణ మొత్తంలో 2 శాతం వరకు ఉంటుంది. ఇతర వర్తించే పన్నులు ఉంటాయి.

**కోటక్ మహీంద్రా బ్యాంక్:** వడ్డీ రేటు ఛార్జీలు సంవత్సరానికి 9.98 శాతం నుండి ప్రారంభమ వుతాయి. ప్రాసెసింగ్ ఫీజు 5 శాతం వరకు ఉంటుంది. ఇతర పన్నులు అదనం.

**ఫెడరల్ బ్యాంక్:** ఇది సంవత్సరానికి 11.99 నుండి 18.99 శాతం వరకు వడ్డీని వసూలు చేస్తుంది. ప్రాసెసింగ్ ఛార్జీలు సంవత్సరానికి 3 శాతం వరకు ఉంటాయి.

## క్రెడిట్ కార్డు

# రివార్డు పాయింట్లను ఎలా వాడాలో తెలుసా?



క్రెడిట్ కార్డులను తెలివిగా వాడుకోవడం ద్వారా వీలైనన్ని ఎక్కువ రివార్డు పాయింట్లు సంపాదిం చొచ్చు. చాలా క్రెడిట్ కార్డు కంపెనీలు ఇతర సంస్థలతో కలిసి రివార్డు పాయింట్ల పేరుతో ఆఫర్లు అందిస్తుంటాయి. వీటి సాయంతో గిఫ్ట్ వోచర్లు, ట్రావెల్ టికెట్లు, రెస్టారెంట్లలో డిస్కౌంట్లు లాంటివి పొం దొచ్చు. కొన్ని కార్డులు పెట్రో ల్ బంకుల కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చు కుని రివార్డు పాయింట్లు అందజేస్తాయి. అలాగే కొన్ని రివార్డు పాయింట్లతో ఫ్లైట్ టికెట్స్‌లో డిస్కౌంట్స్, డీటీహెచ్ రీచార్జ్, హోటల్ బుకిం గ్స్.. వంటి బెనిఫిట్స్ కూడా పొందొచ్చు.

**టైం లిమిట్**

వాడకాన్ని బట్టి క్రెడిట్ కార్డులో రివార్డు పాయింట్లు వచ్చి చేరుతుంటాయి. అయితే ఈ రివార్డు పాయింట్లు వాడుకునేందుకు కూడా కొంత గడువు ఉంటుంది. టైం లిమిట్ దాటితే రివార్డు పాయింట్లు వేస్ట్ అవుతాయి. అందుకే ఎన్ని రివార్డు పాయింట్లు ఉన్నాయి? వాటిని ఎక్కడ ఉపయోగించొచ్చు? ఎప్పటి వరకూ వాడుకోవచ్చు? అనే విషయాలు తరచూ చెక్ చేసుకుంటుండాలి. కొన్ని కంపెనీలు బోనస్ రివార్డు పాయింట్లు ఇస్తుంటాయి. గడువులో మొత్తం పాయింట్లు ఉపయోగిస్తే బోనస్ పాయింట్లు కూడా యాడ్ అవుతాయి.

**రిడీమ్ వాల్యూ**

క్రెడిట్ కార్డు రివార్డు పాయింట్లకు రిడీమ్ వాల్యూ ఉంటుంది. ఇది కొనే వస్తువుని బట్టి మారుతుంటుంది. అంటే రివార్డు పాయిం ట్లను వాడుకుని ఒక వస్తువు కొనుగోలు చేసేటప్పుడు ఒక రివార్డ్ పాయింట్ విలువ 20 పైసలుగా ఉంటే, వేరే వస్తువు కొనేటప్పుడు అదే పాయింట్ విలువ 50 పైసలు ఉండొచ్చు. కొన్ని కంపెనీలు ప్రతి 2000 పాయింట్లను రూ. 500 గా పరిగణిస్తాయి. ఇలా వాడే చోటు, వస్తువు, సర్వీస్, కార్డు రకాన్ని బట్టి రివార్డు పాయింట్ల విలువ మారుతూ ఉంటుంది.

**ఇవి కూడా**

రివార్డు పాయింట్లను వాడేముందు వాటికి ఎక్కడ, ఎప్పుడు, ఎంత వాల్యూ లభిస్తుందో తెలుసుకుని వాడడం మంచిది. రివార్డు పాయిం ట్ల గురించి పూర్తి వివరాలు తెలుసుకునేందుకు క్రెడిట్ కార్డు కంపెనీ వెబ్‌సైట్లు చెక్ చేయొచ్చు.

### అరట్టైలో వాట్సాప్‌కు లేని

## 5 అద్భుత ఫీచర్లు తెలుసా?




జోహో కంపెనీ తయారుచేసిన 'అరట్టై' అనే మెసేజింగ్ యాప్ ను వాట్సాప్ కు ప్రత్యామ్నాయంగా భారతీయ యాప్ గా చూస్తున్నారు. గోప్యత, భద్రత, కొన్ని ప్రత్యేక ఫీచర్ల విషయంలో ఈ రెండు యాప్ ల మధ్య తేడాలు ఉన్నాయి.

**ముఖ్యమైన తేడాలు ఏమిటంటే:**

**ప్రకటనలు లేవు:** వాట్సాప్ ప్రకటనల ద్వారా డబ్బు సంపాదిస్తుంది. అందుకే ఇటీవల అప్ డేట్స్ ట్యాబ్ లో ప్రకటనలు చూపించడం మొదలుపెట్టింది. కానీ, అరట్టైలో ఎటువంటి ప్రకటనలు ఉండవు.

'పాకెట్' ఫీచర్: అరట్టైలో 'పాకెట్' అనే కొత్త ఫీచర్ ఉంది. దీనిలో ముఖ్యమైన మెసేజ్ లు, లింక్ లు, ఫొటోలు, రిమైండర్లను ఒక ప్రత్యేక ప్రైవేట్ స్థలంలో దాచుకోవచ్చు. దీనివల్ల వాట్సాప్ లో మనం తరచుగా మనకు మనమే మెసేజ్ పంపుకునే అవసరం ఉండదు.

డేటా భద్రత: అరట్టై యాప్ లో మీ డేటా మొత్తం భారతదేశంలోని సర్వర్లలోనే భద్రపరుస్తారు. దీని వలన మీ వ్యక్తిగత సమాచారంపై **మీకు ఎక్కువ నియంత్రణ ఉంటుంది.**

మల్టీ-డివైస్ సపోర్ట్: అరట్టై యాప్ ఆండ్రాయిడ్, ఐఓఎస్, విండోస్, మ్యాక్ఓఎస్, లైనక్స్ వంటి అనేక రకాల పరికరాల్లో ఒకేసారి ఎటువంటి ఇబ్బంది లేకుండా పనిచేస్తుంది.

**వీడియో మీటింగ్స్:** వృత్తి నిపుణుల కోసం, అరట్టైలో వేరే యాప్ అవసరం లేకుండా వీడియో కాన్ఫరెన్స్ లలో నేరుగా చేరే సౌలభ్యం ఉంది.వాట్సాప్ కు కోట్లాది మంది యూజర్లు ఉండటం వలన అరట్టై దానిని పూర్తిగా అధిగమించడం కష్టమే. అయినప్పటికీ, అరట్టై తక్కువ కాలంలోనే 10 లక్షలకు పైగా డౌన్ లోడ్ లు సాధించడం, యాప్ స్టోర్ లో టాప్ లో నిలవడం చూస్తుంటే, గోప్యతను కోరుకునే వారికి ఇది భారతదేశంలో ఒక మంచి ప్రత్యామ్నాయంగా మారే అవకాశం ఉంది.

## ప్రతి నెలా రూ.11 వేల పెట్టుబడి..

### -రిస్క్ లేకుండా రూ.90 లక్షలు మీ సొంతం!

కొంతమంది దగ్గర కొంత డబ్బు ఉంటుంది. దాంతో వ్యాపారం చేయొచ్చు. కానీ, అది సక్సెస్ అయితే ఓకే, లేదంటే అంతా పోతుంది. అదే డబ్బును ఎవరికైనా వడ్డీకి ఇవ్వొచ్చు వాళ్లు చెప్పిన టైమ్‌కి తిరిగి ఇస్తే ఓకే, లేదంటే అసలు రావడం కూడా కష్టమే. పోని ల్యాండ్ కొనొచ్చు.. భవిష్యత్తులో దానికి ధర పెరిగితే ఓకే అలా కాకుండా కబ్జాకు గురైనా, హైడ్రా లాంటి వాటిలో పోయినా డబ్బంతా పోయినట్టే. ఇలా ప్రతి మార్గంలో రిస్క్ అనేది కచ్చితంగా ఉంది. అలా కాకుండా ఏ మత్రం రిస్క్ లేకుండా మీ డబ్బు పెరిగి ఏకంగా 90 లక్షలు మీ చేతికి వస్తే ఎలా ఉంటుంది. సూపర్ కదా.. మరి అలాంటి అస్సలు రిస్క్ లేని స్కీమ్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

**పోస్టాఫీస్ పీపీఎఫ్ స్కీమ్..** పెట్టుబడికి పూర్తి హామీతో కూడిన గ్యారెంటీ రిటర్న్లు అందించే అద్భుతమైన స్కీమ్. చాలా మంది తమ రిటైర్మెంట్ ప్లానింగ్ కోసం పీపీఎఫ్ ఒక మంచి పెట్టుబడి ఎంపికగా భావిస్తున్నారు. సేఫ్ రిటర్న్ కోరుకునేవారికి ఈ స్మాల్ సేవింగ్స్ స్కీమ్ బెస్ట్ అని చెప్పాలి. ప్రతి మూడు నెలలకు కేంద్ర ప్రభుత్వం వీటి వడ్డీ రేట్లు మారుస్తూ ఉంటుంది.

## ఎమ్మెల్యేకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 4 (నినాదం) :** విజయదశమి పర్వదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద ను జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, విజయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విజయదశమి పండుగ చెడు పై మంచి గెలుపును సూచించే శుభదినమని, ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజ కవర్గం వేగంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారా నికి ఎల్లప్పుడూ ముందుండే వివేకానంద సేవలు ఆదర్శప్రాయమని వారు కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద కూడా అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియ జేస్తూ, ప్రజల ఆశీస్సులతోనే ఈ స్థాయికి చేరుకున్నానని, ఇకముందు మరింత ఉత్సాహంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమానగల్ తహసీల్దార్ మహమ్మద్ ఫయాంఖాద్రికు శుభాకాంక్షలు



**మహేశ్వరం అక్టోబర్ 4( నినాదం):** విజయదశమి పర్వదినం సందర్భంగా తహసిల్దార్ మహమ్మద్ ఫయాం ఖాద్రికు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ మనీ సిద్ధార్థ, రోహిత్ తో తాసిల్దార్ కు మర్యాదపూర్వకం కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. రంగారెడ్డి జిల్లా కల్వ కుర్తి నియోజకవర్గం అమనగల్ మండలం పరిధిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయాన్ని గుర్తు చేస్తుంది. దుర్గాదేవి ఆశీస్సులతో ప్రతి ఇంటిలో ఆనందం, శాంతి, ఐశ్వర్యం నింపాలని కోరుకుంటున్నాను. ప్రజల జీవితాల్లో కొత్త విజయాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నా నని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి టి ఏ. వినోద్ కుమార్, యాదయ్య, మధు, భారత్ గోర్ బంజారా సేవా సమితి రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్, అభిమానులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 4 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్ శ్రీరామ్నగర్ "బి" లో మధు, రఘు , దేవ్ లు ఏర్పాటు చేసిన దుర్గామాత శరన్నవ రాత్రి వేడుకలలో మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండేలా ఆశీస్సులు అందించాలని వేడుకున్నట్లు ఆయన ప్రకటనలు పేర్కొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన పార్టీ నేతలు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 4 (నినాదం) :** విజయదశమి పర్వ దినం సందర్భంగా ఐటీ శాఖ రాష్ట్ర మంత్రి జిల్లా ఇంచార్జ్ దుదిల్ల శ్రీధర్ బాబును శని వారం వారి నివాసంలో మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హను మంతరావు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి, దుండిగల్ మున్సి పాలిటీ ఓ బి సి అధ్యక్షులు కుమార్ యాదవ్, దూలపల్లి సహకార బ్యాంక్ డైరెక్టర్ రాజు, మహేం దర్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి, పుష్పగుచ్చం అంద జేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 4 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు శనివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం హన్మంత్ రెడ్డి ప్రజలందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ: సంతోషాలతో జీవించేలా ఆ దుర్గా మాత ఆశీర్వదించాలని ప్రార్థించారు. చెడు పై మంచి సాధించిన విజయమే దసరా పండుగ అని చెడు పై పోరాడి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి మనందరం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, డి సి సి ఉపాధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్ ముదిరాజ్, మేడ్చల్ మల్కాగిరి కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్రల సదానందం, బహదూరుపల్లి మాజీ సర్పంచ్ మైసీగారి శ్రీనివాస్, ఎన్ ఎమ్ సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తగూడెం యాదగిరి, శంబిపూర్ శంకర్, కొత్తగూడెం లక్ష్మీ నారాయణ, బల్లెం. శ్యామ్, జె ఆనంద్, పి. గోపాల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం ఉచిత వైద్య శిబిరం

**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 4 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నందు "ఇస్మాయిలీ సివిక్" ఆధ్వర్యంలో ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు నిరుపేదలకు వరంలాంటివని అన్నారు. అనేక సంవత్సరాలుగా ఈ ఉచిత వైద్య శిబిరాలతో నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తున్న ఇస్మాయిల్ సివిక్ సంస్థకు అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో నిరుపేదలకు వైద్య సేవలు అందించేందుకు మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను "ఇస్మాయిలీ సివిక్" ఏర్పాటు చేయాలని, వారికి మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు పదికి పైగా ఆస్పత్రులు పాల్గొని దాదాపు 400 మంది నిరుపేదలకు తమ వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితాశ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు జంధా కుమార్, సంగీతా రెడ్డి, వేణు యాదవ్, ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ అధ్యక్షులు ఇక్బాల్, మందని తదితరులు పాల్గొన్నా

## జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి రద్దు



**వికారాబాద్, అక్టోబర్ 4 (నినాదం):** జిల్లా లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమ వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పిటీసి ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని ఆయన. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరిం చాలని , ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రజలు ఎవ్వరు కూడ రావద్దని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ శ్రేణులు సిద్ధం కావాలి

**భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు బైరి శంకర్**

**సిద్దిపేట (నంగునూర్) నినాదం:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ నంగునూర్ మండల శాఖ అధ్యక్షుడు చౌడుచర్ల వెంకటరామ్ రెడ్డి ఆధ్వర్యంలో నంగునూరు మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజు పాల్గొని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సమరంలో భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తు మీద జెడ్పీటీసీ మరియు వివిధ ఎంపీటీసీ స్థానాలలో పోటీకి ఉత్సాహంగా ఉన్న అభ్యర్థులకు దిశ నిర్దేశం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ప్రతి ఒక్క కార్యకర్త భారతీయ జనతా పార్టీ అభ్య ర్థులను స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలన్నింటిని వివరించాలని అదేవిధంగా కరోనా సమయం నుండి ఇప్పటి వరకు పేదలకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని 6 కిలోల బియ్యం ఉచితంగా ఇస్తూ, గ్రామ పంచాయతీలకు నిధులను ఇస్తూన్న ఘనత నరేంద్ర మోడీ కి దక్కుతుందని అందరికీ తెలియజేయాలి అని తద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయని అందుకు ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలని కార్యకర్తలను కోరారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ సీనియర్ నాయకులు కిర్నీ భూపనీ నారాయణ,వల్లపు రెడ్డి రాజినికర్ రెడ్డి,తిరుపతి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ ప్రకారం బీఆర్ఎస్ వ్యూహం



**జిన్నారం/ గుమ్మడిదల, అక్టోబర్ 4 (నినాదం) :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలం మరింతగా పెరగాలని, ప్రతి కార్యకర్త గెలుపు లక్ష్యంగా కృషి చేయాలని రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు. గుమ్మడిదల మున్సిపాలిటీ సిజిఆర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రిజర్వేషన్ల ప్రకారం ఎంపికైన అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేస్తామని, గ్రామస్థాయి నుండి పార్టీ శక్తిని మరింత బలపరచడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతామని తెలిపారు.

## మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో ప్రభుత్వం వైఫల్యం

**మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి**

**చేవెళ్ళ అక్టోబర్ 04(నినాదం):** మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయింది అని మాజీ మంత్రి మహేశ్వం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి మండిపడ్డారు. శనివారం చేవెళ్ల నియోజకవర్గం అంతారం గ్రామం లో పర్యటించారు. ఈ నేపథ్యంలో మిషన్ భగీరథ నీళ్లు సరఫరా లేక ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం పిల్లలకు శాపంగా మారిందని, తల్లిదండ్రులు పొలం పనులకు పోతే నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాల్సిన ఈ చిన్న పిల్లలు మిషన్ భగీరథ రాక బోరు నీళ్లు పట్టుకో వడం చాలా బాధాకరమని, గ్రామ ప్రజలు తాగు నీటి కోసం పడుతున్న కష్టం మారుమూల ప్రజలకు శాపంగా మారింది అని ఆవేదన వ్యక్తం చేశారు, ఉమ్మడి పాలన నాటి నీటి గోస దృశ్యాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్ల మళ్ళీ చూస్తున్నాం అని తెలిపారు. పథకాలు అమలులో వైఫల్యం. పరిపాలనలో వైఫల్యం, మిషన్ భగీరథ ద్వారా నీళ్ళు సరఫరా చేయడంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందినదని మండిపడ్డారు. రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధిచెబుతారని అన్నారు.



## అమ్మవారికి ప్రత్యేక పూజలు



**అల్వాల్, అక్టోబర్ 4 (నినాదం) :** శరన్నవ నవరాత్రులు సందర్భంగా 13 రోజులుగా అమ్మవారికి పూజలు నిర్వహించి ఎట్టకేలకు నిమజ్జనం చేసేందుకు అన్ని ఏర్పాట్లు కొనసాగుతున్నాయని చివరి ఘట్టంగా అన్నప్రసాద్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, అండ్ రవి ,కుటుంబ సభ్యులు రమాదేవి, కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు

# రోడ్లను పునర్నిర్మాణం చేయాలి

**కుక్కల బెడద నుండి కాలనీవాసులని కాపాడాలి**
**దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి**
**మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చిన సిపిఎం**



**పటాన్ చెరు. అక్టోబర్. 4( నినాదం) :** అమీన్పూర్ మున్సిపల్ పరిధి లోని భ్రమరాంబిక నగర్ కాలనీలో గుంతల మయంగా మారిన రోడ్లను పునర్నిర్మాణం చేయాలని దోమల నివారణకు చెత్త మరియు కుక్కల బెడద నుండి కాలనీవాసులను కాపాడాలని అమీన్పూర్ మున్సిపల్ కార్యాలయంలో సిపిఎం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి మాట్లాడుతూ, భ్రమరాంబిక నగర్ కాలనీలో గత 20 సంవత్సరాలుగా వేసిన రోడ్లను డ్రైనేజీ కోసం, మంచినీటి పైప్ లైన్ ల కోసం అనేకసార్లు తవ్వడం మూలంగా పెద్ద ఎత్తున గుంతలు అయ్యాయని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు మోకాళ్ళ లోతు నీటిలో మునిగి పూర్తిగా గుంతలు ఏర్పడ్డాయని అన్నారు. గుంతలలో నీరు నిలవడం చెత్త,మట్టి కలిసి మురికి గుంతలు గా మారాయని దుర్గంధపు వాసనతో పెద్ద ఎత్తున దోమలు రావడం మూలంగా కాలనీవాసులు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. అదేవిధంగా వీధి కుక్కల వల్ల పిల్లలు పెద్దలు ఎవరు కూడా ఒంటరిగా నడవలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకొని కాలనీవాసుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాండురంగారెడ్డి, జార్జ్,శ్రీనివాస్ రెడ్డి,జిలానీ, రమణయ్య,అంజిరెడ్డి,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా వేడుకలు ఎంతో ఆధ్యాత్మిక శోభతో జరిగాయి

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** దసరా నవరాత్రి మహోత్సవాలు ప్రతీ ఆలయంలో అద్భుత వైభవంతో, ఆధ్యాత్మిక శోభతో జరిగాయని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం దసరా పండుగ సందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని పలువురు నాయకులు వారి నివాసంలో కలిసి దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు మారబోయిన రాజు యాదవ్, జనార్దన్ రెడ్డి, అక్తర్, ప్రసాద్, చింతకింది రవి, కొండల్ రెడ్డి, నగేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో బైక్ చోరీ



**చేవెళ్ల అక్టోబర్ 04(నినాదం):** చేవెళ్ల మారుతి నగర్ కాలనీలో మోటార్సైకిల్ దొంగతనం ఘటన శుక్రవారం అర్ధరాత్రి 12 నుంచి 1 గంట మధ్య గుర్తుతెలియని వ్యక్తులు స్ప్లెండర్ ప్లస్ బైక్ను ఎత్తుకుపోయారు. ఈ ఘటన సీసీ కెమెరాల్లో రికార్డ్ అయింది. వాహనదారుడు సత్యనారాయణ రెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.


## హస్తానికి బైబై కారుకు జైజై

**సీఎం ఇలాకాలో కారెక్కిన నాయకులు**



**వికారాబాద్, అక్టోబర్ 4(నినాదం):** మొదటి నుంచి కాంగ్రెస్ లో కొనసాగిన పలువురు నాయకులు, కార్యకర్తలు శనివారం మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ లో చేరారు. కాంగ్రెస్ పార్టీ లో ఏళ్ళతరబడి కొనసాగిన పలువురు గులాబీ కండువాలు కప్పుకున్నారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలం ఏర్పుమళ్ళ గ్రామానికి చెందిన గంజిపల్లి పెద్దరామయ్య, కోడిముక్కు ప్రేమలయ్య, ఎర్రోళ్ళ వెంకటయ్య లు,వడిచర్ల గ్రామానికి చెందిన సత్తయ్య లు కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ నాయకులకు నమ్మకస్తులుగా, సన్నిహితులు గా మెలిగేవారు. ఏళ్ళతరబడి కాంగ్రెస్ నాయకులను, కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కాంగ్రెస్ పార్టీ కి విధేయులుగా కొనసాగిన వీరు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే విసుగు చెంది అంటిముట్టనట్లుగా ఉంటున్నారు. దీనికి కారణం పార్టీలోని సీనియర్ నాయకులు తమను పట్టించుకోవడం లేదని, ప్రాధాన్యత ఇవ్వడం లేదని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా కొనసాగుతున్న తరుణంలో తమను పట్టించుకోకపోవడం బాధాకరమని,ఇసుక నుండి తైలం తీయవచ్చు కానీ ఇష్టం లేని వ్యక్తుల దగ్గర ఇమడలేమని పార్టీ మారడమే మంచిదని భావించిన వీరు ఎట్టకేలకు శనివారం రోజు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. వీరితోపాటు మరో 20 మంది కార్యకర్తలు కాంగ్రెస్ నుండి బిఆర్ ఎస్ లోకి చేరినట్లు పార్టీ నాయకులు తెలిపారు. పార్టీ మారిన వారు సమాజంలో కుల సంఘాల్లో ,ప్రజాసంఘాల్లో క్రియాశీలక పాత్రపోషించారు. ఇలాంటి వారు బిఆర్ ఎస్ పార్టీలో చేరడంతో రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపు తథ్యమని మండలం లోని ఇరు పార్టీలలో చర్చనీయాంశమైయింది. ఈ కార్యక్రమంలో బిఆర్ పార్టీ మండలాధ్యక్షుడు కోట్ల యాదగిరి,సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నారాయణరెడ్డి, సుభాన్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి, గుండుగారి తిరుపతయ్య,శ్రీనివాస్ గౌడ్, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కార్పొరేటర్‌కి దసరా శుభాకాంక్షలు తెలిపిన బాలయ్య నగర్ వాసులు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 4 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ బాలయ్య నగర్ వాస్తవ్యులు బిజెపి నాయకులు, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ని కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ఈ నగేష్ నాయకులతో కలిసి వెళ్లి శాలువా కప్పి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ఇంద్రన్న

**ఘనంగా నివాళులర్పించిన కుటుంబ సభ్యులు, సబితారెడ్డి**

**చేవెళ్ల అక్టోబర్4 (నినాదం):** ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు స్వర్గీయ స్వర్గీయ ఇంద్రా రెడ్డి అని మాజీ మంత్రివర్యులు మహేశ్వరం ఎమ్మెల్యే రెడ్డి, ఆయన సతీమణి సబితా రెడ్డి అన్నారు. శనివారం స్వర్గీయ ఇంద్రారెడ్డి జయంతిని పురస్కరించుకొని చేవెళ్ల మండల పరిధి కౌకుంట్ల స్వగృహంలో ఆయన సమాధి వద్ద, మాజీ మంత్రివర్యులు సబితా రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. పట్లోళ్ల ఇంద్రారెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత అని సబితా రెడ్డి అన్నారు. పట్లోళ్ల కుంటుంబానికి రాజకీయ జీవితాన్నిచ్చిన చేవెళ్ల ప్రాంత ప్రజలకు తుదిశ్వాస వరకూ సేవ చేస్తామని ఆమె పేర్కొన్నారు. ప్రజల్లో చెరగని ముద్ర వేశారన్నారు. చేవెళ్ల ప్రాంత ప్రజల ఆదరణను ఎప్పటికీ మరువలేమన్నారు. ఇంద్రారెడ్డి ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కార్తీక్ రెడ్డి, కౌశిక్ రెడ్డి కళ్యాణ్ రెడ్డి పి.కృష్ణారెడ్డి,ఏం బాల్‌రాజ్, ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అల్వాల్‌లో భారీ అగ్ని ప్రమాదం : 8 షాపుల దగ్ధం



**అల్వాల్, అక్టోబర్ 4 (నినాదం) :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని లోతుకుంటలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. అకస్మాత్తుగా సైకిల్ షాప్ లో ప్రారంభమైన మంటలు వేగంగా విస్తరించి పక్క నున్న8 షాపు లు అంటు కున్నాయి. అకస్మాత్తుగా మంటలు మంటలు చెల్లరేగడంతో షాపు యజమానులు ప్రాణాలు అరచేతులు పెట్టుకొని పరుగులు తీశారు. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలము చేరుకొని మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న సీనియర్ టిఆర్ఎస్ నాయకుడు అనిల్ కిషోర్ గౌడ్ సంఘటన స్థలము చేరుకొని పరిశీలిస్తున్నారు. సుమారు 32 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు సైకిల్ షాప్ యజమాని అరుణ్ కుమార్ తెలిపారు

# రైతులను నడి రోడ్డుమీద నిలబెట్టిన దుర్మార్గపు కాంగ్రెస్ ప్రభుత్వం

**కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి... రేవంత్ పాలనలో అధోగతి**

**కల్వల ప్రాజెక్ట్ పూర్తి చేయకుంటే ఆందోళన తప్పదు**

**ఆరు గ్యారంటీలు.. 420 హామీలను నెరవేర్చని 420 కాంగ్రెస్ ప్రభుత్వం**

**ప్రజలంతా మన వైపే... విజయం కూడా మన వైపే**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**





**జమ్మికుంట, అక్టోబర్ 4 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర రైతులకు ఇచ్చిన హామీలన్నీ ఎగనామం పెట్టి రైతులను నడిరోడ్డుపై నిలబెట్టిన దుర్మార్గపు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. శనివారం వీణవంక లోని బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతులకు కనీసం యూరియా బస్తాలు అందించకుండా రైతులను రోజుల తరబడి యూరియా కేంద్రాల ముందు నిలబెట్టిన ఘనత కూడా కాంగ్రెస్కే దక్కుతుందన్నారు. తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారంటీలతో 420 మోసపు హామీలు ఇచ్చి 420 ప్రభుత్వంగా ప్రజల ముందు నిలిచిందని అన్నారు. ముఖ్యంగా రైతుల విషయంలో మరి దారుణంగా తయారైందని 24 గంటల కరెంటు ఇవ్వడం లేదని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదని, రైతుబంధు రైతు బీమా విషయంలోనూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. బోనస్ విషయంలో కూడా ఇప్పటివరకు రైతులకు అందించని ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఒక కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రం అదొగతి పాలవుతుందని అన్నారు. వీణవంకకు సంబంధించిన కలువల ప్రాజెక్టు పూర్తయితే చాలామంది రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని, వెంటనే కల్వల ప్రాజెక్టు పూర్తి చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతానని హెచ్చరించారు. హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దమన కాండను గమనిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన చేసిందేమీ లేదని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ లో ఇక్కడ రెండు వర్గాలు ఉన్నాయని, బీఆర్ ఎస్ కి ఒకే ఒక్క వర్గం ఉందని అది కేసీఆర్ వర్గమని అన్నారు. అసలు ఈ పార్టీల్లో పోటీ చేసే అభ్యర్థులే కరువయ్యారని ఎద్దేవా చేశారు. ఇప్పటికే ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వం పై విరక్తి చెంది ఉన్నారని, ప్రజలంతా కేసిఆర్ స్థాపించిన బిఆర్ఎస్ పార్టీ వైపే చూస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, ఇకపై జరిగే ప్రతి ఎన్నికలోను ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే విజయం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పరిపాటి రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వాలా బాలకిషన్, సింగిల్ విండో చైర్మన్ మావురపు విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ లతా, శ్రీనివాస్ లతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాంగ్రెస్, బిజెపిలో నుంచి బిఆర్ఎస్లోకి చేరికలు**

వీణవంక మండలంలోని కాంగ్రెస్ బిజెపి నుంచి బిఆర్ఎస్ లోకి భారీగా చేరికలు జరిగాయి. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి పార్టీల వల్ల తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. తెలంగాణ అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ తోనే సాధ్యమవుతుందని భావించి పార్టీలో చేరమన్నారు.



## అపర భద్రాద్రిలో నిత్య కళ్యాణం

**జమ్మికుంట, అక్టోబర్ 4 (నినాదం):** అపర భద్రాద్రి గా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో దసరా శ్రీరామ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా గ్రామ దేవాలయంలో నిర్వహించారు. శనివారం వేద పండితుల ఆధ్వర్యంలో గ్రామంలోని గుడిలో పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించి నిత్య కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, కిరణ్ ,రామ్ రెడ్డి ,మల్లారెడ్డి ఆలయ సిబ్బందితోపాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల సత్తా చాటాలి

**బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ పిలుపు**

**కరీంనగర్: అక్టోబర్ 4(నినాదం):** త్వరలో జరిగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీల సత్తా చాటాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ పిలుపునిచ్చారు. కరీంనగర్ నగరంలోనీ మ%శీ%కమ్మతోటలో బీసీ సంక్షేమ సంఘం కార్యాలయం లోబీసీ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధోగ్గలి శ్రీధర్ అధ్యక్షత వహించగా ముఖ్యాతిధులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏన్నం ప్రకాష్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీలకతీతంగా బీసీలందరూ ఐక్యంగా ఉండి బీసీ అభ్యర్థుల గెలుపు కోసం కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకొని, 42 శాతం జీవో అమలు కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని, ఒకవేళ జీవో అమలు కాకపోతే, రాజకీయ పార్టీల ప్రకారంగా బీసీ రిజర్వేషన్లు అంటూ కాంగ్రెస్ మాయ మాటలు చెప్పే ప్రమాదం కూడా ఉందని దీనిని అన్ని రాజకీయ పార్టీల బీసీల నాయకులు గమనించాలని కోరారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ ఇదే ఎజెండాతో వస్తే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్ రాకుండా చేస్తామని బీసీ సంక్షేమ సంఘం తరుపున హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కల్లబొల్లి మాటలకు స్వస్తిపలికి, కోర్టులో జీవో అమలు కోసం ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం బీసీలు తమ పట్టు కోసం ప్రయత్నం చేయాలని సూచించారు. జనరల్ స్థానాలలో కూడా బీసీల సత్తా చాటాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్నారు బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వహక అధ్యక్షుడు రాచమల్ల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల సురేందర్, జిల్లా కార్యదర్శులు బండారు మల్లయ్య, నల్లవెల్లి రవి, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మదాసు సంజీవ్, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.



## బొక్కల సాయి కిరణ్ పటేల్ జన్మదినం సందర్భంగా అన్నప్రసాద వితరణ

**కరీంనగర్, అక్టోబర్ 4(నినాదం):** శనివారం రోజున లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ ఆధ్వర్యంలో బొక్కల సాయి కిరణ్ పటేల్ జన్మదినం సందర్భంగా బొమ్మకల్ సెంట్రల్ లైటింగ్ ఇటుక బట్టి వద్ద వలస కూలీలకు 150 మంది పైగా అవసరార్థులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ కాంటెస్టెడ్ ఏంమ్మెల్యే అభ్యర్థి లయన్ పురుమల్ల శ్రీనివాస్, బొక్కల రేణుక-జయరాం, పటేల్ లయన్ చింతల లావణ్య- కిషన్ పటేల్,ఎంజేఫ్ లయన్ బట్టు రాజేందర్, కాంరెడ్డి నరసింహారెడ్డి, చింతల శివాని, ఎట్టెపు వేణు, కందుల సాగర్, మహేష్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## బీసీలను బాధ పెట్టకండి

**పచ్చిమట్ల రవీందర్ గౌడ్**

**హుస్నాబాద్ అక్టోబర్ 4 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకుని వచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ లో హామీ ఇచ్చిన ప్రకారం 42 శాతం రిజర్వేషన్ల బిల్లుతో తెలంగాణ స్థానిక ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు మరియు నోటిఫికేషన్ కూడా ఇవ్వడం జరిగింది. ఇట్టి 42 శాతం రిజర్వేషన్లపై రెడ్డి జాగృతి సంఘం అధ్యక్షులు బి. మాధవ రెడ్డి రాష్ట్ర హైకోర్టులో గతంలో స్థానిక రాజకీయ రిజర్వేషన్లలో 50 శాతం సీలింగ్ ఉన్నది, కృష్ణమూర్తి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్లు దాటద్దని తీర్పు ఇచ్చిందని, దాని ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన రిజర్వేషన్లు మరియు ఎన్నికల నోటిఫికేషన్ కొట్టివేయాలని కోర్టులో కేసు వేయడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు బీసీల 42 శాతం రిజర్వేషన్ల మీద రాష్ట్ర హైకోర్టులో అఫిడవిటి ఇవ్వాలని, అదేవిధంగా కేసు వేసిన మాధవ రెడ్డి ని కేస్ వాపస్ తీసుకునే విధంగా కృషి చేయాలని బిఎస్పి పార్టీ పక్షాన కోరడం జరుగుతుంది. ఒకవేళ బీసీలకు అన్యాయం జరిగితే, బీసీలు తమ తడాఖా చూపిస్తారని రిజర్వేషన్లు వ్యతిరేకించే పార్టీలకు ఇది ఒక గుణపాఠం అవుతుందని హెచ్చరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు వెలుపల రాజు, జిల్లా నాయకులు ఎలగందుల శంకర్ తదితరులు ఉన్నారు.

## మత్తు పదార్థాల అనర్థాలపై విస్తృత ప్రచారం చేయండి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, అక్టోబర్ 4(నినాదం):** నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరు వరకు విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తూ మత్తు పదార్థాల అనర్థాలపై విస్తృత ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలో నిర్వహించవలసిన వివిధ కార్యక్రమాలపై మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం జరిగిన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందన్నారు. అక్టోబర్ నెలాఖరు వరకు జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించాలని అన్నారు. పోలీస్, ఎక్సైజ్, డిఆర్డిఓ, మెప్మా, విద్య, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, తదితర శాఖలు సమన్వయంతో ఈ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల మహిళలను ఈ అవగాహన కార్యక్రమాల్లో భాగస్వామ్యులను చేయాలని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, మెడికల్ కళాశాలల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. మాదకద్రవ్య వ్యతిరేక సందేశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించాలని అన్నారు. మాదకద్రవ్య రహిత భారత్ గురించి యువతకు వివరించేలా డ్రాయింగ్ కాంపిటీషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. పెద్ద ఎత్తున మారథాన్ నిర్వహించి మాదకద్రవ్యాల అనర్థాలపై ప్రజలకు సందేశం ఇవ్వాలని సూచించారు. సామూహిక ప్రతిజ్ఞ చేయించాలని, ప్రతిజ్ఞను సూచించే ఆన్లైన్ క్యూఆర్ కోడ్ ను జనసందోహం ఉన్నచోటట్ల ప్రదర్శించాలని సూచించారు. అనంతరం నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞకు సంబంధించిన క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఎన్ వై కే కోఆర్డినేటర్ రాంబాబు, నాకార్డ్ విభాగం సిఐ పుల్లయ్య, డిసిపిఓ ఫర్వీన్, సిడిపిఓ సబిత, విద్యాశాఖ కోఆర్డినేటర్ ఆంజనేయులు, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, ఎస్సై పాషా, నషా ముక్త్ భారత్ కమిటీ మెంబర్లు కేశవరెడ్డి, రాజేందర్ పాల్గొన్నారు.

## యదా సరస్వతి చూపు సజీవం

**నేత్రదానంతో ఇద్దరు అందులకు చూపు**

**సరస్వతి కుటుంబ సభ్యులను అభినందించిన సదాశాయ ఫౌండేషన్**



**జమ్మికుంట అక్టోబర్ 4 (నినాదం):** తాను మరణించిన తన కండ్లు మరొక ఇద్దరికి చూపును ఇవ్వాలని ఆమె కోరిక మేరకు ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన యాద సరస్వతి ఆదర్శప్రాయురాలు అని సదాశాయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి అభినందించారు. శుక్రవారం సాయంత్రం సరస్వతి (45) గుండెపోటుతో మృతి చెందారు. సరస్వతి మృతి విషయాన్ని బంధువుల ద్వారా సమాచారం తెలుసుకున్న మచ్చగిరి నరహరి జిల్లా సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు నేత్రదానంపై వారి కుటుంబసభ్యులకు శనివారం అవగాహన కల్పించడంతో కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించినారు. సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చగిరి నరహరి ఆధ్వర్యంలో, వరంగల్ ఎల్వి ప్రసాద్ టెక్నీషియన్ లక్ష్మణ్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ పంపడంజరిగింది.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన , భర్త యాద వీరన్న, కుటుంబ సభ్యులను అభినందించి ప్రశంస పత్రం అందించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు, లగిశెట్టి చంద్రమౌళి పాల్గొని బంధు మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

## మంచి నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

**నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫూల్ దేశాయ్**



**కరీంనగర్, అక్టోబర్ 4(నినాదం):** మంచి నీటి సరఫరా లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీస్కోవాలని కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం రోజు ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా వివిధ గ్రాంట్లకు సంబంధించిన పెండింగ్ అభివృద్ధి పనులతో పాటు కరీంనగర్ స్మార్ట్ సిటి కార్పోరేషన్ లిమిటెడ్ పెండింగ్ అభివృద్ధి పనులు, మంచి నీటి సరఫరా తదితర అంశాలపై ఇంజనీరింగ్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. అధికారులకు పలు సలహాలు సూచనలు చేస్తూ,ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ మాట్లాడుతూ,కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ లో చేపట్టిన పెండింగ్ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. నగర వ్యాప్తంగా వివిధ గ్రాంట్ల నిధులతో పనులు ప్రారంభం చేసి... పెండింగ్ లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. అభివృద్ధి పనులు జరిగే చోట ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు. చేపట్టిన అభివృద్ధి పనులన్ని టైమ్ లైన్ ప్రకారం, టెండర్ అగ్రిమెంట్ ప్రకారం కాంట్రాక్టర్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగర వ్యాప్తంగా త్రాగు నీటి సరఫరా లో ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమయం ప్రకారం ప్రతి రోజు ప్రజలకు త్రాగు నీటి సరఫరా చేయాలని... సరఫరా సమయంలో ఇంజనీరింగ్ అధికారులతో పాటు లైన్ మెన్ పిట్టర్ల పర్యవేక్షణ తప్పనిసరి అన్నారు. నీటి సరఫరా సమయంలో నగర వ్యాప్తంగా లీకేజీలను గుర్తించి వెంట వెంటనే అరికట్టాలని ఆదేశించారు. ఎక్కడైన నీటి సరఫరా పైపులైన్ వాల్స్ మరమ్మతులు ఉన్న చేపట్టాలని ప్రజలకు ప్రెషర్ తో కూడిన నీరు సరఫరా జరిగేలా ఇంజనీరింగ్ అధికారులు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈలు సంజీవ్ కుమార్, యాదగిరి, డీఈ ఓం ప్రకాష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పేరిట ఆలయాన్ని మూసివేస్తే ఊరుకునేది లేదు

**పునర్నిర్మాణంలో దర్గాను తరలించండి**

**జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి**

**వేములవాడ, అక్టోబర్ 04 (నినాదం):** అభివృద్ధి పేరిట రాజన్న ఆలయాన్ని మూసివేస్తే ఊరుకునేది లేదని రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షుడు రెడ్డి బోయిన గోపి స్పష్టం చేశారు. వేములవాడ రూరల్ బిజెపి పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పేరిట ఆలయాన్ని మూసివేసే పెద్ద కుట్ర జరుగుతుందని, ఇది హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని ఆయన దుయ్యబట్టారు. సుమారు వందల కోట్లతో కాశి, ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయాల పునర్నిర్మాణంలో అభివృద్ధి పనులు చేసినప్పుడు భక్తులకు దర్శనాలు నిలిపి వేయలేదని, మరి రాజన్న ఆలయంలో దర్శనాలు ఎందుకు బందు చేస్తున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎక్కడైనా ముస్లిం మసీదులలో హిందువుల యొక్క సమాధులు ఉన్నాయా, మరి రాజన్న ఆలయంలో దర్గా ఎందుకని ఆరోపించారు. వెంటనే పునర్నిర్మాణంలో భాగంగా దర్గాను ప్రత్యేక చోటుకు తరలించాలని లేకుంటే బిజెపి పార్టీ పక్షాన ఊరుకునేది లేదని వ్యాఖ్యానించారు. బిజెపి పార్టీ ఎప్పుడూ కూడా ఆలయాల అభివృద్ధికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వం హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. లేనియెడల రానున్న రోజుల్లో వేలాదిమంది హిందూ సోదరులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి, సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్రావు, వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బురుగుపల్లి పరమేష్, వేములవాడ రూరల్ బిజెపి పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల ట్యాక్స్ చెల్లించాలి

**జిల్లా ఇంచార్జి రవాణా శాఖ అధికారి వంశీధర్**



**వేములవాడ, అక్టోబర్ 04 (నినాదం):** జిల్లాలో సరుకు, ప్రయాణికు లను చేరవేసే వాహనాల యజమానులు పన్ను చెల్లించాలని జిల్లా ఇంచార్జి రవాణా శాఖ అధికారి వంశీధర్ శనివారం ఒక ప్రకటనలో సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల డివిజన్ కు సంబంధించి 2,787 వాహనాలు, వేములవాడ డివిజన్ కి సంబందించి 1,632 వాహనాలు రోడ్డు టాక్స్ కట్టకుండా వినియోగిస్తున్నారని తెలిపారు. అలాగే ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేకుండా జిల్లాలో 11,425 వాహనాలు తిరుగుతు న్నాయని అన్నారు. సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ లో 6,647, వేములవాడ డివిజన్ లో 4778 ఉన్నట్టు రికార్డ్ లో ఉన్నట్లు పేర్కొన్నారు. ట్యాక్స్, ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేని వాహనాల యజమానులు ట్యాక్స్ చెల్లించి ఫిట్ నెస్ చేయించుకోవాలని సూచించారు. ఈ నెల 6 వ తేదీ సోమవారం నుంచి ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కేసులు బుక్ చేసి వాహనాలు సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.



## కేంద్రం చేస్తున్న అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**వేములవాడ, అక్టోబర్ 04 (నినాదం):** కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్ అన్నారు. శనివారం చందుర్తి మండల కేంద్రంలో స్థానిక ఎన్నికల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎలక్షన్ ఎంపీటీసీ, జడ్పీటీసీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మొకిలే విజేందర్, మండల ఇంచార్జ్ రేగుల మల్లికార్జున్, జిల్లా ఉపాధ్యక్షులు మార్త సత్తయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ , మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లేశం పెరిక గంగరాజు, జిల్లా కౌన్సిల్ నెంబర్ పోచట్టి రాకేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ మానసిక ఆరోగ్యంపై దృష్టి సారించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 4 (నినాదం):** సమాజంలో ప్రతిఒక్కరూ మానసిక ఆరో గ్యంపై దృష్టి సారించాల్సిన అవస రం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రి పాఠి అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీలో ఆమె ప్రారంభించి మాట్లాడుతూ ఈ నెల 4 నుండి 12 వరకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం సమా జంలో ప్రతి ఒక్కరు ఎదో రకంగా మానసికంగా బాధపడుతున్నార ని, మరికొందరు మానసిక వత్తిడికి లోనవుతున్నారన్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఏది ఏమైనప్పటికీ మనం ఈ సమస్యను పక్కన పెడుతున్నామని, మానసిక వత్తిడి తగ్గాలంటే జీవన విధానం మార్చుకోవాలని ,స్మార్ట్ ఫో న్ ను సాధ్యమైనంతగా తగ్గించాల ని, ప్రత్యేకించి పాఠశాల, కళాశాల విద్యార్థులు స్మార్ట్ ఫోన్ ను పక్కన పెట్టాలన్నారు. పెద్దలు సైతం రాత్రి సమయాలలో వత్తిడి లేకుండా ఉ న్నప్పుడే మంచి నిద్రతో పాటు, మా నసికంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.మానసిక ఆరోగ్యం పై లయన్స్ క్లబ్ జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నా రు. మనిషి శారీరకంగా






ఆరోగ్యంగా ఉన్నంత మాత్రాన సరిపోదని, మా నసిక ఆరోగ్యంగా ఉండడం కూడా చాలా ముఖ్యమని, దీనికై ఉదయ పు నడక, ప్రశాంతత, ఒత్తిడికి లో ను కాకుండా ఉండడమే ముఖ్యమ న్నారు. ఇటీవల కాలంలో చిన్న వయసు వారు సైతం గుండెజబ్బు లతో చనిపోతున్న విషయాన్ని మ నం గమనిస్తున్నామని, మనిషి అనే క రకాల ఒత్తిళ్లకు గురి కావడం జ రుగుతున్నదని, ఈ వత్తిడికి అన్ని అంశాలు ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ మానసికంగా దృఢం గా ఉండేలా చూసుకోవాలని , మె దడుకు ఆ విధంగా శిక్షణ ఇవ్వాల ని,ఇందుకు గాను తప్పనిసరిగా ఒ త్తిడి కల్పించని అంశాలను చద వాలని చెప్పారు. పోటీ పరీక్షలు ఇ తర అంశాలలో పేద పిల్లలకు సహా యం చేసేందుకు నల్గొండలో ఒక టౌ న్ హాల్ నిర్మించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని, ఈ విషయం లో లయన్స్ క్లబ్ సహకరించాలని కోరారు.లయన్స్ క్లబ్ లాగా అంద రూ ముం దుకు వచ్చి సామాజిక సే వా పద్ధతి ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. ఈ కార్య క్రమంలో నల్లగొండ ఆర్డిఓ వై అశోక్ రెడ్డి, లయన్స్ క్లబ్ డిస్టిక్ గవ ర్నర్ మదన్ మోహ న్, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వర దేవస్థానంలో సీసీఎఫ్ ప్రత్యేకపూజలు

**మహాదేవపూర్ అక్టోబర్ 4 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో అటవీ శాఖ సిసిఎఫ్ ప్రభాకర్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ పూజారులు మర్యాదపూర్వక స్వాగతాన్ని పలికి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి అభిషేకం, శుభానంద దేవి ఆలయంలో అర్చన కార్యక్రమాలు చేశారు. అనంతరం ఆయనకు స్వామివారి పట్టు వస్త్రాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేసి మహా ఆశీర్వాదాన్ని అందజేశారు.



# షిరిడి సాయిబాబా సేవలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాని న్యాయమూర్తి ఎన్వి రమణ

**చింతపల్లి,అక్టోబర్ 4(నినాదం):** మండల కేంద్రంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో సుప్రీంకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ ఎన్వి రమణ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షిరిడి సాయిబాబాను దర్శించుకోవడం చాలా గొప్ప అనుభూతి కలిగిందని భక్తితో, తన్మయత్వంతో తెలిపారు. ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక పరిమళాలతో మానసిక ఉల్లాసాన్ని కలిగించిందని ఆయన తెలిపారు. ఆలయ నిర్వహణకు కృషి చేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ ధనంజయ్య తో కమిటీ సభ్యులను ఆయన అభినందించారు, ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు వేదమంత్రాలతో సుప్రీం కోర్ట్ మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణను శాలువాతో సత్కరించి ఆశీర్వచనం పలికారు. అనంతరం కమిటీ సభ్యుడు, ఆలయ పర్యవేక్షకుడు తడకమళ్ళ శ్రీనివాస్ స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.



# స్థానిక ఎన్నికల ఏర్పాట్లపై.. మండల అధికారుల సమన్వయ సమీక్ష



**నల్లబెల్లి, అక్టోబర్ 4 (నినాదం):** మండల పరిధిలో జరుగనున్న 2వ సాధారణ స్థానిక ఎన్నికలు - 2025 నేపథ్యంలో, నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహిం చబడింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మండల ప్రత్యేక అధికారి దేవేందర్ పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా నిష్పక్షపాతంగా శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి అధికారి తమ బాధ్య తను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. సమావేశంలో తహశీల్దార్ ముప్పు కృష్ణ మండల పరిషత్ అభివృద్ధి అధికారి పసరగొండ రవి ఇన్స్పెక్టర్ గోవర్ధన్ మండల ఏ ఈ పిఆర్ యం.డి. అమీర్ సల్మాన్ సూపరింటెండెంట్ యం.డి. అబిద్ ఆలీ గ్రామ పంచాయతీ అధికా రులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించి, అవసరమైన ఏర్పాట్లను సమీక్షించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# ఉజ్వల భవిష్యత్‌కు క్రీడలు దోహదం





## క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న కిసాన్ పరివార్ సేవా సంస్థ

## జిల్లా కోఆర్డినేటర్ గణపారపు హరిబాబు

**దోర్నకల్/మరిపెడ అక్టోబర్ 04(నినాదం):** గ్రామీణ ప్రాంతాల్లో ఉండే యువకులు ఆటలపై మక్కువ చూపిస్తే భవిష్యత్తును బంగారు బాటలు వేసుకోవచ్చని కిసాన్ పరివార్ మహబూబాద్ జిల్లా కోఆర్డినేటర్ గణపారపు హరిబాబు అన్నారు.మహబూబాద్ జిల్లా మల్యాల దామ్యా నిర్వహించిన దామ్యా తండా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ కు కిసాన్ పరివార్ వ్యవస్థాపకులు,ప్రముఖ పారిశ్రామికవేత్త యువ నాయకులు నానావత్ భూపాల్ నాయక్ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే యువకులు కూడా క్రీడలో రాణించాలనే ఉద్దేశంతో మొదటి బహుమతిగా 20వేల రూపాయలను,రెండో బహుమతిగా పదివేల రూపాయలను క్రీడాకారులకు అందజేశారు.కిసాన్ పరివార్ జిల్లా కోఆర్డినేటర్ హరిబాబు మాట్లాడుతూ మహబూబాద్ గిరిజన జిల్లా కావున గ్రామీణ ప్రాంతాల్లో గిరిజన యువకులు అధికంగా ఉంటారు కావున మంచి పకృతి వాతావరణంలో పెరుగుతూ దృఢంగా ఉంటారుదృఢంగా ఉంటారు.కావున చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చు అన్నారు.ఈ రోజు జరిగిన ఈ టోర్నమెంట్ లో దేశస్థాయిలో ఆడే క్రికెట్ కు ఏ మాత్రం తీసిపోని రాని విధంగా క్రీడాకారులు తమ ఆటను ప్రదర్శిస్తుంటే,చూసినవారు అంత ఎంతో సంతోషించారన్నారు.ఈ క్రీడా నైపుణ్యాన్ని గ్రామీణ స్థాయి నుండి ఆగిపోకుండా రాష్ట్ర,దేశస్థాయి క్రీడ పోటీలో ఆడే విధంగా మంచి క్రీడాకారులుగా తయారు కావాలన్నారు. క్రీడా పోటీలు నిర్వహించడానికి కిసాన్ పరివార్ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని,గతంలో కూడా అనేక క్రీడా కార్యక్రమాలు నిర్వహించామని,భవిష్యత్తులో కూడా మా వంతు సహాయ సహకారాలు క్రీడాకారులకు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.గ్రామీణ ప్రాంతంలో ఉండే నాయకులు కూడా క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు.

క్రీడల్లో గెలుపు,ఓటమిలు సహజమని ఓటమి నుండే గెలుపుని నేర్చుకుని అంచలంచలుగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి పాషా,గ్రామ మాజీ సర్పంచ్,కిసాన్ పరివార్ మండల ఇన్చార్జులు వెంకటరమణ,రామ్మూర్తి,శంకర్ నాయక్,రవి,క్రీడాకారులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# ఒరిజినల్ బీసీలకే మద్దతు ఇస్తాం

## కాంగ్రెస్ కార్యకర్తలు



**మహదేవపూర్ అక్టోబర్ 4, (నినాదం):** పల్లెల్లో స్థానిక సంస్థల హడావిడి మొదలైంది రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో యువత స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతుంది. మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులు ఏ ఒరిజినల్ బీసీలకు వచ్చిన తాము కష్టపడి అభ్యర్థులను గెలిపిస్తామని పార్టీ కార్యకర్తలు ముక్తకంఠంతో చర్చించు కుంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో గత 24 సంవత్సరాలుగా వివాద రహితుడిగా సీనియర్ నాయకుడిగా ఎలాంటి వివాదాలకు చోటివ్వని కార్యకర్తగా నాయకుడిగా ఎదిగిన కట్కం అశోక్ ఈసారి రిజర్వేషన్ అనుకూలించటంతో కాంగ్రెస్ పార్టీ నుండి జెడ్పిటిసిగా నిలబడడానికి ఉత్సాహం చూపుతున్నాడు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అండ మెండుగా ఉందని ఈసారి అతనికి అవకాశం ఇవ్వాలని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు పలు విజ్ఞప్తులు వెళుతున్నట్లు మండలంలో జోరు చర్చ సాగుతుంది. మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో ఈసారి భూపాల పల్లి జిల్లా పరిషత్ చైర్మన్ గా సైతం జెండా ఎగరవేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉత్సాహం చూపుతున్నారు. ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా మచ్చలేని నాయకుడిగా ఎదుగుతూ కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటూ వచ్చిన అతనికే టికెట్ దక్కాలని మండలంలో ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంత్రికి సూచిస్తున్నట్లు సమాచారం.

**ఒరిజినల్ బీసీలకే మా మద్దతు..**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒరిజినల్ బీసీలకే టికెట్లు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మంత్రికి సూచిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. ఒరిజినల్ బీసీలకు టికెట్లు ఇస్తే తాము కష్టపడి గెలిపించుకుంటామని కార్యకర్తలు మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చర్చ కొనసాగుతుంది.

# ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ ఏర్పాట్లు చేయాలి

## కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 4 (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పిఒ, ఏపీఓ లకు అక్టోబర్ 6న నిర్వహించనున్న ఒకరోజు శిక్షణ కార్యక్రమంపై ఎంపీడీఓలు, తహసీల్దార్లతో వెబ్ ఎక్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రీసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చేందుకు సరైన శిక్షణ గదులు, మైక్ సిస్టమ్, పవర్ పాయింట్ ద్వారా అవగాహన కల్పించేందుకు ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలని సూచించారు.ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణ కోసం పీఓ లకు సోమవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలన్నారు.పీఓ లకు ఈ ట్రైనింగ్ కార్యక్రమం చాలా కీలకమని, ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు నిబంధనలు అవగాహన చేసుకుని సన్నద్ధత కావాల్సి ఉంటుందన్నారు. శిక్షణ సందర్భంగా పోలింగ్ నిర్వహణకు సంబంధించిన అన్ని విషయాలు, పి.ఒ ల బాధ్యతలు తెలుసుకున్నప్పుడే పీఓ లు సక్రమంగా పోలింగ్ కేంద్రంలో పోలింగ్ నిర్వహించగలరని, కాబట్టి శిక్షణను సీరియస్ గా, శ్రద్ధగా నిర్వహించాలన్నారు. పీఓలకు శిక్షణ సమయంలో వారి




విధులకు సంబంధించిన హ్యాండ్ బుక్ అందజేయాలనీ, నిబంధనలతో పాటు బ్యాలెట్ బాక్స్ నిర్వహణ హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇవ్వాలనీ సూచించారు. శిక్షణ కు వచ్చే పీఓ లకు పోస్టల్ బాలట్ ఫారం 14 కూడా అందజేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఏం జరిగిన పీఓలదే బాధ్యత అని, జాగ్రత్త గా వ్యవహారించాలని వారికి తెలియజేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డివో సుబ్రహ్మణ్యం, డీపీఓ రఘునాథ్, డప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, డిఈఓ అబ్దుల్ఇ ఘని, ఏ ఓ భాను, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రామన్ పాడ్ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలి

## బీసీ పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 4 (నినాదం):** రామన్ పాడు ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలని బిసి పొలిటికల్ జేఏసీ మదనాపురం మండల అధ్యక్షుడు బి.మహేందర్ నాయుడు కోరారు. శనివారం బీసీ సంఘం జేఏసీ నాయకులు రామన్ పాడు ప్రాజెక్టును సందర్శించి మాట్లాడారు. ప్రాజెక్టులో నీళ్ల పుష్కలంగా ఉన్నప్పటికీ ప్రజలకు రైతులకు అందించడంలో అధికారులు విఫలం చెందారని అన్నారు.8 నెలల నుండి సాకులు చెప్తున్నారే తప్పా పనితనంలో ఎటువంటి మార్పులు లేవని అధికారుల తీరుపై విరుచుకుపడ్డారు.గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు రామన్ పాడ్ ప్రాజెక్టును గానీ నీటిని అందించడంలో గానీ అధికారులు, నాయకులు, పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అధికారులపై చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తాగునీటిని అందించడంలో తోడ్పాటు కావాలని సూచించారు.పర్యాటకులు, వాహనదారులు, రైతుల ప్రయాణానికి రోడ్డు మార్గం సరిగ్గా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వెంటనే బీటీ రోడ్డును వేయించాలన్నారు. నెలరోజుల్లో ప్రాజెక్ట్ పక్కల వరి కొనుగోలు కేంద్రం స్టార్ట్ అయితుందన్నారు. ఎవరికీ ఇబ్బంది కలగకుండా ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ మంచి నీటిని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఏసి జిల్లా నాయకులు చెలిమిల్ల రామన్ గౌడ్, మదనాపురం కన్వీనర్ నరసింహ నాయుడు, ఆత్మకూర్ మండల కన్వీనర్ మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.



# జన హృదయనేతకు జననీరాజనం





## పుట్టినరోజు వేడుకల్లో ఉప్పొంగిన ప్రజాభిమానం

## భారీ కాన్వాయ్‌తో స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి జన్మదినోత్సవంలో సేవా కార్యక్రమాలు

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 4 (నినాదం):** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి 67వ జన్మదినాన్ని శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో అభిమానుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు.అత్యంత కోలాహలంగా, నాయకుల, కార్యకర్తల, అభిమానుల, శ్రేయోభిలాషుల అభినందనలు, శుభాకాంక్షలతో నిరంజన్ రెడ్డి స్వగృహం



సందడిగా మారింది. భారీ కాన్వాయ్ తో ఇంటికి చేరుకున్న నిరంజన్ రెడ్డి యువత అధ్యక్షులు సూర్యవంశం గిరి, చిట్యాల రాము, సునీల్ వాల్మీకి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ప్రారంభించి సర్వమత ప్రార్థనల నడుమ వేదపండితుల, మతపెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు.అభిమాని మోహన్ ఆపిల్ పండ్లతో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు అందుకున్నారు.పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.నాగవరం గ్రామంలో నిరంజన్ రెడ్డి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.అభిమానులు, శ్రేయోభిలాషులు, నాయకులు బాణసంచా కాల్చి శాలువాలు, నిలువెత్తు పూలదండలు ఇచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమములో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, జోహెబ్ హుస్సేన్, ఘనపూర్ నాయకులు లక్ష్మారెడ్డి, రాళ్ళ కృష్ణయ్య, వనపర్తి మండల నాయకులు కె.మాణిక్యం, వెంకట్ రావు, మాధవ్ రెడ్డి, ధర్మా నాయక్,సాయి యాదవ్,పెద్దమందడి నాయకులు రఘుపతి రెడ్డి, వేణు యాదవ్, మోహన్ యాదవ్, సేనాపతి,పెబ్బేరు నాయకులు ఎద్దుల కరుణశ్రీ, వనం రాములు, దిలీప్ రెడ్డి, గోపాల్ పేట నాయకులు బాలరాజు, చంద్రశేఖర్, శ్రీనివాస్, కె.భాస్కర్, మతీన్, మాన్య నాయక్, ఏదుల నాయకులు రమేష్, రాజారెడ్డి,అబ్దుల్లా, రేవల్లి నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ముగిసే వరకు ప్రజావాణి రద్దు

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 4 (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయి, కోడ్ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని స్పష్టం చేశారు.ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రజావాణికి ఎవరూ రావొద్దని కోరారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో.. బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

## మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



**మిర్యాలగూడ, అక్టోబర్ 4 (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు భాస్కర్ రావు కోరారు శనివారం మిర్యాలగూడ బీఆర్ఎస్ కార్యాలయంలో మిర్యాలగూడ మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం స్థానిక సంస్థల ఎన్నికలలో మన పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, విభేదాలను పక్కన పెట్టి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ తెలిపారు.. ఇందుకోసం కార్యకర్తలంతా సమష్టిగా ముందుకెళ్లాల్సిన అవసరముంది.తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీని గెలిపించి తప్పుచేశామని ప్రజలు పశ్చాత్తాపపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్న పింఛన్లు పెంచలేదని, రుణమాఫీ చేయలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఈ అవకాశాన్ని మనం అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమములో తిప్పన విజయసింహారెడ్డి అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి , చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి , జొన్నలగడ్డ రంగారెడ్డి , మట్టపల్లి సైదులు, వెంకటరమణ చౌదరి పేలపోలు తిరుపతమ్మ గారు, అమరావతి సైదులు, నరసింహారెడ్డి, బిక్షం, లలిత, రవీందర్, శంకర్ నాయక్, సైదా నాయక్ సైదా నాయక్ సూర్య నాయక్ వెంకట్రాం, మాంజా నాయక్ రమణ ధర్మానాయక్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి,, అశోక్ రెడ్డి, పులి జగదీష్, మాజీ ఎంపీటీసీలు మరియు మాజీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు మరియు ఉపసర్పంచులు గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల విద్యార్థులపై.. ప్రభుత్వం కక్షసాధింపు

**మిర్యాలగూడ సెప్టెంబర్ 4 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాల విద్యార్థుల పట్ల కక్ష సాదింపు చర్యలకు పాల్పడుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.దసరాకు ముందు ఫీజు బకాయిలు విడుదల చేస్తామని మాట ఇచ్చి మాట తప్పిందని ఒకవైపు బీసీ సంఘాలు,విద్యార్థి సంఘాలు మరోవైపు కాలేజీ యాజమాన్యాలు ఎన్నిసార్లు ధర్నాలు,విజ్ఞప్తులు, ముట్టడిలు చేసిన ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదని అసలు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు.కోర్సు పూర్తి అయిన విద్యార్థులు ఫీజులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలేజీ యాజమాన్యాలు మాత్రం ఫీజులు మొత్తం చెల్లిస్తేనే ఒరిజినల్ ధ్రువపత్రాలు ఇస్తామని అంటున్నాయన్నారు.ఈ యొక్క పథకాన్ని కావాలని నీరు కార్చే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుందన్నారు.



# సుమిత్ర భాయ్ అంత్యక్రియలకు.. పలువురు హాజరు



**మిర్యాలగూడ అక్టోబర్ 4(నినాదం):** సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ సతీమణి సుమిత్ర భాయ్ అంత్యక్రియలు శనివారం ముగిసాయి.ఆమె మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె మృత దేహం ను మాజీ ఎమ్మెల్యే లు జూలకంటి రంగారెడ్డి, నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయసింహా రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ లు చేరుపల్లి సీతారాములు, అలుగుబెల్లి నర్సిరెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి, సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హిందూ స్మశాన వాటికలో సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. సంతాపం తెలిపిన వారిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ, సయ్యద్ హాసం, కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున,ప్రభావతి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, నూకల జగదీష్ చంద్ర, పారేపల్లి శేఖర్ రావు, ఎండి సలీం, సత్తయ్య, రవి నాయక్,డా మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, వరలక్ష్మి, సీతారాములు, రెమీడల పరుశురాములు, వినోద్ నాయక్, శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, అయూబ్, ఏం సిపిఐ యు రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య, టిడిపి నాయకులు బంటు వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు బంటు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ అనుముల మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వాడపల్లి రమేష్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే నా లక్ష్యం

**ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే**

**గోదావరిఖని అక్టోబర్ 04 (నినాదం):** రామగుండం నియోజకవర్గ అభివృద్ధే తన ప్రథమ లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మరోసారి నిరూపించారు. ఈరోజు ఆయన గోదావరిఖనిలో నిర్మించనున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి అనుకూలమైన స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన విద్యా సదుపాయాల ఏర్పాటు ద్వారా యువత భవిష్యత్తు మెరుగవుతుందనే నమ్మకంతో ఈ ప్రాజెక్టును ఆరంభించామని తెలిపారు. విజ్ఞాన సముపార్జనకు, విద్యార్థుల అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం సృష్టించేందుకు తాము ఎంతగానో కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం గోదావరిఖని పరిధిలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే కేంద్రంగా మారనుంది. ఇప్పటికే నూతనంగా ప్రతిపాదించిన ఈ కళాశాల కోసం అవసరమైన భూమి ఎంపిక ప్రక్రియను మొదలుపెట్టామని, తదనుగుణంగా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి స్థలాన్ని



పరిశీలించినట్లు చెప్పారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ" విద్య ప్రతి ఇంటికి అందాలి. పట్టణం మరియు ప్రస్తుత పరిసర గ్రామాలలో విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో అధిక ఖర్చుతో చదువుతున్న వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ కళాశాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్నాం" అని తెలిపారు. అలాగే, ఈ కళాశాల నిర్మాణానికి సంబంధించి త్వరితగతిన పరిపూర్ణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. భవిష్యత్‌లో ఈ కళాశాల



ప్రాంతానికి ఒక విద్యా హబ్‌గా మారే విధంగా అత్యాధునిక సదుపాయాలతో నిర్మించాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం కోసం విద్య సాధనమవాలి అని నినదిస్తూ, ప్రతి విద్యార్థి తాను కోరుకున్న విద్యను పొందే హక్కును కలిగి ఉండాలని, ఇందుకోసం ప్రభుత్వ నిబంధనలలో వీలైనన్ని మార్పులు తీసుకురావాలని కూడా శాసనసభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ముధోల్ ఎమ్మెల్యే



**నిర్మల్ ప్రతినిధి , అక్టోబర్ 4(నినాదం) :** నిర్మల్ జిల్లా బాసర మండలంలో ఎమ్మెల్యే పవర్ రామా రావు పటేల్ బాధిత కుటుంబాలను పరామర్శించడం జరిగింది, సాలాపూర్ కోట తదితర గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబాలకు ఈరోజు పవర్ రామా రావు పటేల్ మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఆప్యాయంగా పలకరించి పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పారు మరియు కష్టసుఖాలు వస్తూపోతుంటాయని, అధైర్య పడవద్దు అని తెలిపారు

## కడెం ప్రాజెక్టు గేట్లు నుంచి దిగువకు నీటి విడుదల

**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 4(నినాదం) :** నిర్మల్ జిల్లాలో నీ కడెం ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నందున, ప్రాజెక్టు వరద గేట్ల నుంచి నీటిని ఏ క్షణంలోనైనా విడుదల చేయడం జరుగుతుందని కడెం ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండిపోవడంతో శనివారం నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. పశువులు గాని గొర్రెలు, మేకల కాపలాదారులు, రైతులు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.


## కనకాపూర్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు





**నిర్మల్ ప్రతినిధి /లోకేశ్వరం అక్టోబర్ 4 (నినాదం):** లోకేశ్వరం: మండలంలోని కనకాపూర్. గ్రామాలలో శనివారం సాయంత్రం బతుక మ్మ సంబురాలను ఘనంగా జరుపుకొన్నారు. గునుగు,టేకు పువ్వు, తంగేడు, బంతి రకరకాల పూలను సేకరించి మహిళలు పిల్లలు, బతుకమ్మలను అందంగా పేర్చి, పూజ లు చేశారు. ముందుగా హనుమాన్ మందిరంకు వెళ్లి పూజలు చేశారు. అలాగే దుర్గా మాత మండపం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం గ్రామంలో ఆయా విధుల గుండా బతుకమ్మ పాటలతో ఊరేగింపు నిర్వహించారు. బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు. అంతా ఒక్కచోట చేరి బతుకమ్మ సంబురాలు చేసుకున్నారు. కోలాటాలు ,బతుకమ్మ పాటలతో మార్మోగింది. ఆనంతరం సమీపంలోని చెరువులో బతుకమ్మలను భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు.

### గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**భీమదేవరపల్లి అక్టోబర్ 4 (నినాదం) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని కొత్తపల్లిలో శుక్రవారం రోజు విషాదం నెలకొంది. పండుగ రోజు తన తమ్ముని ఇంటికి వచ్చి తిరిగి వెళుతుండగా వేల్పుల పోచయ్య అనే వ్యక్తి గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందిన ఘటన స్థానికంగా చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోమటిపల్లి గ్రామానికి చెందిన వేల్పుల పోచయ్య (60) అనే వ్యక్తి కొత్తపల్లి కి వచ్చి తిరిగి వెళుతుండగా శుక్రవారం రోజు సాయంత్రం సుమారు 8 గంటల సమయంలో దుర్గమ్మ గుడి దగ్గర గుర్తు తెలియని వాహనం వెనుక నుండి ఢీకొనడంతో కాళ్లకు, తలకు తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే మృతి చెందినట్లు ముల్కనూర్ ఎస్సై ఎం రాజు తెలిపారు. మృతుని సోదరుడు వేల్పుల సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఎన్నికల కౌటింగ్ కేంద్రం పరిశీలన



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్4(నినాదం) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల/కళాశాలలో ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల కౌంటింగ్ కొరకు ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ గదులను శనివారం ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పి కాంతిలాల్ సుభాష్ పాటిల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల ను నిబంధనలకు లోబడి నిర్వహించాలని అన్నారు. ఈ నెల 9వ తేదీ నుండి ఎంపిటిసి, జెడ్పిటిసి స్థానాల ఎన్నికల ప్రక్రియ మొదలవుతుందని, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలను జిల్లాలో రెండు విడతలుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు ఉన్నందున కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ గదులలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ ను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాటు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, తహసిల్దార్ రియాజ్ అలీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, జిల్లా పరిషత్ కార్యాలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన శంకర్ రెడ్డి.. కుర్ర నూకరాజు



**గోదావరిఖని అక్టోబర్ 04 (నినాదం):** అంతర్గాం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గీట్ల శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుర్ర నూకరాజు లు శనివారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కండువా కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన శంకర్ రెడ్డి, నూకరాజు లకు శుభాకాంక్షలు తెలిపి క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే కాక, రానున్న పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. వారితో పాటుగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మడ్డి వెంకటేష్ గౌడ్, కాంపెల్లి సంతోష్ లతో పాటు కార్పోరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, నాయకులు దీటి బాలరాజు, మారెల్లి రాజిరెడ్డి తదితర నాయకులున్నారు..

## కాంట్రాక్ట్ కార్మికులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

**ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**



**గోదావరిఖని అక్టోబర్ 04 (నినాదం):** శనివారం రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ని రామగుండం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలుసుకుని హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమం కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అసెంబ్లీలో సుమారు 22 సార్లు గొంతు వినిపించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ని కలిసి కాంట్రాక్ట్ కార్మికుల కు అద నంగా 500 బోనస్ మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి, మొత్తం ?5,500 బోనస్ ఇవ్వ డానికి ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాటాడుతూ, "కాంట్రాక్ట్ కార్మికులు ప్రభుత్వానికి పునాది లాంటి వారు. వారి కష్టానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుం ది. భవిష్యతులో ప్రయోజనాలు కల్పించే దిశగా కృషి చేస్తాం" అని తెలిపారు...

## పదవీ విరమణ ప్రయోజనాలు రిటైర్డు ఉద్యోగుల హక్కు

**పెన్షన్ కోసం ఏడాదిన్నరగా ఎదురుచూపులు**
**7న కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయండి**
**రేవా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొహెడ చంద్రమౌళి**




**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 04 (నినాదం) :** పదవి విరమణ చేసిననాడే ఉద్యోగ ప్రయోజనాలు ఉద్యోగి ఖాతాలో జమచేయాలని, చట్టాలు చెబుతున్నా పాలకులు మాత్రం రిటైర్డు ఉద్యోగులపై నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారని, రిటైర్డు ఉద్యోగుల సంక్షేమసంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొహెడ చంద్రమౌళి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2004 లో పదవి విరమణ చేసిన ఉద్యోగులకు ఏడాదిన్నరగా రెటయిర్మెంటు బెనిఫిట్లు మంజూరు చేయకుండా,ప్రభుత్వం జాప్యం చేయడం అన్యాయమని అన్నారు. గ్రాట్యుటి,కమ్యూటేషన్,జి.పి.ఎఫ్,జి ఐ,ఎస్,నగదు సెలవులు వంటి సదుపాయాలు పెండింగులో ఉన్నాయని వాపోయారు. గ్రాట్యుటీ కింద కేంద్ర ప్రభుత్వం రూ.20 లక్షలు ఇస్తుండగా,రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రూ.16 లక్షలు చెల్లించి చేతులు దులుపుకోవడం పట్ల అభ్యంతరం తెలిపారు. పదవి విరమణ ప్రయోజనాలు అందుతాయోలేదోనన్న బెంగతో పలువురు రిటైర్డు ఉద్యోగులు, మనోవ్యధకు గురై చనిపోయారని నిస్సహాయత వ్యక్తం చేశారు. 17 నెలలపాటు నెలవారిగా డి.ఏ చెల్లిస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం,3 నెలలు మాత్రమే చెల్లించి మోసం చేసిందన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే పెండింగ్ బకాయిలు చెల్లించాలని లేనిపక్షంలో ఉద్యమబాటను చేపట్టవలసి ఉంటుందని హెచ్చరించారు. దీనిలో భాగంగా ఈనెల 7న ఉమ్మడి జిల్లాల్లో కలెక్టరేటుల ముందు జరిగే నిరసన ప్రదర్శనలో రిటైర్డు ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని చంద్రమౌళి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి సుంకిచర్ల ప్రభాకరరావు, కోశాధికారి కనపర్తి దివాకర్,ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు నరెడ్ల వెంకట్ రెడ్డి,కోడం వెంకట రాములు తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో ముధోల్ మున్నూరు కాపుల సమావేశం సంఘ భవనం ఏర్పాటు



**నిర్మల్ ప్రతినిధి, (బాసర) అక్టోబర్ 4 (నినాదం) :** ?నిర్మల్ జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రం బాసరలో ఉన్న ఆర్యవైశ్య సత్రం వేదికగా ముధోల్ నియోజకవర్గ స్థాయి మున్నూరు కాపు సంఘం సభ్యుల ప్రత్యేక సమావేశం అత్యంత ఘనంగా జరిగింది. సంఘం అధ్యక్షుడు రోళ్ల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముధోల్ నియోజకవర్గం నలుమూలల నుంచి సుమారు 1000 మందికి పైగా మున్నూరు కాపు సంఘం సభ్యులు, నాయకులు, మహిళలు హాజరయ్యారు. సంఘ భవన నిర్మాణానికి స్థల పరిశీలన సమావేశంలో మున్నూరు కాపుల ఐక్యత, సామాజిక అభివృద్ధి, సభ్యుల సంక్షేమంపై కీలక చర్చ జరిగింది. సంఘ బలోపేతం కోసం ఒక ప్రత్యేక భవనాన్ని నిర్మించాలని సభ్యులు ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు రోళ్ల రమేష్ మాట్లాడుతూ, "మున్నూరు కాపు సంఘం కోసం స్థలాన్ని ఇప్పటికే పరిశీలించడం జరిగింది. అతి త్వరలోనే స్థలాన్ని ఖరారు చేసి, అన్ని వసతులతో కూడిన సంఘ భవన ఏర్పాటుకు తొలి అడుగు పడుతుంది. ఈ భవన నిర్మాణానికి మా వంతు పూర్తి కృషి చేస్తాం," అని హామీ ఇచ్చారు. ఈ సంఘ భవనం ఏర్పాటు ద్వారా నియోజకవర్గంలోని మున్నూరు కాపు కుటుంబాలకు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి, విద్యార్థులకు, నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు ఒక వేదిక ఏర్పడుతుందని నాయకులు తెలిపారు. మున్నూరు కాపులంతా ఆర్థికంగా, రాజకీయంగా మరింత శక్తిమంతం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సంఘ భవన ఏర్పాటు దిశగా తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని సమావేశానికి వచ్చిన సభ్యులందరూ హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో గ్రామ, మండల స్థాయిలో కూడా సంఘ కార్యక్రమాలను ముమ్మరం చేయాలని తీర్మానించారు.

## బీజేపీని వదిలి కాంగ్రెస్‌లో చేరిన బీజేపీఎంపీటీసీ అభ్యర్థి

**వందమంది కార్యకర్తలతో కాంగ్రెస్ లో చేరిక**



**నిర్మల్ ప్రతినిధి , (ముధోల్ ) అక్టోబర్ 4(నినాదం) :** ముధోల్:స్థానిక సంస్థల ఎన్నికల ముందు బీజేపీ కి బిగ్ షాక్ తగిలి ఉంది. మండలంలోని అష్ట గ్రామం నుండి బిజెపి కార్యకర్త ఎంపిటిసి అభ్యర్థి అప్పన్న మురళి సుమారు వందమంది కార్యకర్తలతో ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు సమక్షంలో శనివారం బీజేపీ ని వీడి కాంగ్రెస్ గూటికి చేరారు. పార్టీలో చేరిన వారిని మాజీ ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించారు. ఇలా స్థానిక సమరం ముందు ఒక పార్టీ కార్యకర్తలు ,ముఖ్య నాయకులు ఇతర పార్టీల్లో చేరడం పార్టీలకు ఎదురుదెబ్బే. రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల ఆకర్షితులై అష్టా గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులైన రావుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేస్తూ స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు సురుగుల శ్రీనివాస్ ,మెట్టు గంగాధర్, ఇందూర్ ముత్యం, కొంత రాజేశ్వర, అనిల్ ,బాలగారి ముత్యం సురుగుల కోటయ్య మోహన్ ,బుండాజి ముత్యం పాల్గొన్నారు.

## హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన కృషి



**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 4 (నినాదం) :** హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్ ఎస్ ఎస్ కృషి చేస్తుందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ జిల్లా క్రీడా అధ్యక్షులు అన్నం వాసుదేవారెడ్డి పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ మల్లాపూర్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విజయదశమి ఉత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయ పరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న పెద్దమల చరణ్ కుమార్ మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ ఈ దేశ అఖండతకు, వ్యక్తి నిర్మాణానికి, హిందుత్వ పరిరక్షణకు చేపడుతున్న చర్యలు అందరూ స్వాగతించాలని కోరారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ ఎస్ ఎస్ ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖండ శారీరక్ ప్రముఖ్ ముఖేష్, స్వయంసేవకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోదీ సాహసోపేత నిర్ణయాలే దేశం సురక్షితం

**స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుస్తాం**
**బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి**



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 04 (నినాదం) :** భారతువైపు శత్రుదేశాలు కన్నెత్తి చూడటానికే భయపడేలా చేసిన దేశప్రధాని నరేంద్ర మోదీ చేతుల్లో దేశం సురక్షితంగా ఉందని మోదీ తీసుకున్న సాహసోపేత నిర్ణయాలే దేశాన్ని బలమైనశక్తిగా నిలబెట్టాయని, భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ,రాబోయే స్థానిక ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లాలో అత్యధిక సర్పంచి,ఎంపిటీసి,జడ్పిటీసి స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని తెలిసే హడావుడిగా ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన 6గ్యారెంటీలు,420 హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రంలోని వృద్దులు,వితంతువులు, మహిళలు,యువతను కాంగ్రెస్ పార్టీ ఘోరంగా మోసం చేసిందని ఆరోపించారు. యూరియా సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేసిందని మండిపడ్డారు. ఎమ్మెల్యేలు,మంత్రులు అవినీతిలో కూరుకుపోయారని, అక్రమ కేసులు పెట్టి బిజెపి కార్యకర్తలను జైళ్ళకు పంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్యకు ప్రతిచర్య తప్పదని స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావుపై నేరుగా మాటలదాడి చేశారు. బి.సి.లపై కపటప్రేమను కురిపించి రిజర్వేషన్ల అంశానికి ఎగనామ పెట్టారని, బి.సి.ల నుండి వచ్చే ప్రతిఘటనను తప్పించుకోవడానికే పార్టీలో బిసిల రిజర్వేషన్ల నాటకానికి తెరలేపారని ఎద్దేవా చేశారు. పార్టీలో గ్రూపులు, వర్గాలకు తావులేదని,కష్టపడ్డవారికి, గెలుపు గుర్రాలకు టికెట్ దక్కుతుందని స్పష్టం చేశారు. జిల్లాలో ఎం.పి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు దగ్గరుండి ప్రచారం చేస్తారని తెలిపారు. ఈ సమావే శంలో నాయకులు మీస అర్జునరావు,గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, ఠాకూర్ రాంసింగ్,నల్లా మనోహరరెడ్డి, గంటల రమణారెడ్డి,మేరుగు హనుమంతు గౌడ్,శిలారపు పర్వతాలు,పల్లె సదానందం,పర్శ సమ్మయ్య, కడారి అశోక్ రావు,కోమల్ల మహేష్, కన్నం అంజయ్య, గుర్రాల వీరేశం,అమరగాని ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా డాక్టర్ వెంకటమూర్తి



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 4 (నినాదం)** తెలంగాణ జాగృతి వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ వై. వెంకట మూర్తి ఎన్నికయ్యారు. జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అధ్యక్షతన శనివారం తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో జాగృతి రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని, రాష్ట్ర అనుబంధ సంఘాల అధ్యక్షులను ప్రకటించారు. ఈ కార్యవర్గంలో మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు, సంఘ సేవకులు డాక్టర్ వై.వెంకట మూర్తి తెలంగాణ జాగృతి రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఆయన ఎంపిక పట్ల మహబూబ్ నగర్ జిల్లా వైద్యులు, రాష్ట్ర డెంటల్ డాక్టర్ అసోసియేషన్ తోపాటు జిల్లా కవులు, కళాకారులు, జాగృతి కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు, తెలంగాణ జాగృతి నాయకులు సయ్యద్ కలాం పాషా మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రమే ఏకైక లక్ష్యంగా 2001 నుండి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ కవితక్క ఆదేశించిన కార్యక్రమాల్లో పాల్గొంటూ కవితకు అత్యంత సన్నిహితుడిగా పేరు పొందారని చెప్పారు. 2012 నుండి తెలంగాణ జాగృతి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడిగా జాగృతిని బలోపేతం చేస్తూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లారని, జిల్లాలో నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో భాగంగా పాలమూరు పట్టణంలో జాగృతి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ సంస్థలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి చూపించారని అన్నారు. గ్రహణం వల్ల అంగవైకల్యం కలిగిన చిన్నారులకు వెయ్యి మందికి పైగా చిన్నారులకు ఉచిత శాస్త్ర చికిత్స చేయించారని, గ్రామీణ ప్రాంతాలలో దంత సమస్యల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు, స్కూల్ విద్యార్థులకు ఉచిత వైద్యం శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ డాక్టర్ అసోసియేషన్ జాక్ జేఏసీ ఏర్పాటు చేసి వైద్యులను తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములను చేశారని, వీరి సేవలను గుర్తించి కవితక్క తెలంగాణ రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడిగా నియమించడం పట్ల పాలమూరు మేధావులు, పుర ప్రముఖులు, కవులు, కళాకారులు, జాగృతి నాయకులు అభినందనలు తెలుపుతున్నారని చెప్పారు.



## కొమురం భీమ్ వర్ధంతి వేడుకలకు
# పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలి
### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 04(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కెరమెరి మండలం జోడేఘాట్ లో ఈ నెల 7న నిర్వహించనున్న కొమురం భీం వర్ధంతి కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో కొమురం భీం వర్ధంతి కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొమురం భీం వర్ధంతి వేడుకలలో త్రాగునీరు, రవాణా, భోజన వసతి, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరాలు, పారిశుద్ధ్యం కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని, ఆర్.టి.సి. అధికారులు వర్ధంతి వేడుకలకు వచ్చే ప్రజల కొరకు బస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా సురక్షిత నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని, ప్రజలకు వాటర్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. వర్ధంతి కార్యక్రమంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, కార్యక్రమానికి వచ్చే ప్రజలకు భోజన వసతి కల్పించాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. రవాణాలో ఇబ్బందులు కలగ కుండా రహదారి మరమ్మత్తులు చేపట్టాలని, పోలీసు శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమానికి బందోబస్తు కల్పించాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేసి కొమురం భీమ్ వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, ఇంజనీరింగ్ అధికారులు, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**7న విద్యా సంస్థలకు సెలవు**

కొమురం భీం 85వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 7వ తేదీన ప్రకటించిన సెలవుకు బదులుగా నవంబర్ 8వ తేదీ రెండవ శనివారం రోజును పని దినంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# మేమంటే మేము..

### కాంగ్రెస్ నుండి బరిలో నిలిచేందుకు వెల్లువెత్తిన దరఖాస్తులు
### ఒక్కో సర్పంచ్ స్థానం నుండి పదికి పైనే అప్లికేషన్లు.. జెడ్పీటిసికి ఎనిమిది పైనే..
### డిసిసి జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 4 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి ఊపందుకుంది. దీనిలో భాగంగా అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచ్ జెడ్పిటిసి ఎంపిటిసి అభ్యర్థులుగా బరిలో నిలిచేందుకు మేమంటే మేమంటూ దరఖాస్తులు చేసుకుంటున్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పోటీలో. ఉండాలనుకునే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కాగా ఒక్కో సర్పంచ్ స్థానానికి పదికి పైగానే దరఖాస్తులు రాగా జడ్పిటిసి స్థానాలకు ఒక్కొక్క దానికి దాదాపు 8 కి పైగానే దరఖాస్తులు వచ్చాయి. కాగా స్థానిక శాసనసభ్యుల సూచనల మేరకు గెలుపు గుర్రాలకే పార్టీ బీఫామ్ ఇచ్చే విధంగా ఒక్కో మండలం నుంచి జడ్పిటిసి స్థానాలకు ముగ్గురు పేర్లు అధిష్టానానికి పంపనున్నట్టు సమాచారం. అదేవిధంగా ఎంపీటీసీ సర్పంచ్ స్థానాలకు కూడా ముగ్గురు పేర్లను ప్రతిపాదించే అవకాశం ఉంది. ముఖ్య కార్యకర్తల సమావేశంలో పలువురు ప్రముఖులు మాట్లాడుతూ... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మళ్ళీ సత్తా చాటే సమయం ఆసన్నమైందని, ప్రతి కార్యకర్త నాయకుడు ఏకమై కృషి చేసి పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి అని పిలుపునిచ్చారు. అనంతరం అధ్యక్షులు పొదెం వీరయ్య మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొత్తగూడెంలో నిర్వహించామని తెలిపారు. ఆదివారం ఉదయం అశ్వారావుపేట, మధ్యాహ్నం ఇల్లందు నియోజకవర్గాల్లో కూడా శాసనసభ్యుల ఆధ్వర్యంలో ఈ దరఖాస్తు స్వీకరణ సమావేశాలు జరుగుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా సోమవారం ఉదయం పినపాక నియోజకవర్గంలో, మధ్యాహ్నం భద్రాచలం నియోజకవర్గంలో ముగింపు సమావేశాలు, దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి జడ్పిటిసి నియోజకవర్గానికి ముగ్గురు సభ్యులను నియోజకవర్గ కమిటీల ద్వారా ఎంపిక చేసి పంపించనున్నట్లు, అలాగే స్థానిక శాసనసభ్యుల సిఫార్సులు కూడా పరిగణనలోకి తీసుకుంటామని వివరించారు. సమావేశం ప్రారంభానికి ముందు దివంగత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అకాల మరణంపై చింతిస్తూ, 2 నిమిషాల మౌనం పాటించారు. అనంతరం వేదికపై ఉన్న నాయకులు మాట్లాడి అభ్యర్థుల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సమావేశం లో టీపీసీసీ జనరల్ సెక్రటరీలు మోతుకూరి ధర్మారావు, నాగ సీతారాములు, టీపీసీసీ సభ్యులు బాల శౌరి, ఏనుగుల అర్జునరావు, తోట దేవి ప్రసన్న, పసుపులేటి వీరబాబు, గడిపల్లి కవిత, కొత్వాల్ శ్రీనివాస్, కోనేరు చిన్ని, యడవల్లి కృష్ణ, బిక్కసాని నాగేశ్వరావు, జలీల్, మొహమ్మద్ ఖాన్, చీకటి కార్తీక్, రామ్ లక్ష్మణ్, సురేష్ నాయక్, గద్దల రమేష్, నూకల రంగారావు తదితరులు పాల్గొన్నారు



## శాంతి కపోతాలను
# ఎగిరేసిన మాజీ మంత్రి

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 4 (నినాదం):** రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మైనార్టీ నేతల మధ్య ఘనంగా జరుపుకున్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ముస్లిం మైనార్టీ యూత్ నాయకులు ఆయన నివాసానికి భారీగా చేరుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని మైనార్టీ యూత్ నాయకులు నిరంజన్ రెడ్డిని ఆకాంక్షించారు. మైనార్టీ యూత్ కోలహాలం మధ్య మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శాంతి కపోతాలను ఎగరవేశారు. ముస్లిం మైనార్టీ యూత్ నేతలు నిరంజన్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ యూత్ నాయకులు అస్లాం, జోహేబ్, జావీద్, యూసుఫ్, అమీర్, నయూమ్, అదానాన్, సమీర్, సోహెల్, ఇంతియాజ్, సయ్యద్, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### అమ్మవారి శోభా యాత్ర.. మహిళలచే దాండియా
### మహారాష్ట్ర బృందంచే డోల్ వాయిద్యం
### బాణసంచా కాలుస్తూ పెద్ద ఎత్తున ఊరేగింపు



కల్వకుర్తి, అక్టోబర్ 04 (నినాదం) : కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గత పది రోజులుగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగా వైభవంగా నిర్వహించామని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం చివరి రోజు అమ్మవారి శోభా యాత్రను అంగరంగా వైభవంగా ఊరేగింపు మేళతాలతో మహిళల దాండియా కోలటలతో, యువకుల ఆటపాటలతో, బాణసంచా కాలుస్తూ ఊరేగింపు నిర్వహించారు. ముందుగా అమ్మవారికి కుంభం, ఖడ్గలు, అనంతరం అమ్మవారి వద్ద ఏర్పాటు చేసిన లడ్డూను వేలం పాట నిర్వహించారు. 82,116 రూపాయలకు ఇప్పప్పడు బాలస్వామి దక్కించుకున్నారు. దేవాలయం చైర్మన్, ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అమ్మవారిని 10 రోజులపాటు వివిధ రూపాల్లో అలంకరించి అమ్మవారి చీరలను వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటి పడి చీరలను దక్కించుకున్నారు. వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రధాన కూడళ్ల ద్వారా శోభా యాత్ర ఊరేగింపు కొనసాగింది. నరసింహ స్వామి , హిరణ్య కశిపుడు పాత్రలు అందరినీ ఆకట్టుకుంది. సాయంత్రం ఎల్లికల్ రోడ్డు లోని శ్రీనివాస్ రికార్డు గ్రేటర్ ఇండస్ట్రీలో అమ్మవారి అబృవత స్నానంతో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ముగింపు. ఈ సందర్భంగా దాతలను బహుమతులతో శాలువా కప్పి ఘనంగా సన్మానించిడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, డి నితిన్, కోశాధికారిలు పోల గిరిబాబు, సంబ తరుణ్, ఉత్సవ కమిటీ సలహాదారులు వాస శేఖర్ తదితరులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



NINADAM CINEMA

# దూకుడు మీదున్న ధనుష్



ఈ ఏడాది సౌత్ హీరోల నుంచి వరుస సినిమాలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. అదే తరహాలో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటుడు ధనుష్ కూడా హిట్ ఫట్‌తో సంబంధం లేకుండా తన సినిమాలతో జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే కుబేర, ఇడ్లీ కొట్టు సినిమాలను ఈ ఏడాదిలోనే రిలీజ్ చేసిన ధనుష్, వీటి తర్వాత కూడా వెనక్కి తగ్గకుండా మరిన్ని ప్రాజెక్టులను రెడీ చేస్తున్నాడు. బాలీవుడ్‌లో తన మరో సినిమా తేరే ఇష్క్ మైన్ ఫైనల్ స్టేజ్‌కి చేరుకుంది. ఈ చిత్రం నవంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. తమిళ సినిమాలతో పాటు హిందీ సినిమాల్లో కూడా తనకంటూ ఓ ప్రత్యేకమైన మార్కెట్ ఉన్న ధనుష్, ఈ మూవీతో బాలీవుడ్ ఆడియన్స్‌ను మళ్లీ ఆకట్టుకోబోతున్నాడు. ఇక ఈ సినిమా తర్వాత ఎక్కువ గ్యాప్ లేకుండానే తన 54వ సినిమా కూడా థియేటర్లలోకి రానుంది. దర్శకుడు విగ్నేష్ రాజా తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్ షూటింగ్ ఇటీవలే పూర్తి అయ్యింది. అందువల్లే ఫిబ్రవరి 2026 లో ఈ సినిమా రిలీజ్ చేయాలని మేకర్స్ ఇప్పటికే నిర్ణయించుకున్నారని సమాచారం. ఇలా వరుస సినిమాలను ప్లాన్ చేస్తూ, రిలీజ్ చేసేందుకు సిద్ధం అవుతున్న ధనుష్ తన కెరీర్ పేస్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. ఒకేసారి తమిళం, హిందీ సినిమాలు చేస్తూ, విభిన్న జానర్స్‌లో ప్రేక్షకులను అలరించే ప్రయత్నం చేస్తున్న ధనుష్ రాబోయే నెలల్లో ఫ్యాన్స్‌కి నిజంగానే ఫుల్ మాస్ ట్రీట్ ఇవ్వబోతున్నాడు.

# ఓటీటీలోకి మిరాయ్

తేజ సజ్జా, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో కార్తిక్ ఘట్టమనేని తెరకెక్కించిన ఫాంటసీ అడ్వెంచర్ 'మిరాయ్' బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమా తాజాగా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జియో హాట్‌స్టార్ వేదికగా అక్టోబర్ 10 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ సంస్థ ఓ పోస్టర్ పంచుకుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఇది అందుబాటులోకి రానున్నట్లు జియో హాట్‌స్టార్ తెలిపింది. కథేంటంటే: సామ్రాట్ అశోక్ కళింగ యుద్ధం గెలిచాక.. జరిగిన విధ్వంసాన్ని తలచుకుని పశ్చాత్తాపడతాడు. ఆ వినాశనానికి తనలోని దైవశక్తే ఓ కారణమని భావించి.. ఆ శక్తిని తొమ్మిది గ్రంథాల్లో నిక్షిప్తం చేసి.. వాటి రక్షణ బాధ్యతను తొమ్మిది మంది యోధుల చేతుల్లో పెడతాడు. కొన్ని శతాబ్దాల తర్వాత ఆ గ్రంథాలపై దుష్టశక్తి మహావీర్ లామా (మంచు మనోజ్) కన్ను పడుతుంది. అతను కోరుకున్నట్లుగా అమరత్వాన్ని సాధించి.. ప్రపంచాన్ని శాసించే శక్తిగా ఎదగాలంటే తొమ్మిదో గ్రంథం అవసరమవుతుంది. మహావీర్ రూపంలో ప్రపంచానికి ఎదురుకానున్న ముప్పును ముందే జ్ఞాన దృష్టితో చూసిన అంబిక.. అతన్ని ఎదుర్కొనేందుకు తనకు పుట్టిన బిడ్డ వేద (తేజ సజ్జా)ను పసికందుగా ఉన్నప్పుడే దూరం చేసుకుంటుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనాథగా వివిధ ప్రాంతాల్లో పెరిగిన వేద తన బాధ్యతను.. తల్లి ఆశయాన్ని ఎలా తెలుసుకుంటాడు? అన్నది తెరపై చూసి తెలుసుకోవాలి.






## స్టార్ కిడ్స్ ఇబ్బందులు చెబితే నమ్మరు: జాన్వీ

నెపోటిజం, సినీ నేపథ్యం పదాలు ఇండస్ట్రీలో ఎప్పుడూ వినిపిస్తూనే ఉంటాయి. బయటి వ్యక్తులు పరిశ్రమలో గుర్తింపు తెచ్చుకోవడానికి ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కోవాలని స్టార్స్ సైతం అంగీకరిస్తుంటారు. తాజాగా ఈ అంశంపై జాన్వీకపూర్ ఓ చర్చలో మాట్లాడారు. బయట వ్యక్తుల కష్టాలు వినడానికి అందరూ ఆసక్తి చూపుతారని కానీ, ఇండస్ట్రీకి చెందినవారు ఇబ్బందులు పడుతున్నామంటే ఎవరూ వినరని తెలిపారు. 'ఇన్‌సైడర్ అవుట్‌సైడర్' చర్చలో పాల్గొన్న జాన్వీకపూర్ నటీనటులను బయట వ్యక్తులు, సినీ పరిశ్రమకు చెందినవారు అని విభజించడం తనకు ఇష్టం లేదన్నారు. బయట నుంచి పరిశ్రమకు వచ్చినవారితో ఇండస్ట్రీ వారి కష్టాలను పోల్చడం అన్యాయమని అన్నారు. స్టార్ కిడ్స్ ఇబ్బందులు చెప్పినా విడ్డూరంగా ఉంటాయి. వాటిని వినడానికి కూడా ఎవరూ ఆసక్తి చూపరు. అయినా ఇండస్ట్రీలో ఉన్న స్టార్ కిడ్స్ ఎవరూ కష్టాలు పడ్డామని చెప్పరు. ఎందుకంటే బయటి వారితో పోల్చితే వారికి లభించిన సౌకర్యాలకు వారెప్పుడూ కృతజ్ఞతతోనే ఉంటారు. అలాకాకుండా 'మేం ఇంత కష్టపడుతున్నాం' అని చెబితే ఎవరూ వినరు. బయటి నుంచి వచ్చిన వ్యక్తులు ఇండస్ట్రీలో గుర్తింపుతెచ్చుకోవాలంటే ఎన్నో పోరాటాలు చేయాలని నేనూ అంగీకరిస్తాను. ఆ పోరాటాలు స్టార్ కిడ్స్‌కు అర్థం కావని జాన్వీ తెలిపారు. శ్రీదేవి కుమార్తెగా వెండితెరకు పరిచయమై.. మంచి పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు జాన్వీకపూర్. ఉత్తరాదితో పాటు దక్షిణాదిలోనూ అవకాశాలు సొంతం చేసుకుంటున్నారు. వరుణ్ ధావన్‌తో కలిసి ఆమె నటించిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది.

# పవన్‌తో మరోమారు దిల్ రాజ్ సినిమా



టాలీవుడ్ లో మరో క్రేజీ కాంబినేషన్ కు రంగం సిద్ధమవుతోంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ దిల్ రాజు మరోసారి చేతులు కలపబోతున్నారు. వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన 'వకీల్ సాబ్' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు అదే ఫార్ములాను రిపీట్ చేస్తూ, మరో ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మించడానికి దిల్ రాజు సన్నాహాలు చేస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, నిర్మాత దిల్ రాజు ఇటీవలే పవన్ కళ్యాణ్ డేట్స్ ను ఖరారు చేసుకున్నారు. 'వకీల్ సాబ్' మాదిరిగానే, బలమైన సోషల్ మెసేజ్ తో పాటు, పవన్ కళ్యాణ్ మాస్ ఇమేజ్ కు, ఆయన అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉండేలా ఈ సినిమాను రూపొందించాలని ఆయన భావిస్తున్నారు. కమర్షియల్ అంశాలు పుష్కలంగా ఉంటూనే, కథలో ఒక సందేశం ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.



# పుకార్లకు ఫుల్‌స్టాప్
### నిశ్చితార్థం చేసుకున్న గీతగోవిందం జంట

కొంతకాలంగా ప్రేమలో ఉన్న విజయ్ దేవరకొండ, రష్మిక త్వరలో వివాహ బంధంలోకి అడుగు పెట్టనున్నారు. ఇరు కుటుంబాలు, కొద్దిమంది సన్నిహితుల సమక్షంలో హైదరాబాద్‌లో వీరి నిశ్చితార్థం శుక్రవారం జరిగినట్లు సమాచారం. ఇరువురి కుటుంబాలు పెళ్లి ఏర్పాట్లలో నిమగమవుతుండగా, ఫిబ్రవరిలో ఈ జంట పెళ్లి పీటలెక్కబోతుందని విశ్వసనీయ సమాచారం. ప్రముఖ సినీ, రాజకీయ, వ్యాపార రంగానికి చెందినవారంతా ఆ వివాహ వేడుకలో పాల్గనే అవకాశం ఉంది. విజయ్ దేవరకొండ, రష్మిక ఇప్పటికే కలిసి నటించిన గీతగోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాల ద్వారా రొమాంటిక్ కెమిస్ట్రీతో మిలియన్ల అభిమానులను ఆకట్టుకున్నారు. అప్పట్నుంచి వీరి జంటపై అభిమానుల్లో ఒక ప్రత్యేకమైన అటాచ్‌మెంట్ ఏర్పడింది. ఇప్పుడు వీరి వివాహం అధికారికమవుతుందన్న వార్తతో సోషల్ మీడియాలో అభిమానులు ఆనందంతో మునిగిపోయారు.